మనం

/manamnews
www.manamnews.com

జనం కోసం అక్షర యజ్ఞం..

హైదరాబాద్
మంగళవారం
22-08-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 202
పేజీలు : 12

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA

శ్రావణ మాసం, మంగళవారం, తిథి : షష్టి తె.02.00 వరకు, నక్షత్రం: చిత్తా, తె:06.31 వరకు, వర్జ్యం: మ.12.30-02.12 వరకు, దుర్ముహూర్తం: ఉ.08.34-09.24 వరకు, రాహుకాలం: మ.03.26-05.00 వరకు

టీఎంసీకి ఎదురుదెబ్బ..

టీచర్ రిక్రూట్‌మెంట్ స్కాంలో
అభిషేక్ బెనర్జీకి నో రిలీఫ్..

02

గెలుపు గుర్రాలకే టిక్కెట్లు ఇచ్చాం

- సిట్టింగ్‌లందరికీ సీట్లు
- ఏడుచోట్ల మాత్రమే మార్పులు
- ఎమ్మెల్యేలందరికీ మరోమారు ఛాన్స్
- 115 మంది అభ్యర్థుల పేర్లతో తొలి జాబితా
- గజ్వేల్‌తో పాటు కామారెడ్డి నుంచి కేసీఆర్ పోటీ
- ఏడుచోట్ల అభ్యర్థుల మారుస్తున్నట్లు ప్రకటన
- కాంగ్రెస్ నుంచి వచ్చిన వారందరికీ టిక్కెట్లు
- ఆసిఫాబాద్‌లో మాత్రం ఆత్రం సక్కుకు నిరాశ
- కంటోన్మెంటులో దివంగత సాయన్న కూతరుకు టిక్కెట్
- స్టేషన్ ఘన్‌పూర్ నుంచి కడియం శ్రీహరి పోటీ
- నాలుగు స్థానాల్లో అభ్యర్థుల పేర్లు పెండింగ్

రెండు చోట్ల నుంచి సీఎం కేసీఆర్ పోటీ..

తెలంగాణ అభివృద్ధికి మరింత కృషి
తెలంగాణను ఉన్నత శిఖరాలకు చేరుస్తాం
టిక్కెట్లు రాని వారికి మరిన్ని అవకాశాలు
శుభముహూర్తంలో సీఎం కేసీఆర్ ప్రకటన

హైదరాబాద్, ఆగస్టు 21 (మనం న్యూస్): తెలంగాణ అభివృద్ధికి మరింత కృషి చేస్తామని సీఎం కేసీఆర్ ప్రకటించారు. తెలంగాణను ఉన్నత శిఖరాలకు చేరుస్తాం అని అన్నారు. గెలుపు గుర్రాలకే టిక్కెట్లు ఇచ్చాం అన్నారు. ఇకపోతే రానున్న ఎన్నికల్లో 95 నుంచి 105 సీట్లను గెలుస్తామన్నారు. వరుసగా మూడోసారి గెలిచి తీరుతామని అన్నారు. ఏదైనా కార్యం తలపెట్టే ముందు శుభముహూర్తం చూసుకొని ప్రారంభించడం ముఖ్యమంత్రి ..మిగతా 2లో

బీఆర్ఎస్ అభ్యర్థుల జాబితా విడుదల

వివరాలు.. 10లో



ప్రణాళిక ప్రకారమే చంద్రయాన-3 ప్రయాణం

రష్యా ల్యాండర్ ప్రభావం చంద్రయాన్-3పై ఉండదు.. ఇస్రో శాస్త్రవేత్తలు

చంద్రుడికి అవతల..
అరుదైన ఫొటోలు తీసిన విక్రమ్

ఉపరితలంపై అనేక బిలాలు స్పష్టం

ఆగస్టు 19న ఈ ఫొటోలు తీసినట్లు ఇస్రో వెల్లడి

బెంగళూరు, ఆగస్టు 21 : చంద్రుడిపైకి ఇస్రో వారి విక్రమ్ ల్యాండర్ అడుగు పెట్టే క్షణాల కోసం యావత్ భారత్ మాత్రమే కాదు.. రష్యా 47 ఏళ్ల తర్వాతి ప్రయోగం విఫలం కావడంతో ఒక్కసారిగా ప్రపంచం మొత్తం చంద్రయాన్-3 కోసం ఆత్రుతగా ఎదురు చూస్తోంది. చంద్రుడి దక్షిణ ధ్రువంపై సున్నితంగా ల్యాండ్ అయ్యేందుకు అనువైన ప్రదేశం కోసం ల్యాండర్ అన్వేషణ కొనసాగుతోంది. ఈ క్రమంలో.. ..మిగతా 2లో

'మణిపూర్'పై త్రిసభ్య కమిటీ..

సుప్రీం కోర్టుకు చేరిన మూడు నివేదికలు

న్యూఢిల్లీ, ఆగస్టు 21 : మణిపూర్ హింసాకాండ బాధితులకు సహాయ, పునరావాస కార్యక్రమాల పర్యవేక్షణకు ఏర్పాటయిన త్రిసభ్య కమిటీ.. సోమవారం సుప్రీం కోర్టుకు మూడు నివేదికలు సమర్పించింది. బాధితులకు పరిహార చెల్లింపు పథకాన్ని అప్‌గ్రేడ్ చేయాల్సిన అవసరం ఉందని పేర్కొంది. అల్లర్లలో భాగంగా బాధితులు తమ గుర్తింపు పత్రాలను కోల్పోయారని, వాటిని మళ్లీ జారీ చేయాలని సూచించింది. దీంతోపాటు కమిటీకి సాయంగా నిపుణులను ..మిగతా 2లో

తొమ్మిది మంది ఎంపీల ప్రమాణ స్వీకారం

పార్లమెంట్ హౌస్‌లో వీరందరితో ప్రమాణస్వీకారం చేయించిన రాజ్యసభ ఛైర్మన్, ఉపరాష్ట్రపతి జగ్దీప్ ధన్కడ్

న్యూఢిల్లీ, ఆగస్టు 21 : గత నెలలో జరిగిన రాజ్యసభ ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికైన కేంద్ర విదేశాంగ మంత్రి జైశంకర్‌తో పాటు తొమ్మిది మంది ఎంపీలు సోమవారం ప్రమాణస్వీకారం చేశారు. పార్లమెంట్ హౌస్‌లో రాజ్యసభ ఛైర్మన్, ..మిగతా 2లో

రెండు స్థానాల్లో కేసీఆర్ ఓడిపోవడం ఖాయం

కేసీఆర్‌కు ఓటమి భయం పట్టుకుంది

గజ్వేల్‌లో ఓటమి భయంతోనే కామారెడ్డికి
బిఆర్ఎస్ జాబితాతో కాంగ్రెస్ గెలుపు ఖాయం
మీడియా సమావేశంలో రేవంత్ రెడ్డి

హైదరాబాద్, ఆగస్టు 21 (మనం న్యూస్): కేసీఆర్‌కు ఓటమి భయం పట్టుకుందని, అందుకే రెండుచోట్ల పోటికి దిగారని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి అన్నారు. గజ్వేల్‌లో ఓటమి ఖాయమని తెలియడంతో కామారెడ్డిలో పోటీకి దిగుతున్నారని ఆరోపించారు. ఎక్కడి నుంచి పోటీచేసిన బిఆర్ఎస్‌కు, కేసీఆర్‌కు ఓటమి తప్పదన్నారు. ఓటమి భయంతోనే ..మిగతా 2లో

ధరణి పోర్టల్ ప్రజలకు గుదిబండగా మారింది

మాస్టర్ ప్లాన్ రద్దు చేయాలని బీజేపీ డిమాండ్

యువత, రైతులు చేస్తున్న పోరాటం అభినందనీయం
మీ కృషి కారణంగానే రాష్ట్ర ప్రభుత్వం వెనక్కు తగ్గింది
ధరణి పోర్టల్‌లో అక్రమంగా భూములను తమ ఖాతాలో వేసుకుంటున్నారు
బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

నిర్మల్, ఆగస్టు 21 (మనం న్యూస్): నిర్మల్‌లో నూతన మాస్టర్ ప్లాన్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ కార్యకర్తలు ఆందోళన చేపట్టారు. మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి ఇంటి ముట్టడికి యత్నించడంతో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. దీంతో ..మిగతా 2లో

వాజ్‌పేయ్ పార్క్ పేరు మార్పు కోకోనట్ పార్క్‌గా నామకరణం

బీజేపీ ఆందోళనలు..

పేరు మార్చడంపై రాజకీయంగా వివాదానికి దారి తీసింది

పాట్నా, ఆగస్టు 21 : బీహార్ రాజధాని పాట్నాలోమాజీ ప్రధాని అటల్ బీహారీ వాజ్‌పేయి పేరుతో ఉన్న పార్కును కోకోనట్ పార్కుగా మార్చారు. దీనిపై బీజేపీ మండిపడింది. కంకర్‌బాగ్ ప్రాంతంలో ఉన్న అటల్ బీహారీ వాజ్‌పేయి పార్కు పేరును కోకోనట్ పార్క్‌గా ఆ రాష్ట్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి తేజ్ ..మిగతా 2లో

సీఎంఆర్ వస్త్ర దుకాణం ప్రారంభం

జ్యోతి ప్రజ్వలన చేస్తున్న మంత్రి జగదీష్‌రెడ్డి

సూర్యాపేట టౌన్, ఆగస్టు 21 (మనం న్యూస్): జిల్లా కేంద్రంలోని జాతీయ రహదారి సర్వీస్ రోడ్డు నందు నూతనంగా ఏర్పాటు చేసిన సిఎంఆర్ వస్త్ర దుకాణాన్ని సోమవారం రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి సీనీ నటి మృణల్ ఠాకూర్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వివాహాలు, ఇతర శుభకార్యాలకు దూర ప్రాంతాలకు వెళ్లకుండా జిల్లా కేంద్రంలోని అన్ని రకాల వస్త్రాలు ప్రజలకు అందుబాటు ధరలోనే రావడం, అతిపెద్ద దుస్తుల దుకాణాలు ఇక్కడే ఏర్పాటు చేయడం అభివృద్ధికి సూచికని పేర్కొన్నారు. జిల్లా నూతనంగా ఏర్పడిన నాటి నుండి అన్ని వస్త్ర వాణిజ్య, వర్తక సమూదాయాలు ఏర్పడంతోపాటు ఎంతో మంది ఇక్కడ పెట్టుబుడులు పెట్టి తమ వ్యాపారాలను ప్రారంభిస్తున్నారని, దీంతో ప్రజలకు ఉపాధి కల్గుతుందని, ఇలాంటి ..మిగతా 2లో

గజ్వేల్లో ఓడిపోతననే కేసీఆర్ కామారెడ్డికి పోతుండు

రెండు చోట్ల కేసీఆర్ ఓడిపోవడం ఖాయం

తన చేతితోనే తన పార్టీకి మంట పెట్టుకున్నాడు
బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్

హైదరాబాద్, ఆగస్టు 21 (మనం న్యూస్): బీఆర్ఎస్ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్‌రావు రానున్న అసెంబ్లీ ఎన్నికలకు బీఆర్ఎస్ అభ్యర్థుల జాబితాను ప్రకటిస్తూ తానే స్వయంగా కామారెడ్డి, గజ్వేల్ నియోజకవర్గాల నుంచి పోటీ చేస్తానని ప్రకటించారు. దీనిపై బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ స్పందిస్తూ.. ..మిగతా 2లో

సీఎం తీరుపై లెఫ్ట్ పార్టీల కన్నెర్ర

మునుగోడుకే కమ్యూనిస్టులు పరిమితం
వారితో చెలిమికి దూరంగా కేసీఆర్
నేడు సీపీఐ రాష్ట్ర కమిటీ సమావేశం
కూనంనేని సాంబశివరావు

2

మంచిమాట

ఒక్కమాట భయంకరమైన మౌనాన్ని తరిమివేస్తుంది. అదేవిధంగా ఒక్క చిన్న చిరునవ్వు అనంతమైన దు:ఖాన్ని చెరిపివేస్తుంది.

శుభోదయం

మేమంతా హరీశ్ వెంటే..

మైనంపల్లి వ్యాఖ్యలను ఖండించిన కేటీఆర్

మాకు టికెట్లు ఇవ్వకుంటే స్వతంత్రులుగా పోటీ చేస్తాం

నా కుమారుడిని ఎమ్మెల్యే చేయడమే లక్ష్యం
అవసరమైతే సిద్దిపేటలో నిలబడి ఓడిస్తా
మెదక్‌లో నా కొడుకు.. మల్కాజిగిరిలో నేను పోటీ
తిరుమల శ్రీవారి సన్నిధిలో ఎమ్మెల్యే మైనంపల్లి ఘాటు విమర్శలు

వివరాలు.. 2లో

గెలుపు గుర్రాలకే టికెట్లు ఇచ్చాం

(మొదటిపేజీ తరువాయి)

కేసీఆర్‌కు అలవాటు. బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థుల జాబితా విడుదలలో కూడా ఆయన యథావిధిగా ఈ సంప్రదాయాన్ని పాటించారు. శ్రావణ సోమవారం మధ్యాహ్నం 2.38గంటలకు ధనుర్లగ్న శుభ ముహూర్తంలో పార్టీ అభ్యర్థుల జాబితాను కేసీఆర్ ప్రకటించారు. దనుర్‌లగ్నంలో జాబితాన ప్రకటిస్తున్నామన్నారు. అత్యంత శుభప్రదమైన ఈ ముహూర్తంలో తలపెట్టిన కార్యాలు దిగ్విజయమవుతాయని నమ్మకం. సీఎం తమ అభ్యర్థుల జాబితాను ఈ శుభ ముహూర్తంలో ప్రకటించడం విశేషం.ఇకపోతే బీఆర్ఎస్ సముద్రం లాంటిదని, టికెట్లు రానంత మాత్రాన చిన్నబుచ్చు కుని భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని పార్టీ అధ్యక్షుడు, సీఎం కేసీఆర్ పార్టీ నేతలకు సూచించారు. పార్టీలోనే ఉంటూ అభ్యర్థులను గెలిపించుకోవాలని, రాబోయే రోజుల్లో వారికి కూడా మంచి అవకాశాలు వస్తాయన్నారు. రాజకీయ జీవితమంటే ఎమ్మెల్యేగా పనిచేయడమే కాదు.. ఎమ్మెల్సీ, రాజ్యసభ, ఎంపీ ఇలా అనేక అవకాశాలు ఉంటాయని అన్నారు. చాలామంది జిల్లా పరిషత్ చైర్మన్లు అయ్యే అవకాశం ఉంటుందన్నారు. గతంలోనూ అలానే చేశామని, ఈ ఎన్నికల్లోనూ భారీ విజయం సాధించి తెలంగాణను ఉన్నత శిఖరాలకు తీసుకెళ్తామని కేసీఆర్ అన్నారు. ఎన్నికల మేనిఫిస్టోలో ప్రకటించని అనేక అంశాలను అమలు చేశామని అన్నారు. కళ్యాణ లక్ష్మి, మిషన్ భగీరథ, కేసీఆర్ కిట్ లాంటి పథకాలు ప్రారంభించామని అన్నారు. తెలంగాన అద్భుతంగా ముందుకు సాగుతోందని, మళ్లీ గెలవడం ద్వారా అభివృద్ధిని ముందుకు తీసుకుని పోతామన్నారు. కాంగ్రెస్ వన్ ఛాన్స్ అన్న ప్రకటనను ఎద్దేవా చేశారు. 50 ఏళ్లు దేశాన్ని పాలించిన వారు ఏం చేశారని అన్నారు. దేశంలో తాము ఎన్నికలను పవిత్రమైన యజ్ఞంలా ముందుకు తీసుకెళ్తామన్నారు. ఎన్నికలంటే ఇతర పార్టీలకు పొలిటికల్ గేమ్ అని, బీఆర్ఎస్ పార్టీకి మాత్రం ఒక టాస్క్ అని సీఎం కేసీఆర్ అన్నారు. పూర్తి స్థాయిలో చర్చించిన తర్వాతనే అభ్యర్థుల జాబితాను ప్రకటించామన్నారు. భూపాలపల్లిలో వెంకట్రమణారెడ్డికి సీటు ఇస్తామంటే మధుసూదనాచారి అండదండగా ఉంటామన్నారు. తాండూరులో నూ పైలట్ రోహిత్‌రెడ్డికి ఇస్తామంటే మహేందర్‌రెడ్డి మద్దతిచ్చారని అన్నారు. ఉన్నంతలో అన్ని సర్దుబాట్లు చేసుకుని ఎలాంటి వివాదాలకు తావులేకుండా అభ్యర్థుల జాబితా విడుదల చేశామని కేసీఆర్ అన్నారు. ఈ సందర్భంగా టికెట్లు వచ్చిన వాళ్లందరికీ సీఎం అభినందనలు తెలిపారు. జాబితాలో ఉన్నవారందరూ ప్రగాఢంగా ప్రజల్లో ఉన్నారు కాబట్టి గుర్తింపు ఇచ్చి సీట్లు ఖరారు చేశామన్నారు. టికెట్లు వచ్చిన అభ్యర్థులందరూ అద్భుత విజయం సాధిస్తారని, సాధించాలని ఆకాంక్షిస్తున్నట్లు కేసీఆర్ తెలిపారు. ఇకపోతే అభ్యర్థుల జాబితాలో ఏడుగురు మహిళలకు బీఆర్ఎస్ పార్టీ చోటు కల్పించింది. మొత్తం 119 అసెంబ్లీ స్థానాలకుగాను 115 స్థానాలకు సోమవారం బీఆర్ఎస్ పార్టీ అధినేత, సీఎం కేసీఆర్ అభ్యర్థులను ప్రకటించారు. అందులో ఏడుగురు మహిళలకు స్థానం దక్కింది. 2018లో నలుగురు మహిళా అభ్యర్థులకు టికెట్లు ఇవ్వగా వారిలో ముగ్గురు విజయం సాధించారు. ఈసారి అదనంగా ముగ్గురు మహిళలకు జాబితాలో స్థానం కల్పించారు. 2018 ఎన్నికల్లో ఆసిఫాబాద్ నుంచి ఓటమిపాలైన కోవా లక్ష్మితో పాటు మెదక్, ఆలేరు, ఇల్లందు, మహేశ్వరం సిట్టింగ్ ఎమ్మెల్యేలైన పద్మా దేవేందర్ రెడ్డి, గొంగడి సునితా మహేందర్‌రెడ్డి, హరిప్రియా నాయక్, సబితా రెడ్డిలకు ఈసారి కూడా టికెట్లు కేటాయించారు. ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖానాయక్‌కు ఈసారి టికెట్ నిరాకరించారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ స్థానం నుంచి 2018 గెలుపొందిన సాయన్న మరణించడంతో ఆయన కూతురు లాస్య నందితను పోటీకి నిలపాలని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నిర్ణయించారు. ఈ ఎన్నికల్లోనూ భారీ విజయం సాధించి తెలంగాణను ఉన్నత శిఖరాలకు తీసుకెళ్తామని కేసీఆర్ అన్నారు.

'మణిపూర్'పై త్రిసభ్య కమిటీ..

(మొదటిపేజీ తరువాయి)

నియమించాలని కోరింది. ఈ అంశాలను పరిగణనలోకి తీసుకున్న సర్వోన్నత న్యాయస్థానం.. కమిటీ పనితీరును సులభతరం చేసేందుకు ఆగస్టు 25న ఆదేశాలు జారీ చేస్తామని తెలిపింది. 'కమిటీ సమర్పించిన మూడు నివేదికలు.. మణిపుర్ బాధితులకు అవసరమైన దస్తాలను తిరిగి జారీ చేయాలని, పరిహార పథకాన్ని అప్గ్రేడ్ చేయాలని, కమిటీకి సాయంగా డొమైన్ నిపుణులను నియమించాలని సూచిస్తున్నాయని సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్, జస్టిస్ జేబీ పార్దివాలా, జస్టిస్ మనోజ్ మిశ్రలతో కూడిన ధర్మాసనం పేర్కొంది. ఈ నివేదికల ప్రతులను సంబంధిత న్యాయవాదులందరికీ అందజేయాలని ఆదేశాలు జారీ చేసింది. దీంతోపాటు మణిపుర్ బాధితుల్లో ఒకరి తరపు వాదిస్తోన్న న్యాయవాది బృందా గ్రోవర్.. ఈ కమిటీతో తగిన సంప్రదింపులు జరిపి సూచనలను క్రోడీకరించాలని ఆదేశించింది. ఇదిలా ఉండగా.. మణిపూర్ బాధితులకు సహాయ, పునరావాస కార్యక్రమాలను పర్యవేక్షించేందుకు.. ముగ్గురు మహిళా మాజీ న్యాయమూర్తులతో కూడిన త్రిసభ్య కమిటీని సుప్రీం నియమించిన విషయం తెలిసిందే. జమ్మూ-కశ్మీర్ హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గీతా మిత్తల్ నేతృత్వంలోని ఈ కమిటీలో బాంబే హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ షాలిని పీ జోషి, ఢిల్లీ హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ ఆశా మేనన్ సభ్యులుగా ఉన్నారు. మణిపూర్ హింసాకాండకు సంబంధించి సుప్రీం కోర్టు ప్రస్తుతం దాదాపు 10 పిటిషన్లను విచారిస్తోంది.

తొమ్మిది మంది ఎంపీల ప్రమాణస్వీకారం

(మొదటిపేజీ తరువాయి)

ఉపరాష్ట్రపతి జగ్దీప్ ధన్కడ్ వీరందరితో ప్రమాణస్వీకారం చేయించారు. ప్రమాణస్వీకారం చేసిన వారిలో బీజేపీ నుంచి జైశంకర్, బాబుభాయ్ దేశాయ్, కేసరీ దేవ్సింగ్ ఝూలా (గుజరాత్), నరేందర్ రాయ్ (పశ్చిమబెంగాల్) ఉండగా.. తృణమూల్ కాంగ్రెస్ నుంచి డెరెక్ ఓబ్రియెన్, డోలా సేన్, సుఖేందు శేఖర్ రాయ్, ప్రకాశ్ చిక్ బారాయిక్, సమిరుల్ ఇస్లామ్ ఉన్నారు. ఈ ప్రమాణ స్వీకారోత్సవానికి కేంద్రమంత్రి పీయూష్ గోయల్, రాజ్యసభ జనరల్ సెక్రటరీ పీసీ మోడీ, ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు. అలాగే, కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభలో ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గేకు బదులుగా ఆ పార్టీ నేత జైరాం రమేశ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమం తర్వాత కొత్తగా ఎన్నికైన ఎంపీల కుటుంబ సభ్యులను ఉపరాష్ట్రపతి తన ఛాంబర్లోకి ఆహ్వానించారు.

ప్రణాళిక ప్రకారమే చంద్రయాన్-3 ప్రయాణం

(మొదటిపేజీ తరువాయి)

చంద్రుడిపై దక్షిణ ధ్రువ ప్రాంతం.. అదీ భూమికి మునుపెన్నడూ కనిపించని ప్రాంతాలను తన కెమెరాతో బంధిస్తోంది. సాధారణంగా.. చంద్రుడు మనకు ఒకవైపే కనిపిస్తాడు. అయితే.. అవతలివైపు విక్రమ్ ల్యాండర్ తీస్తున్న ఫొటోల్లో.. ఉపరితంపై అనేక బిలాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఆగస్టు 19వ తేదీనే ఈ ఫొటోలు తీసినట్లు ఇస్రో వెల్లడించింది. భారత కాలమానం ప్రకారం.. 23వ తేదీ సాయంత్రం 6.04 నిమిషాలకు విక్రమ్ ల్యాండర్ చంద్రుడిపై ల్యాండ్ కావాల్సి ఉంది. ఒకవేళ చంద్రయాన్-3 గనుక సక్సెస్ అయితే.. సోవియట్ యూనియన్ (పూర్వపు రష్యా), అమెరికా, చైనా సరసన భారత్ నిలవనుంది. చంద్రుడిపై పరిశోధనల కోసం రష్యా పంపించిన లూనా-25 జాబిల్లిపై దిగకముందే కుప్పకూలిన విషయం తెలిసిందే. ఈ పరిణామం చంద్రయాన్-3ని సురక్షిత ల్యాండింగ్ చేయడంలో ఇస్రోపై ఒత్తిడి పెంచిందా? అనే ఊహాగానాలు వ్యక్తమవుతన్నాయి. ఇలా చివరి గడియల్లో రష్యా ల్యాండర్ విఫలం కావడం ఏవిధంగానూ ప్రభావం చూపదని భారత అంతరిక్ష శాస్త్రవేత్తలు స్పష్టం చేశారు. 'ప్రణాళిక ప్రకారమే చంద్రయాన్-3 ప్రయాణం కొనసాగుతోంది. దాని ప్రకారమే సురక్షిత ల్యాండింగ్ జరుగుతుంది. గతంలో చంద్రయాన్-2కు జరిగినట్లు కాకుండా చంద్రయాన్-3 విజయవంతమవుతుందని ఆశిస్తున్నాం. రష్యా ప్రయోగించిన లూనా-25 కుప్పకూలిపోవడం చంద్రయాన్‌పై ఎటువంటి ప్రభావం చూపదు' అని ఇస్రో మాజీ ఛైర్మన్ కే.శివన్ పేర్కొన్నారు. లూనా-25 విఫలం కావడంతో ఇస్రోపై ఒత్తిడి పెరిగిందా? అన్న ప్రశ్నకు ఈ విధంగా సమాధానమిచ్చారు. ఇస్రో ఛైర్మన్‌గా శివన్ ఉన్న సమయం లోనే చంద్రయాన్-2 ప్రయోగం జరిగిన విషయం తెలిసిందే. చంద్రుడి దక్షిణధ్రువంపై పరిశోధనల కోసం రష్యా, భారత్‌లో ఇటీవల ఒకేసారి మిషన్లు చేపట్టడంతో.. వీటిపై పోటీ ఉందంటూ వస్తోన్న వార్తలను ఇస్రో మాజీ ఛైర్మన్ జీ.మాధవన్ నాయర్ తోసిపుచ్చారు. లూనా-25 కుప్పకూలిపోవడం దురదృష్టకరమన్నారు. 'ఆ ల్యాండర్ మాడ్యూల్ గురించి నాకు తెలుసు. అది 2008లోనే సిద్ధమైంది. నేను రష్యాలో పర్యటించిన సందర్భంగా దాన్ని నాకు చూపించారు. సుదీర్ఘకాలంగా దాన్ని అతిశీతల ప్రదేశంలో భద్రపరిచారు. ప్రయోగానికి వనరులు సమకూరడంతో ఇటీవల దాన్ని ప్రయోగించారు' అని మాధవన్ నాయర్ వెల్లడించారు. లూనా కుప్పకూలిన ప్రభావం చంద్రయాన్-3 మీద ఏమైనా ఉంటుందా? అన్న అనుమానాలను తోసిపుచ్చిన ఆయన.. ఈ మిషన్ను దేశీయంగా రూపొందించామని, రష్యాపై మనం ఏవిధంగా ఆధారపడలేదని స్పష్టం చేశారు. భారత్-రష్యాల మధ్య అంతరిక్ష సహకారం పరిమితంగానే ఉందన్నారు. అంతరిక్షంలోకి మానవులను తీసుకెళ్లేందుకు మనం చేపడుతోన్న గగన్యాన్ మిషన్లో భాగంగా భారత వ్యోమగాములకు శిక్షణ ఇస్తోందన్నారు. ఒకవేళ వారి (లూనా-25) ల్యాండర్ సురక్షితంగా దిగితే.. రెండు దేశాల ల్యాండర్లు ఇచ్చే సమాచారాన్ని పంచుకొని తదుపరి పరిశోధనలు చేపట్టేందుకు వీలు పడేదన్నారు.

గజ్వేల్లో ఓడిపోతననే కేసీఆర్ కామారెడ్డికి పోతుండు

(మొదటిపేజీ తరువాయి)

ఇక బీఆర్ఎస్ పార్టీ గెలవదన్నారు. భూ కబ్జా చేసిన వారికి, పేదల ఉసురు తీసుకున్న అవినీతి పరులకు టికెట్ ఇచ్చారని, తెలంగాణ ప్రజలు ఆలోచించాలన్నారు. కేసీఆర్ బిడ్డ శూర్పణఖకు అడ్డా.. గజ్వేల్ ఓడిపోతననే కామారెడ్డికి పోయాడు కేసీఆర్ అంటూ బండి సంజయ్ విమర్శలు గుప్పించారు. అక్కడ ఎంఐఎం ఉందని వెళ్ళాడని, రెండు చోట్ల కేసీఆర్ ఓడిపోవడం ఖాయమని ఆయన వ్యాఖ్యానించారు. టికెట్ రాని వాళ్లు మన వైపు వస్తారని, కేసీఆర్ ఏదో చేద్దామని ఏదో చేశాడంటూ ఆయన సెటైర్లు వేశారు. తన చేతితోనే తన పార్టీకి మంట పెట్టుకున్నాడని, కేసీఆర్ కొత్త బిచ్చగాడిగా మళ్ళీ వచ్చి మోసం చేస్తాడని, జాగ్రత్తగా ఉండాలన్నారు. ప్రజలకు ఉపయోగ పడే ఏ స్కీమ్‌ను బీజేపీ తీసివేయదని ఆయన వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ ఎగేరీగిరి పడుతుంది ఆ పార్టీ ఎక్కడ లేదని ఆయన అన్నారు.

రెండు స్థానాల్లో కేసీఆర్ ఓడిపోవడం ఖాయం

(మొదటిపేజీ తరువాయి)

కేసీఆర్ కామారెడ్డికి పారిపోతున్నారన్నారు. తాను మొదటి నుంచి చెప్తున్నానని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి అన్నారు. సీఎం కేసీఆర్ బీఆర్ఎస్ అభ్యర్థుల ప్రకటనపై స్పందించిన ఆయన గాంధీ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి గొంతులో భయం, ఓటమి స్పష్టంగా కనిపించిందన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థుల లిస్ట్ చూసిన తర్వాత రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందనే నమ్మకం మరింత బలంగా ఏర్పడిందన్నారు. సిట్టింగ్ ఎమ్మెల్యేల్లో మార్పు చేసి కేసీఆర్ ఓటమిని ఒప్పుకున్నారన్నారు. గజ్వేల్‌లో ఓడిపోతానని భయంతోనే కామారెడ్డిలో పోటీ చేస్తున్నారని.. కేసీఆర్ స్వయంగా తన ఓటమిని ఒప్పుకున్నారని అన్నారు. తెలంగాణ ప్రజలు కేసీఆర్‌ను గజ్వేల్, కామారెడ్డి రెండు స్థానాల్లో ఓడించి తీరుతారని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ సీనియర్ నేత షబ్బీర్ అలీ ఎనలేని సేవ చేశారని.. కేసీఆర్ సొంత జిల్లా సిద్దిపేటకు వెళ్లకుండా కామారెడ్డికి ఎందుకు వెళ్తున్నారని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. ఓ మైనార్టీ అభ్యర్థిని అక్కడ ఓడించాలన్న కుట్ర ఉందని అన్నారు. మైనార్టీల పట్ల ఆయనకు ఉన్న ప్రేమ ఏపాటిదో తేలిందన్నారు. 50 ఎండ్లలో కాంగ్రెస్ ఏం చేసిందని అడగడానికి సీఎం కేసీఆర్‌కు సిగ్గు ఉండాలని, రెండు అవకాశాలు ఇస్తే ఏం చేశారని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. కేసీఆర్ ఉద్యమం చేయడం.. కాకపోతే కాంగ్రెస్ నాయకులు ఉద్యమాన్ని నిలబెట్టారన్నారు. 2014 కంటే ముందు జరిగిన ప్రతి నిర్ణయంలో కేసీఆర్ ఉన్నారని, అప్పుడు జరిగింది పాపమే అయితే... ఆ పాపంలో ఆయనకు భాగం ఉన్నట్టే కదా.. ఆనాటి పాపాలకు కేసీఆర్ పాపాల భైరవుడని అన్నారు. తెలంగాణ అభివృద్ధి అంతా కాంగ్రెస్ చేసిందేనని, 50 ఏండ్లలో కాంగ్రెస్ ఏం చేసిందో చర్చకి సిద్ధమా? అని సవాల్ విసిరారు. 2014 నుండి 2023 వరకు రూ. 23 లక్షల కోట్ల బడ్జెట్‌తో సీఎం కేసీఆర్ ఏం చేశారో చర్చకు సిద్ధమా? అన్నారు. ఉచిత విద్యుత్, పెన్షన్ లాంటి ఆలోచన చేసింది.. ఇచ్చింది కాంగ్రెస్ అని, కాంగ్రెస్ 50 ఏళ్లలో ఏం చేసిందో.. ఏం చేయలేదో దీనిపై చర్చకి సీఎం కేసీఆర్ సిద్ధమా? అని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. కేసీఆర్ తన తల్లితండ్రుల పేర్లు తప్ప మిగితావన్నీ అబద్దాలే చెప్తారన్నారు. 'కేసీఆర్ తన భవన్ గోడలపై రాసుకో.. కాంగ్రెస్ అధికారంలోకి వస్తుంది. నాలుగువేల పెన్షన్ ఇస్తాం.. కాంగ్రెస్ అంతా షబ్బీర్ అలీకి అండగా ఉండి కేసీఆర్ పని పడుతాం అని అన్నారు. ఏ పెద్ద ఒప్పందం జరిగినా... పది రోజులకు మంత్రి కేటీఆర్ విదేశాలకు వెళ్తారని.. ప్రజలు నీళ్లలో మునిగి చనిపోయారు.. కేటీఆర్ వాళ్ళ దగ్గరికి ఎందుకు వెళ్లడం లేదని ప్రశ్నించారు. కేటీఆర్ చేసిన సవాలును స్వీకరిస్తున్నామన్నారు. 119 అభ్యర్థులతో పైసలు, మందు పంచమని ఓట్లు వేపిస్తా, మీరు సిద్ధమేనా? అని సవాల్ విసిరారు. యాదాద్రికి రమ్మంటారా?.. నాంపల్లి దర్గాకి రమ్మంటారా?.. మెదక్ చర్చికి వెళ్లామా? అమరవీరుల స్థూపం దగ్గర ప్రమాణం చేయమన్నా మేం సిద్ధమే అని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

మేమంతా హరీశ్ వెంటే..

మైనంపల్లి వ్యాఖ్యలను ఖండించిన కేటీఆర్

హైదరాబాద్, ఆగస్టు 21 (మనం న్యూస్): అంతు చూసేవరకు వదలబోనని తెలంగాణ మంత్రి హరీష్ రావుపై మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు చేసిన వ్యాఖ్యలను భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు, మంత్రి కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. తామంతా హరీశ్రావు వెంట ఉంటామని చెప్పారు. ''పార్టీ ఆవిర్భావం నుంచి హరీశ్రావు పార్టీతో ఉన్నారు. ఆయన భారాస మూలస్తంభంగా కొనసాగుతారు'' అని కేటీఆర్ ట్వీట్ చేశారు. హరీశ్రావుపై ఇవాళ ఉదయం మైనంపల్లి ఆగ్రహం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. మెదక్లో హరీశ్రావు పెత్తనం చేస్తున్నారని, అంతుచూసే వరకు వదలబోనని హెచ్చరించారు. వచ్చే ఎన్నికల్లో హరీశ్రావును అడ్రెస్ లేకుండా చేస్తానని మండిపడ్డారు. తన కుమారుడికి మెదక్ టికెట్ ఇస్తేనే తాను పోటీ చేస్తానని మైనంపల్లి అన్నారు. తిరుమల శ్రీవారిని దర్శించుకున్న అనంతరం మైనంపల్లి మీడియాతో మాట్లాడారు. ''హరీశ్రావు మెదక్లో పెత్తనం చేస్తున్నారు. ఒక డిక్టేటర్లా ప్రవర్తిస్తున్నారు. హరీశ్రావు గతం గుర్తుంచుకోవాలి. ఒక ట్రంకు డబ్బా, రబ్బరు చెప్పులతో వెలమ హాస్టల్కు వచ్చిన రోజులు నేను చూశాను. నేను ఒక హీరోగా యూఎస్ నుంచి వస్తే.. ఆయన చెప్పులేసుకొని ఉన్నారు. నాకన్నా చాలా చిన్నవాడు. ఇవాళ ఏదో గొప్పనేతగా ప్రవర్తించడం మంచిది కాదు. ఇక్కడ ఎవరూ తగ్గేది లేదు. సిద్దిపేట అభివృద్ధి చెందింది. మరి మెదక్ ఎందుకు కాలేదు. హరీశ్రావు.. మిమ్మల్ని వదిలేది లేదు. ఈ సారి నా దృష్టి అంతా నా కుమారుడిపైనే ఉంది. మరోమారు ఎన్నికల్లో సిద్దిపేట నుంచి పోటీ చేస్తాను. మీకు సిద్దిపేటలో అడ్రస్ లేకుండా చేస్తా. నాకు, నా కుమారుడికి టికెట్ ఇవ్వకపోతే స్వతంత్రులుగానైనా బరిలోకి దిగుతాం. కొవిడ్ సమయంలో తన కుమారుడు ఎంతో ప్రజాసేవ చేశాడు. దాదాపు రూ.8 కోట్ల మేర సొంత డబ్బులు ఖర్చు చేశాడు'' అని మైనంపల్లి తెలిపారు.

సీఎం తీరుపై లెఫ్ట్ పార్టీల కన్నెర్ర

(మొదటిపేజీ తరువాయి)

భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 21 (మనం న్యూస్): సీఎం కేసీఆర్ తీరుపై వామపక్ష పార్టీల నేతలు గుర్రుగా ఉన్నారు. మునుగోడు పొత్తు ధర్మం మరిచారంటూ కేసీఆర్‌పై కన్నెర్ర చేస్తున్నారు. మునుగోడులో జరిగిన ఉపఎన్నికల్లో వామపక్ష పార్టీలతో బీఆర్ఎస్ పొత్తు పెట్టుకుని ఆ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. అదే పొత్తు సాధారణ ఎన్నికల్లోనూ కొనసాగుతుందని లెఫ్ట్ పార్టీలు భావించాయి. కానీ అవేమీ పట్టించుకోకుండా సీఎం కేసీఆర్ సోమవారం మధ్యాహ్నం అభ్యర్థుల జాబితాను విడుదల చేశారు. ఈ వ్యవహారమే వామపక్షాలకు ఆగ్రహం తెప్పించింది. కేసీఆర్ తీరును తీవ్రంగా తప్పుబడుతున్నారు. నేడు సీపీఐ రాష్ట్ర కమిటీ సమావేశం అవుతుందని ఆ పార్టీ కార్యదర్శి కూనంనేని సాంబశివరావు తెలిపారు. భవిష్యత్ కార్యాచరణపై చర్చించనున్నట్లు వెల్లడించారు.

టీఎంసీకి ఎదురుదెబ్బ..

న్యూఢిల్లీ, ఆగస్టు 21 : పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ ప్రభుత్వానికి పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. టీచర్ రిక్రూట్‌మెంట్ కుంభకోణంలో సీబీఐ, ఈడీ విచారణలో తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ అభిషేక్ బెనర్జీకి మధ్యంతర ఉపశమనం కల్పించకూడదన్న కలకత్తా హైకోర్టు నిర్ణయాన్ని సుప్రీంకోర్టు సమర్థించింది. ఈ మేరకు టీఎంసీ దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టివేసింది. టీఎంసీ దాఖలు చేసిన పిటీషన్‌పై విచారణ చేపట్టిన సీజేఐ చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం.. టీచర్ రిక్రూట్‌మెంట్, మున్సిపల్ రిక్రూట్మెంట్ స్కాంలు లింక్ అయి ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ రెండు స్కాంలలో అభ్యర్థుల ఓఎమ్ఆర్లు తయారు చేసిన వ్యక్తి ఒకరేనని గుర్తించినట్లు వెల్లడించారు. ఇందులో సీబీఐ దర్యాప్తు పూర్తి అయినందున, హైకోర్టు వద్ద సమాచారం తక్కువ ఉందని ఎలా చెప్పగలమని ప్రశ్నించారు. ఈ మేరకు తీర్పును వెల్లడించారు. వాదనలు వినిపించిన అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్వీ రాజు.. అర్హత లేని వ్యక్తులకు టీచర్ పోస్టులను ఇచ్చినట్లు గుర్తించిన వ్యవహారంలో రూ.350 కోట్లు చేతులు మారినట్లు ధర్మాసనానికి చెప్పారు. చాలా ఓఎమ్ఆర్ పత్రాలు ధ్వంసమైనట్లు వెల్లడించారు. రూ.5 కోట్ల డబ్బు, నగలు గుర్తించినట్లు పేర్కొన్నారు. విద్యాశాఖ మంత్రిని కూడా అరెస్టు చేసినట్లు ధర్మాసనానికి చెప్పారు. ప్రతిపవాదనలు వినిపించిన సీనియర్ లాయర్ కపిల్ సిబల్.. ఇక్కడ ఈడీ దర్యాప్తు చేయాల్సిన అవసరం లేదని అన్నారు. ఈ కేసులో మనీ లాండరింగ్ జరగలేదని న్యాయమూర్తికి విన్నవించారు.

నేడు తెలంగాణ మంత్రి వర్గ విస్తరణ?

హైదరాబాద్, ఆగస్టు 21 (మనం న్యూస్): తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. మంగళవారం రాష్ట్ర మంత్రివర్గాన్ని విస్తరించే అవకాశం ఉన్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. మంత్రివర్గంలో ఉన్న ఒక ఖాళీని భర్తీ చేసే అవకాశం ఉంది. మాజీ మంత్రి మహేందర్‌రెడ్డికి కేబినెట్లో చోటుదక్కే అవకాశం కనిపిస్తోంది. రానున్న ఎన్నికల్లో పోటీ చేసే భారాస అభ్యర్థులను సోమవారం ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన నేపథ్యంలో తాజాగా మంత్రివర్గ విస్తరణ వార్తలు రావడం ప్రాధాన్యత సంతరించుకుంది.

మాకు టికెట్లు ఇవ్వకుంటే స్వతంత్రులుగా పోటీ చేస్తాం

తిరునతి/హైదరాబాద్, ఆగస్టు 21 (మనం న్యూస్): తెలంగాణ మంత్రి హరీష్ రావుపై మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. మెదక్‌లో హరీష్ రావు పెత్తనం చేస్తున్నారని.. అంతుచూసే వరకు వదలబోనని హెచ్చరించారు. వచ్చే ఎన్నికల్లో హరీష్ రావును అడ్రెస్ లేకుండా చేస్తానని మండిపడ్డారు. తన కుమారుడికి మెదక్ టికెట్ ఇస్తేనే తాను పోటీ చేస్తానని స్పష్టం చేశారు. తిరుమల శ్రీవారిని దర్శించుకున్న అనంతరం మైనంపల్లి మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా హరీష్ రావుపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. బీఆర్ఎస్ టికెట్ల గురించి మాట్లాడుతూ.. 'నా కుమారుడిని ఎమ్మెల్యే చేయడమే లక్ష్యం. మెదక్, మల్కాజిగిరి టికెట్లు ఇస్తేనే బీఆర్ఎస్ తరపున పోటీ చేస్తాం. ఇద్దరికీ టికెట్ ఇవ్వకుంటే స్వతంత్రులుగా పోటీ చేస్తాం. కొవిడ్ సమయంలో నా కుమారుడు ఎంతో ప్రజాసేవ చేశాడు. దాదాపు రూ.8కోట్లు సొంత డబ్బు ఖర్చు చేశాడు అని మైనంపల్లి తెలిపారు.

వాజ్‌పేయ్ పార్క్ పేరు మార్పు

(మొదటిపేజీ తరువాయి)

ప్రతాప్ యాదవ్ మార్చారు. ఈ పేరు మార్పు సోమవారం నుంచి అమలులోకి వస్తుందని పేర్కొన్నారు. ఈ మేరకు ఒక శిలాఫలకాన్ని ఆ పార్కులో ఏర్పాటు చేశారు. కాగా, కంకర్‌బాగ్ ప్రాంతంలో ఉన్న పార్కును గతంలో కొబ్బరి పార్క్‌గా పిలిచేవారు. అయితే 2018 ఆగస్ట్ 16న వాజ్‌పేయి చనిపోగా ఆ పార్కు పేరును అటల్ బిహారీ వాజ్‌పేయి పార్కుగా నాటి బీహార్ ప్రభుత్వం మార్పు చేసింది. అయితే బీహార్‌లో ప్రస్తుతం అధికారంలో ఉన్న జేడీ(యూ), ఆర్జేడీ నేతృత్వంలోని ప్రభుత్వం తాజాగా ఆ పార్కు పేరును మరోసారి మార్చింది. అటల్ బీహారీ వాజ్‌పేయి పార్కు పేరును పాత పేరైన కోకోనట్ పార్కుగా తిరిగి నామకరం చేసింది. ఈ మేరకు కొత్త శిలాఫలకాన్ని పార్కులో ఏర్పాటు చేశారు. అయితే పార్కు ప్రవేశం వద్ద వాజ్‌పేయి పేరు ఉన్న బోర్డు, లోపల ఉన్న ఆయన విగ్రహంలో ఎలాంటి మార్పులు చేయలేదు. మరోవైపు పార్కు పేరు మార్పుపై బీజేపీ మండిపడింది. సీఎం నితీశ్ కుమార్ ఒకవైపు వాజ్ పేయి స్మారకానికి పూలమాలలు వేయగా మరోవైపు ఆయన మంత్రి తేజ్ ప్రతాప్ యాదవ్ ఏకంగా ఆ పార్కు పేరును మార్చారని విమర్శించింది. ఇది రెండు నాలుకల ప్రభుత్వమని దుయ్యబట్టింది. అలాగే వాజ్‌పేయి పార్కు పేరును మార్చవద్దని బీజేపీ డిమాండ్ చేసింది. అయితే కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం.. నెహ్రూ, ఇందిరా, రాజీవ్ గాంధీ పేర్లున్న కేంద్ర సంస్థల పేర్లు మార్పు చేయడంపై పలు విమర్శలను ఎదుర్కొంటోంది.

ధరణి పోర్టల్ ప్రజలకు గుదిబండగా మారింది

(మొదటిపేజీ తరువాయి)

రంగంలోకి దిగిన పోలీసులు ఆందోళనకారులపై లాఠీ ఛార్జ్ చేశారు. అక్కడినుంచి బీజేపీ నాయకులను చెదరగొట్టారు. ఈ నేపథ్యంలో సోమవారం బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి నిర్మల్‌కు వెళ్లారు. ఈ సందర్భంగా నిర్మల్ జిల్లా కేంద్రంలో కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. వారం రోజులుగా బీఆర్ఎస్ ప్రభుత్వ వైఖరికి నిరసనగా.. జీవో 220కి వ్యతిరేకంగా.. స్థానిక ఎమ్మెల్యే ఇంద్రకరణ్ రెడ్డి వైఖరికి వ్యతిరేకంగా మాజీ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డితోపాటు నిర్మల్ జిల్లా యువత, రైతులు చేస్తున్న పోరాటం అభినందనీయమన్నారు. మీ కృషి కారణంగానే ఇవాళ రాష్ట్ర ప్రభుత్వం వెనక్కు తగ్గిందని, మహేశ్వర్ రెడ్డి ధైర్యంగా నిర్మల్ ప్రాంతంలో జరుగుతున్న అక్రమాలను ఎదిరించేందుకు అమరణ నిరాహార దీక్ష చేపట్టారు

సీఎం సారూ.. ఏడుపాయలకు రండి ... ప్లీజ్

- తొమ్మిదేళ్లలో ఒక్కసారి రాలే
- ఈసారైనా వస్తారా? నిధులిస్తారా?
- ఏడుపాయలకు సీఎం రాకపై ఎదురుచూపులు
- సారొస్తే నిధులిస్తారని గంపెడాశ
- వనంలో వరాల వర్షం కురిసేనా?
- రేపే మెదక్ కలెక్టరేట్ ప్రారంభానికి కేసీఆర్
- వన దుర్గమ్మను దర్శించుకొని ప్రారంభించాలని విజ్ఞప్తి

పాపన్నపేట, ఆగస్టు 21, మనం న్యూస్: ఏడుపాయల వనదురామాత దేవస్థానం మెదక్ జిల్లా పాపన్నపేట మండలం నాగసానిపల్లి గ్రామంలో ఏడుపాయల నదీ ఒడ్డున వెలిసి, వందల ఏళ్ల చరిత్ర కలిగిన పుణ్యక్షేత్రం. తండ్రి పరీక్షిత్ మహరాజ్ కోసం జనమేజయుడు సర్పయాగం చేసిన ప్రాంతం. గంగదేవి ఏడు పాయలుగా చీలి ప్రవహించడం వల్ల ఏడుపాయలుగా పిలువబడుతుంది. హైదరాబాద్‌కు 80 కి.మీ.ల దూరంలో ఉన్న ఈ దేవస్థానానికి రాష్ట్ర నలుమూలల నుండే కాకుండా పొరుగు రాష్ట్రాల నుండి సైతం ఏటా దాదాపు 40 లక్షలకు పైగా భక్తులు అమ్మవారిని దర్శించుకుంటారు. అంతటి ప్రాశస్త్యం కలిగిన దేవస్థానం స్వరాష్ట్రం ఏర్పడ్డ తర్వాత కూడా అభివృద్ధి అంతంత మాత్రంగానే ఉండడంతో మండల వాసులు సీఎం కేసీఆర్ నిధులు కేటాయిస్తారని గంపెడాశతో ఉన్నారు. సీఎం కేసీఆర్ ఎక్కడ అడుగుపెడితే అక్కడ వరాలు కురిపిస్తారని అందరూ అనుకుంటుంటారు. అదే తరహాలో సీఎం కేసీఆర్ ఏడుపాయలకు రావాలని, వనంలో వరాల వర్షం కురిపించాలని పాపన్నపేట, కొల్చారం మండల ప్రజలు బలంగా కోరుకుంటున్నారు. స్వరాష్ట్రం సిద్ధించి తొమ్మిదేళ్లు నిండి దశాబ్ది ఉత్సవాలు సైతం చేసుకున్న సంగతి తెలిసిందే. ఈ తొమ్మిదేళ్లలో సీఎం కేసీఆర్ ఒక్కసారి కూడా ఏడుపాయలకు రాలేకపోయారు. ఈసారి ఎలాగైనా ఏడుపాయల వనదుర్గామాతను దర్శించుకొని ఆశీస్సులు తీసుకుం టారని అందరూ అనుకుంటున్నారు. ఇదే జరిగితే ఏడుపాయలకు భారీగా నిధులు కుమ్మరించడం కూడా ఖాయమని ఈ ప్రాంత వాసులు ఆశతో ఉన్నారు. ఎందుకంటే ఆధ్యాత్మిక కార్యకలాపాల్లో చురుగ్గా పాలొనే సీఎం కేసీఆర్ గతంలో పర్యటించిన ప్రదేశాలైనా యాదాద్రి లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం, సమ్మక్క సారల మ్మ, కొండగట్టు ఆలయాలకు భారీగా నిధులు కేటాయించిన సంగతి తె లిసిందే. కాబట్టి ఖచ్చితంగా ఈసారి ఏడుపాయల రావాలని, భారీగా ని ధులు కేటాయించాలని ఇక్కడి ప్రాంతవాసులు బలంగా కోరుకుంటు న్నారు.

ఏడుపాయల్లో కానరాని అభివృద్ధి...

ఏడుపాయల దేవస్థానానికి వివిధ రూపాల్లో ఏటా కోట్లలో ఆ దాయమున్నా అభివృద్ధికి నోచుకోకపోవడం విచారకరం. సౌకర్యాలు లేని దేవస్థానానికి ఏడుపాయల దుర్గామాత దేవస్థానం కేరాఫ్ అడ్రస్‌గా నిలుస్తోందనడంలో సందేహం లేదు. ఎందుకంటే ఇక్కడ విపరీతమైన వసతి గృహాల కొరత, కళ్యాణ కట్ట లేకపోవడం, దూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు కనీసం తాగడానికి తాగునీరు అందించకపోవడం, మహిళలు స్నానాలు చేయడానికి, బట్టలు మార్చుకోవడానికి శాశ్వతమైన స్నానపు గదులు లేకపోవడం దురదృష్టకరం. ఇవే కాదు పార్కింగ్ స్థలం, పెండింగ్‌లో ఉన్న ఆర్టీసి ప్రయాణ ప్రాంగణం ఇలా చెప్పుకుంటూ పోతే అనేక సమస్యలకు నిలయంగా మారింది దేవస్థానం పరిసర ప్రాంతం. కరోనా తర్వాత మొదటిసారి బాలాగౌడ్ ఛైర్మన్‌గా ఏర్పడిన పాలకవర్గం ఆశించిన స్థాయిలో సమస్యలను పరిష్కరించలేదు కదా కనీసం తాగునీరు కూడా అందించడంలో సఫలీకృతం కాలేదు. ఇది ఆ పాలకమండలి పనితనానికి నిదర్శనంగా చెప్పవచ్చు. అయితే అదే పాలకవర్గానికి మరోసారి పగ్గాలు అప్పజెప్పిన ఎమ్మెల్యే పద్మా దేవేందర్‌రెడ్డిపైనా విమర్శలు ఆగడం లేదు. ఇచ్చిన వాళ్లకే మరోసారి అవకాశం ఇవ్వడం వలన కొత్త వాళ్లు అవకాశాలు కోల్పోతున్నారనే వాదనలు కూడా వినిపిస్తున్నాయి. మరో ముఖ్యమైన విషయం ఏమిటంటే ఈఓ సార శ్రీనివాస్‌కు, పాలక మండలి ఛైర్మన్ బాలాగౌడ్‌కు సఖ్యత లేకపోవడం కూడా అభివృద్ధికి ఆటంకం కలగడానికి కారణమని భక్తులు భావిస్తున్నారు.

స్థానిక లీడర్లపై తీవ్ర విమర్శ

తెలంగాణ రాష్ట్రం ఏర్పడి తొమ్మిది సంవత్సరాలైనా ఏడుపా యల అభివృద్ధి అంతంతమాత్రమే అని స్థానిక లీడర్లపై ప్రజల్లో తీవ్ర విమర్శలు ఉన్నాయి. తెలంగాణ రాష్ట్రంలో జాతరలకు ఒక పత్ర్యేకమైన విశిష్టత ఉంది. రాష్ట్రంలో సమ్మక్క సారక్క జాతర తర్వాత అంతటి ప్రాముఖ్యత గల ఏడుపాయలలో ప్రతి ఏటా మహాశివరాత్రి నాడు అత్యంత వైభవంగా జరిగే జాతర ఉత్సవాలకు లక్షలాదిమంది భక్తులు తరలివస్తారు. ఇంత గొప్ప జాతరకు గత తొమ్మిదేళ్లలో ఒక్కసారి కూడా సీఎం కేసీఆర్‌ను ఏడుపాయలకు తీసుకురావడంలో స్థానిక ఎమ్మెల్యేలు పద్మా దేవేందర్‌రెడ్డి, మదన్‌రెడ్డిలు విఫలమయ్యారనే ఆరోపణలు ఉన్నాయి. అయితే ఏడుపాయల దేవస్థానం హైలైట్ అయితే దేవస్థానం నుండి వచ్చే కమీషన్‌లు స్థానిక లీడర్లకు కరువవుతాయని, అందుకే దేవస్థానాన్ని సీఎం దృష్టికి తీసుకువెళ్లడం లేదనే చర్చ నడుస్తుంది.

సీఎం కేసీఆర్‌పైనే గంపెడాశలు

తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ఎన్నో ఆలయాలు అభివృద్ధి చెందాయి. కానీ తొమ్మిదేళ్లయినా ఏడుపాయల దేవస్థానం అభివృద్ధి చెందకపోవడంతో మండల ప్రజలు తీవ్ర నైరాశ్యంలో ఉన్నారు. ఎవరికి చెప్పినా ఏ ముందిలే..! షరా మామూలే అని ప్రశ్నించడం మానేసారు. ప్రతి ఏటా మహాశివరాత్రి జాతరకు అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించే జిల్లా మంత్రి హరీష్‌రావు ఏడుపాయల అభివృద్ధి విషయమై ఇదివరకే సీఎం కేసీఆర్‌తో చర్చించారా? లేదా కావాలనే ప్రస్తావన తేలేదా .

అనే వాద నలు కూడా వినవస్తున్నాయి. ఇప్పటికైనా ఈనెల 23వ తేదీన మెదక్ కలెక్టరేట్ భవన ప్రారంభోత్సవానికి విచ్చేస్తున్న సీఎం కేసీఆర్‌ను ఏడుపాయల దేవస్థానానికి తీసుకురావడంలో మంత్రి హరీష్ రావు చొరవ తీసుకోవాలని, సీఎం యాదాద్రి, కొండగట్టుకు కేటాయించిన తరహాలో ఏ డుపాయల దేవస్థానానికి భారీగా నిధులు కేటాయించేలా సీఎం కేసీఆర్‌కు మనసు కలిగేలా వనదుర్గామాతను మనం ప్రార్థిద్దాం.

బిగాల గణేష్‌కు టికెట్ కేటాయింపుపై పార్టీ శ్రేణుల హర్షం

- ముందే గెలుపు సంబరాన్ని జరుపుకుంటున్నాం

నిజామాబాద్ అర్బన్ ఆగస్టు 21 (మనం న్యూస్)బిగాల గణేష్ కు టికెట్ కెటాయింపుపార్టీ శ్రేణులు పై హర్షం వ్యక్తం చేశారు.గెలుపు సంబరాన్ని జరుపుకుంటున్నామని బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు , అభిమానులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. నిజామాబాద్ అర్బన్ బి.ఆర్.ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా బిగాల గణేష్ గుప్తా పేరు ప్రకటించినందుకు పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకున్నారు.నిజామాబాద్ అర్బన్ బి.ఆర్.ఎస్ అభ్యర్థిగా బిగాల గణేష్ గుప్తకు ఖరారు చేసిన సందర్భంగా నిజామాబాద్ అర్బన్ క్యాంపు కార్యాలయం బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు టపకాయలు కాలుస్తూ,నృత్యాలు చేస్తూ సంబురాలు జరుపుకున్నారు.బి.ఆర్.ఎస్ నాయకులు,కార్యకర్తలు మిఠాయిలు తినిపిస్తూ అర్బన్ ఎమ్మెల్యే బీగాల గణేష్ గుప్తకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ దండు నీతు కిరణ్ ,బి.ఆర్.ఎస్ పార్టీ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు సిర్ప రాజు,యెనుగందుల మురళి, సుజిత్ సింగ్ ఠాకూర్,సూదం రవి చందర్,సత్య ప్రకాష్ మరియు బి.ఆర్.ఎస్ కార్పొరేటర్లు, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

కెసిఆర్‌కు ధన్యవాదాలు తెలిపిన జీవన్ రెడ్డి

ఆర్మూర్, ఆగస్టు 21, (మనం న్యూస్): తనపై నమ్మకంతో త్వరలో జరగనున్న శాసనసభ ఎన్నికల్లో ఆర్మూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థిగా ఆర్మూర్ ఎమ్మెల్యే అభ్యర్థి, టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు ఆశన్న గారి జీవన్ రెడ్డి మరోసారి అవకాశం కల్పించినందుకు బీఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్‌కి జీవన్ రెడ్డి పుష్పగుచ్చాన్ని అందించి ధన్యవాదాలు తెలిపి ఆశీర్వాదం తీసుకున్నారు.

బోధన్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా షకీల్

బోధన్, ఆగస్టు 21, (మనం న్యూస్): ఎట్టకేలకు బిఆర్ఎస్ పార్టీ తమ పార్టీ అభ్యర్థుల జాబితాను విడుదల చేసింది.ముఖ్య మంత్రి కేసీఆర్ సోమవారం ప్రగతిభవన్ లో 115 మంది అభ్యర్థుల తొలి జాబితాను విడుదల చేశారు. బోధన్ నియోజకవర్గం నుండి బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా మహమ్మద్ షకిల్ అమీర్ పేరు మూడవసారి ఖరారైంది. ఈ సందర్భంగా ఆ పార్టీ కార్యకర్తలు అంబేద్కర్ చౌరస్తాలో టపాసులు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. మిఠాయిలు పంచుతూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మూడవసారి తమ అభ్యర్థి షకీల్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామని ధీమా వ్యక్తంచేశారు. తమ నాయకుడు షకీల్ కు మూడవసారి టికెట్ ఖరారు చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్, కేటీఆర్, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ విఆర్ దేశాయ్, పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షులు రవీందర్ యాదవ్, టిఆర్ఎస్ పార్టీ టౌన్ సెక్రెటరీ రెహమాన్, కౌన్సిలర్ దూప్ సింగ్, టిఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ గంగారం, మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు సంజీవ్ కుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వినోద్,లక్ష్మణ్ ,తోట శ్రీనివాస్, మాగిరి పోశెట్టి కార్యకర్తలు పాల్గొన్నారు.

పర్వతారోహకునికి ఎమ్మెల్యే సత్కారం

బోధన్, ఆగస్టు 21, (మనం న్యూస్): బోధన్ నియోజకవర్గం నవిపేట్ మండలం నాలేశ్వర్ గ్రామానికి చెందిన ఆర్మూర్ మారుతి ఇటీవల సౌత్ ఆఫ్రికాలోని ఎత్తైన కిలిమంజారో పర్వత శిఖరాన్ని అధిరోహించాడు. ఈ సందర్భంగా బోధన్ ఎమ్మెల్యే షకీల్ అమెర్ మారుతిని ఘనంగా సన్మానించి 51వేల రూపాయలను నగదు అందజేశారు. మారుతీ మున్ముందు మరిన్ని విజయాలు సాధించాలని కోరారు.

మూడోసారి బాజిరెడ్డి గోవర్ధన్ గెలుపు ఖాయం

- కార్యకర్తల సంబరాలు

నిజామాబాద్ రూరల్ ఆగస్టు 21, (మనం న్యూస్): నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థిగా మూడోసారి బాజిరెడ్డి గోవర్ధన్ పేరు ప్రకటించినందుకు మూడోసారి విజయం ఖాయమని నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం కార్యకర్తలు పార్టీ నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు. సోమవారం ప్రగతి భవన్ వేదికగా సీఎం కేసీఆర్ అభ్యర్థులను ప్రకటించారు. మూడవసారి బీఆర్ఎస్ పార్టీ నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా బాజిరెడ్డి గోవర్ధన్‌కి టికెట్ ప్రకటించినందుకు నిజామాబాద్ రూరల్ క్యాంప్ కార్యాలయంలో ఘనంగా టపాకాయలు కాలుస్తూ, ఒకరినొకరు స్వీట్లు పంచుకుంటూ బీఆర్ఎస్ పార్టీ

శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు.

ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం కేసీఆర్ కి మరియు అలాగే టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కి, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితమ్మకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు, ఈసారి జరగబోయే ఎలక్షన్లో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌ను 70 వేల ఓట్ల మెజారిటీతో గెలిపిస్తామని, మండల నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో నూడా చైర్మన్ ఈగ సంజీవరెడ్డి, కెసిఆర్ సేవాదళ్ కన్వీనర్ దేవేందర్, సిరికొండ మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు ఆకుల తిరుమల్, స్థానిక మండల అధ్యక్షులు మధుకర్ రావు, స్థానిక ఎంపీపీ అనూష ప్రేమ్ దాస్, జడ్పిటిసి సుమలత గోపాల్ రెడ్డి, సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు అశోక్, నిజామాబాద్ రూరల్ మండలం వివిధ గ్రామాల ఎంపిటిసిలు, సర్పంచులు, ఉప సర్పంచులు, సొసైటీ చైర్మన్లు, సొసైటీ డైరెక్టర్లు, మండల అధ్యక్షులు, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు, డైరెక్టర్లు, బిఆర్ఎస్ పార్టీ అన్ని అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

లక్కీ డ్రా ద్వారా మద్యం దుకాణాల కేటాయింపు

- నేతృత్వంలో కొనసాగిన ప్రక్రియ
- ఏర్పాట్లు చేసిన అధికారులు
- ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా కొనసాగిన లక్కీ డ్రా
- భారీ పోలీసు బందోబస్తు

నిజామాబాద్, ప్రతినిధి ఆగస్టు 21, (మనం న్యూస్) : నూతన మద్యం పాలసీ 2023-2025 సంవత్సరాల కాలపరిమితితో కూడిన లైసెన్సుల జారీ కోసం సోమవారం జిల్లా కేంద్రంలోని రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో లాటరీ పద్ధతిలో మద్యం దుకాణాల కేటాయింపునకు లక్కీ డ్రా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు నేతృత్వంలో కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ ఎలాంటి అవాంతరాలకు తావు లేకుండా సాఫీగా ఈ ప్రక్రియ కొనసాగింది. నూతన ఎక్సయిజ్ పాలసీ నియమ, నిబంధనలను అనుసరిస్తూ ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశారు. జిల్లాలోని 102 మద్యం షాపుల కుగాను మొత్తం 3759 దరఖాస్తులు దాఖలయ్యాయి. అత్యధికంగా 25వ నెంబర్ మానిక్ బండార్ మద్యం దుకాణానికి ఏకంగా 112 దరఖాస్తులు రాగా, 26వ నెంబర్ మోపాల్ మద్యం షాప్ లైసెన్స్ కోసం 102 దరఖాస్తులు రావడం విశేషం. ఒక్కో షాపు వారీగా దాఖలైన దరఖాస్తులకు సంబంధించిన వారిని వేదిక పైకి ఆహ్వానిస్తూ, వారి సమక్షంలో జిల్లా పాలనాధికారి రాజీవ్ గాంధీ హనుమంతు లక్కీ డ్రా తీస్తూ మద్యం దుకాణాల కేటాయింపును ఖరారు చేశారు. లక్కీ డ్రా కోసం వినియోగించిన టోకెన్ లను అందరికీ చూపిస్తూ, పారదర్శకంగా డ్రా నిర్వహించారు. ఎలాంటి అనుమానాలకు ఆస్కారం లేకుండా లక్కీ డ్రా ప్రక్రియను ఆద్యంతం ఫొటో, వీడియో చిత్రీకరణ జరిపించారు. పెద్ద సంఖ్యలో దరఖాస్తుదారులు హాజరు కావడంతో టోకెన్ కలిగి ఉన్న వారినే లోనికి అనుమతించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా రాజీవ్ గాంధీ ఆడిటోరియంతో పాటు పరిసర ప్రాంతాల్లోనూ కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. లక్కీ డ్రాలో అదృష్టం వరించి వైన్ షాపులు కేటాయించబడిన వారు నిబంధనలను అనుసరిస్తూ, లైసెన్స్ ఫీజు రూపేణా నిర్ణీత రుసుము చెల్లించేందుకు వీలుగా ఆడిటోరియం వేది కవద్దనే అవసరమైన ఏర్పాట్లు కల్పించారు. ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ దశరథ, సహాయ కమిషనర్ కిషన్, సూపరింటెండెంట్ మల్లారెడ్డి, ఇతర అధికారుల పర్యవేక్షణలో మద్యం దుకాణాల కేటాయింపు లక్కీ డ్రా ప్రశాంతంగా ముగిసింది.

బీజేపి గెలుపు కోసం సైనికుల్లా కృషి చేయాలి

మిరుదొడ్డి, ఆగస్టు 21, మనం న్యూస్: రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో బీజేపి పార్టీ అధికారంలోకి రావడం కోసం కార్యకర్తలు సైనికుల్లా పని చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని మహారాష్ట్ర (షోలాపూర్) సౌత్ బీజేపి ఎమ్మెల్యే సుభాష్‌చంద్ర దేశ్‌ముఖ్ అన్నారు. సోమవారం మిరుదొడ్డి మండల పార్టీ అధ్యక్షులు దేవరాజు ఆధ్వర్యంలో స్థానిక శ్రీ సీతా రామచంద్ర స్వామి కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే ప్రవాస్ యోజన కార్యక్రమంలో భాగంగా ఆయన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కార్యకర్తలే కీలకమన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీపై ప్రజలు సుముఖంగా లేరన్నారు. రానున్న ఎన్నికల్లో బీజేపి పార్టీ అధికారంలోకి రావడం కోసం కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలను ప్రభుత్వం చేస్తున్న మోసాలను ఎండ గడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు అర్థమయ్యేలా వివరించాల్సిన బాధ్యత ప్రతి బీజేపి కార్యకర్తపై ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో నడుస్తున్న కుటుంబ పాలనను అంతమొందించే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ప్రజల సొమ్మును కొల్లగొట్టే విధంగా బిఆర్ఎస్ పార్టీ వ్యవహరిస్తుందని మండిపడ్డారు. రానున్న ఎన్నికల్లో దుబ్బాక నియోజకవర్గంలో రఘునందన్‌రావును భారీ మెజార్టితో గెలిపించేందుకు ఇప్పటి నుండే కార్యకర్తలు కష్టపడి పని చేయాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రోశయ్య, అసెంబ్లీ కన్వీనర్ ఎస్.ఎన్. చారి, బీజేపి జిల్లా ఉపాధ్యక్షులు మొగుల్ల మల్లేశం, జిల్లా కార్యదర్శి బిక్షపతి, జిల్లా నాయకులు విభీషణ్‌రెడ్డి, లింగం, బీజేపి నాయకులు అమర్, యాదగిరి, స్వామి, శ్రీనివాస్‌రెడ్డి, రమేష్, నర్సింలు, నారాయణరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రాజుతోపాటు ఆయా గ్రామాల, ఉమ్మడి మండలాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

దుబ్బాకలో కాంగ్రెస్ జెండా ఎగురవేయడం ఖాయం

- కొండాపూర్ గ్రామ కాంగ్రెస్ కమిటీ ఎన్నిక

మిరుదొడ్డి, ఆగస్టు 21, మనం న్యూస్: దుబ్బాకలో కాంగ్రెస్ జెండా ఎగురవేయడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మద్దెల రాజేశం అన్నారు. సోమవారం మిరుదొడ్డి మండల పరిధిలోని కొండాపూర్ గ్రామంలో కాంగ్రెస్ గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఎర్రోల్ల రాజు, ఉపాధ్యక్షులుగా సత్యనారాయణ, ఎస్సీ విభాగ్ అధ్యక్షులుగా రాజు, ఎస్టీ విభాగ్ అధ్యక్షులుగా బండి మల్లేశం, సోషల్ మీడియా ఇంచార్జ్‌గా జిగిరి ప్రశాంత్‌లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు రాజేశం మాట్లాడుతూ బిఆర్ఎస్, బీజేపి ప్రభుత్వాలు ప్రజలకు ఒరగబెట్టింది ఏమీ లేదని ఎద్దేవా చేశారు. రానున్న ఎన్నికల్లో దుబ్బాక నియోజకవర్గంతోపాటు రాష్ట్రంలో, కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షులు అర్షద్, కాంగ్రెస్ నాయకులు మహేందర్, మల్లారెడ్డి, ఎల్లం, మురళి, అంజి, నర్సింలు, రాజు, దుర్గయ్య, అంజయ్య, మల్లయ్య, రాములు గౌడ్‌తోపాటు తదితరులు ఉన్నారు.

మృతుని కుటుంబానికి బీజేపి నాయకుల చేయూత

మిరుదొడ్డి, ఆగస్టు 21, మనం న్యూస్: బాధిత కుటుంబాలకు అండగా దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు నిలుస్తున్నారని సామాజికవేత్త మల్లన్నగారి బిక్షపతి అన్నారు. సోమవారం అక్బర్‌పేట భూంపల్లి మండల పరిధిలోని రుద్రారం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన బోయిని జశ్వంత్ కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ 50 కిలోల బియ్యాన్ని అందజేశారు.

ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు ఆదేశాల మేర కు వారి కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని అందజేయడం జ రిగిందన్నారు. ఆయన వెంట శక్తి కేంద్రం ఇంచార్జ్ అరుణ్‌కు మార్, బూత్ అధ్యక్షులు సిద్ధిరాములు, శ్రీకాంత్, గోపాల్‌రెడ్డి, భానుగౌడ్, సద్దాంతోపాటు తదితరులు ఉన్నారు.

కారెక్కిన బిజెపి నియోజకవర్గ కో కన్వీనర్ జిన్న రామకష్ణారెడ్డి

- బిఆర్ఎస్ లో చేరికల పర్వం
- గులాబి కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే చల్లా



పరకాల, ఆగస్టు 21, మనం న్యూస్: పరకాల నియోజకవర్గం బిజెపి సీనియర్ నేత, కో కన్వీనర్, జిన్న రామకష్ణారెడ్డి గులాబీ కండువా కప్పుకున్నారు వారికి శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రతిపక్ష పార్టీలు అంతరించి పోతున్నాయన్నారు ప్రతి కార్యకర్తకు పార్టీ కంటికి రెప్పల కపాడుకుంటుందన్నారు దేశంలోని అన్ని రాష్ట్రాల కన్నా అభివద్ధిలో తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలుస్తున్నదని అన్నారు. రాష్ట్రప్రభుత్వం చేపట్టిన అభివద్ధి పనులు సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బిఆర్ఎస్‌లో చేరుతున్నారని అన్నారు. ఏనాడు ప్రజా సంక్షేమం ఎరుగని కాంగ్రెస్ బిజెపి పార్టీకి నాయకులు కరువయ్యారని అభివద్ధి నిరోధక పార్టీ బిజెపికి కార్యకర్తలే లేరని ఎమ్మెల్యే విమర్శించారు గ్రామాల్లో పర్యటించి తప్పుడు ప్రచారాలు చేస్తున్న మతతత్వ పార్టీ నాయకులను నిలదీయాలని కోరారు. బిజెపి, కాంగ్రెస్ పార్టీ పరిపాలిస్తున్న రాష్ట్రాలలో ఏఏ సంక్షేమ పథకాలుఅమలు అవుతున్నాయో ప్రశ్నించాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ బాశాబోయిన పైడి, వార్డ్ మెంబర్, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి రేవూరి ప్రవీణ్ రెడ్డి, నీటి సంఘం బాశబోయిన సదానందం, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

కడియంకు స్టేషన్ టికెట్

- సంబరాలు జరుపుకున్న జెడ్పిటిసి, కడియం అభిమానులు

లింగాల ఘనపురం, ఆగస్టు 21, మనం న్యూస్ : స్టేషన్ ఘనపురం నియోజకవర్గం శాసనసభ్యుడుగా కడియం శ్రీహరికి కేటాయించినదుకు రాష్ట్ర ముఖ్యమంత్రికి కతజ్ఞతలు తెలుపుతూ స్థానిక జడ్పిటిసి గుడి వంశీధర్ రెడ్డి, గ్రామాల సర్పంచ్ లు, ఎంపిటిసిలు, అభిమానులు మండల కేంద్రంలో సోమవారం ర్యాలీ నిర్వహించి బాణాసంచాలు కాల్చారు. అదేవిధంగా కేక్‌కటచేసి దొడ్డి కొమురయ్య, బిఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూల మాలలు వేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తునపాల్గొన్నారు

బస్సు పాసుల కౌంటర్‌ను ప్రారంభించిన డిపో మేనేజర్ వి.వెంకటేశం

స్టేషన్ ఘన్‌పూర్, ఆగస్టు 21, మనం న్యూస్ : స్టేషన్ ఘన్పూర్ బస్టాండ్‌లో బస్సు పాసుల కౌంటర్ ను వరంగల్ 1 డిపో మేనేజర్ వి వెంకటేశం ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోమవారం నుండి ఘన్పూర్ పట్టణ కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఈ సేవలు వినియోగపడతాయని తప్పకుండా విద్యార్థులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. పాలకుర్తి, జఫర్గడ్, వర్ధన్నపేట, ఘన్పూర్, జనగాం, వరంగల్, హైదరాబాద్ పట్టణాలకు వెళ్లే బస్సులు రద్దీగా ఉంటాయని హనుమకొండకు వెళ్లి బస్సు పాసులు తీసుకోవాలంటే విద్యార్థులకు ఇబ్బందులు కలుగుతున్నాయి అనే ఉద్దేశంతో స్టేషన్ ఘన్పూర్‌లో ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. అదేవిధంగా విద్యార్థుకు బస్సు పాసులే కాకుండా ఇతర బస్సు పాసులను కూడా అందిస్తామని వారన్నారు

గౌరవ డాక్టరేట్ పట్టా పొందిన రైల్వే కార్మిక నేత యాదవ రెడ్డి

- ప్రదానం చేసిన రాజస్థాన్ సన్‌రైజ్ యూనివర్సిటీ

ఖాజీపేట, ఆగస్ట్ 21, మనం న్యూస్ : ఖాజీపేటకు చెంది న ప్రముఖ రైల్వే కార్మికోద్యమ నేత, సామాజిక కార్యకర్త కర్ర యాదవరెడ్డికి అరుదైన గౌరవం దక్కింది. కార్మికుల హక్కుల కోసం, వారి సమస్యల పరిష్కారం కోసం అలుపెరుగని పోరా టం చేసిన వేలాదిమంది బాలకార్మికులను పాఠశాలల్లో చేర్పిం చిన, మూఢనమ్మకాల నిర్మూలన కోసం వందలాది గ్రామాల్లో కార్యక్రమాలు చేపట్టిన యాదవరెడ్డికి రాజస్థాన్ రాష్ట్రంలోని సన్‌రైజ్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్‌ను ప్రకటించింది. ఈ మేరకు గోవాలో సోమవారం ఉదయం నిర్వహించిన కార్యక్ర మంలో తన సతీమణితో కలిసి ఆయన ఈ అవార్డును అతిథు ల చేతులమీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా యాదవ రెడ్డి మాట్లాడుతూ తన జీవితంలో గౌరవ డాక్టరేట్‌ను అందు కోవడం సంతోషంగా ఉందని అన్నారు. దీంతో తనపై మరిం త బాధ్యత పెరిగిందని అన్నారు.

గుగ్గిళ్ళ సుశీలను సన్మానించిన కలెక్టర్ సిక్తా పట్నాయక్

హనుమకొండ, ఆగస్టు 21, మనం న్యూస్ : ఆగస్టు 21. ప్రపంచ వయోవద్దుల దినోత్సవం సందర్భంగా హనుమకొండ కలెక్టర్ కార్యాలయంలో పలువురు వయోవద్ధులను సోమవారం సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామము, మండలము వెంకటాపూర్ (ములుగు), జిల్లా ములుగు కు చెందిన వయోవద్దురాలు గుగ్గిళ్ళ సుశీలను హనుమకొండ కలెక్టర్ సిక్తా పట్నాయక్ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అడిషినల్ కలెక్టర్ మహేందర్ జీ, సీడ బ్ల్యూసీ మాజీ చైర్మెన్ డాక్టర్ అనితా రెడ్డి, విశ్రాంత ఉపాధ్యాయుడు వల బోజు రాంబ్రహ్మ చారి, కజాంపురం సుజాత దామోదర్, కట్కోజ్వల వీణ, మట్టి వాడ శారద (రజిత) సురేందర్ పాల్గొనగా, వలబోజు సునిత రవీందర్, గుగ్గిళ్ళ రాజమణి వసంతా చారి, గుగ్గిళ్ళ రేణుక రవీంద్ర చారి, గుగ్గిళ్ళ మాధవి వయోవద్ధులకు శుభాకాంక్షలు తెలిపారు.

భద్రాచలం రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

వెంకటాపురం నుగూరు, ఆగస్టు 21, మనం న్యూస్ : చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ వెంకటాపురం, వాజేడు మండలాల ఫోటోగ్రాఫర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని వెంకటాపురంలోని కనకదుర్గ ఆలయ ప్రాంగణంలో భద్రాచలం రెడ్ క్రాస్ సొసైటీ రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని వెంకటాపురం మండల తహసిల్దార్ సజన్ కుమార్, వెంకటాపురం, వాజేడు, చర్ల మండలాల కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ అధ్యక్షుడు చిడెం సాంబశివరావు రిబ్బన్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్లతోపాటు స్థానికులు కూడా రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలిచారు. ఈ కార్యక్రమంలో చేయూత ఫౌండేషన్ వ్యవస్థాపకులు చిడెం సాయి ప్రకాష్ వర్మ, సాయి తేజ, బట్టి విజయ్ తాడేటి జయరామ్, వెంకటాపురం వాజేడు మండల ఫోటోగ్రాఫర్ అధ్యక్షుడు చంద్రకళ, ఉపాధ్యక్షులు మాటూరి సతీష్, ప్రధాన కార్యదర్శి ఇల్లందుల శోభన్ బాబు, కోశాధికారి రాగం సాంబశివరావు, కుప్ప సాంబశివరావు, గౌరవ అధ్యక్షులు వలుస రమేష్, ప్రసాద్, బన్నీ, వేల్పుల మనోజ్, బంధ రవి, ఆనంద్, సచిన్, దాడిశెట్టి నాగేశ్వరరావు, కిషోర్, రవి, వంకాయల రాము, అశోక్, రంజిత్, సతీష్, రెడ్ క్రాస్ సిబ్బంది ఆది, రవి తదితరులు పాల్గొనడం జరిగింది.

తెలంగాణ రాష్ట్రంలో గిరిజన మహిళలకు కనీస రక్షణ కరువు

- గిరిజన మహిళా మంత్రులు నైతిక బాధ్యత వహిస్తూ తక్షణమే రాజీనామా చేయాలని ఏఎన్ఎస్ డిమాండ్

వెంకటాపురం నుగూరు, ఆగస్టు 21, మనం న్యూస్ : గిరిజన మహిళను విచక్షణ రహితంగా కొట్టిన వారిని ఉద్యోగాల్లోనుండి తక్షణమే తొలిగంచాలి అని ఏఎన్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కుంజ మహేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మహేష్ ఈ విషయమై జెల్లా కాలనీలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ దుర్మార్గానికి ఒడికట్టిన వారిని కఠినంగా శిక్షించాలని అన్నారు. రక్షణ కల్పించాల్సిన వారే భక్షకులుగా మారుతూ ఉంటే ఈ ప్రభుత్వం నిద్రపోతోందా అని విమర్శలు గుప్పించారు. ఈ రాష్ట్ర రాజధాని నడిఒడ్డున ఒక గిరిజన మహిళను అత్యంత దారుణంగా, పాశవికంగా కొట్టడం యావత్తు తెలంగాణ మహిళా సమాజం సిగ్గుతో తలదించుకోవాల్సి వస్తోందన్ని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మహిళల పైన ఇలాంటి దాడులు నిత్య కత్యం అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజన మహిళ పైన దాడి జరిగితే గిరిజన కేంద్ర మంత్రి, గిరిజన సంక్షేమ మంత్రి చోద్యం చూస్తున్నారా అని మండిపడ్డారు. గిరిజన మహిళకు జరిగిన దాడికి గిరిజన మహిళా మంత్రులు నైతిక బాధ్యత వహిస్తూ తమ పదవులకు తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఆడదాన్ని ఏడిపించిన ప్రభుత్వం ఎప్పటికి బాగుపడదని అన్యాయానికి గురైన మహిళల ఉసురు తగులుతుందని అన్నారు.

కడియం శ్రీహరికి స్టేషన్‌ఘన్పూర్ ఎమ్మెల్యేగా టికెట్

- అంబరాన్ని అంటిన బిఆర్ఎస్ శ్రేణుల సంబరాలు
- రాజయ్య వర్గీలలో నిరుత్సాహం

స్టేషన్ ఘన్‌పూర్, ఆగస్టు 21, మనం న్యూస్ : బిఆర్ఎస్ అభ్యర్థిగా కడియం శ్రీహరి పేరును ప్రకటించడంతో స్టేషన్ ఘన్ పూర్ బిఆర్ఎస్ శ్రేణుల సంబరాలు అంబరాన్ని అంటాయి. సోమవారం మధ్యాహ్నం తర్వాత టిఆర్ఎస్ అభ్యర్థుల జాబితా ప్రకటించడం తడవుగా నియోజకవర్గ కేంద్రంలో గాంధీ చౌరస్తా, బస్టాండ్, కొత్త గాంధీ, అంబేద్కర్ సెంటర్, శివాజీ సెంటర్, వివేకానంద సెంటర్ల వద్ద భారీ బాణాసంచా పేల్చారు. స్థానిక బస్టాండ్ నుండి గాంధీ చౌరస్తా, శివాజీ సెంటర్, అంబేద్కర్ సెంటర్, వివేకానంద సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. వందల సంఖ్యలో కార్యకర్తలు నాయకులు గులాబీ జెండాలు చేత పట్టుకొని డప్పు చప్పులు, డిజే మోతలు, డాన్సులతో భారీ ర్యాలీ నిర్వహించారు. దాదాపు నాలుగు గంటల పాటు పెద్ద ఎత్తున వ్యాపారస్తులు రైతులు యువకులు మహిళలు వివిధ వర్గాల ప్రజలు ర్యాలీలో పాల్గొనడం విశేషం కడియం శ్రీహరి వస్తున్నాడు అని తెలియగానే ఇంత మంది వచ్చారంటే ఇక వస్తే ఎలా ఉంటుందోనని మహిళలు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.ఇన్నాళ్లు పార్టీ, ప్రభుత్వ కార్యక్రమాలకు దూరంగా ఉన్న కడియం శ్రీహరి వర్గీయులు నూతన ఉత్సాహంతో ర్యాలీలో పాల్గొన్నారు. డాక్టర్ తాటికొండ రాజయ్య కార్యకర్తలకు ప్రజాప్రతినిధులుగా పనిచేసిన వారి కొంత నిరుత్సాహాన్ని ఇచ్చింది ఎందుకంటే నిన్నటి వరకు డాక్టర్ రాజయ్యకు టికెట్ వస్తుంది లక్ష మెజార్టీతో గెలుస్తాము 5వ సారి ఎమ్మెల్యేగా ఈ నియోజకవర్గంలో ఉంటామని ప్రతి సభలో చెప్పు కున్నటువంటి కార్యకర్తలకు నాయకులకు కొంత నిరుత్సాహాన్ని నింపింది అయితే కడియం శ్రీహరి రాజయ్య కలిసి పని చేయాలని గ్రామాలలో తిరగాలని సమ న్వయంతో పని చేస్తేనే గెలుస్తారని ఆది నాయ కత్వం స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చెప్పాడంటూ ప్రచా రం జోరుగా సాగుతున్నది దీనికి కొంత మంది కార్యకర్తలు ఆయన వస్తే కడియం శ్రీహరి గెలుపు కంటే నష్టమే ఎక్కువ జరుగు తుందని కావున నాయకత్వం తప్పకుండా రాజయ్యను తిర గకుండా చూడాలని కోరుతు న్నారుకార్యక్రమంలో బెల్లే వెంకన్న, బూర్ల శంకర్, చింతకుం ట్ల నరేందర్ రెడ్డి, పురమని రజాక్, పోగుల సారంగపాణి, రాపోలు మధుసూదన్ రెడ్డి, ఐలోని సుధాకర్, నీల గట్టయ్య, రెడ్ల సోమయ్య, తెల్లాకుల రామకష్ణ, నీరటి ప్రభాకర్, భూక్యస్వామి నాయక్, నరేందర్, బోసు ఐలయ్య, యాకుబ్ పాషా, పల్లె రవి, మంద రాజు, వెంకటేష్ నాయక్, అక్కనపల్లి సత్తయ్య, సానాది రాజు, ఫాతి కుమార్, అంబడి కిషన్ రాజ్, మారపాక ఇసాక్, ఎర్రబెల్లి చేరాలు పాల్గొన్నారు.

కొత్తకొండలో శ్రావణమాస నక్షత్ర దీక్షలు ప్రారంభం

భీమదేవరపల్లి, ఆగస్టు 21, మనం న్యూస్ : శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానం కొత్తకొండ మండలం భీమదేవరపల్లి జిల్లా హనుమకొండ నందు శ్రావణ మొదటి సోమవారము పురస్కరించుకొని నక్షత్ర దీక్ష మాల ధారణ స్వాములతో ఆలయం కిటకిట లాడుతుంది భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు రెడ్డి నరసింహారెడ్డి ధర్మపత్ని లావణ్య హుజురాబాద్ వాస్తవ్యులు కొత్తకొండ ఆలయంలో ప్రత్యేకంగా శ్రావణమాస పూజలు గావించి భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు, స్వాములు పాలుపంచుకున్నారని ముఖ్య అర్చకులు మొగిలిపాలెం రాంబాబు పేర్కొన్నారు.

మల్హార్‌లో అంబరాన్నంటిన సంబరాలు

మల్హార్, ఆగస్టు 21, మనం న్యూస్ : సీఎం కేసీఆర్ సోమవారం బీఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా పుట్ట మధూకర్‌ని అధికారికంగా ప్రకటించడంతో మల్హార్ మండలంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణుల సంబరాలు అంబరాన్ని అంటాయి. మండలంలోని కొయ్యూరు, తాడిచెర్లలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, ప్రజలు కలిసి పెద్ద ఎత్తున టపాకులు కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యకర్తలు, నాయకులు సమన్వయంతో పనిచేసి మంథని నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ ని అఖండ విజయంతో గెలిపించుకొని మంథని గడ్డపై గులాబీ జెండా ఎగరేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు కుంభం రాఘవరెడ్డి, రైతుబంధు సమన్వయ సమితి అధ్యక్షుడు, మాజీ జడ్పీటీసీ గోనె శ్రీనివాస రావు, పీఏసీఎస్ చైర్మన్ మల్క సూర్య ప్రకాశ్ రావు, నాయకులు తాజొద్దీన్, కోట రవి, చెప్యాల రామారావు, వాల యాదగిరి రావు, బీఆర్ఎస్ పార్టీ యూత్ మండలాధ్యక్షులు జాగరి హరీష్, కో ఆప్షన్ సభ్యుడు ఎండి. అయూబ్ ఖాన్, సర్పంచ్ సిద్ధి లింగమూర్తి, ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడు బూడిది సదానందం, ఎస్టీ సెల్ మండలాధ్యక్షుడు గుంటి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

వొడితెల సతీష్ బాబుకి మూడోసారి టికెట్

- భీమదేవరపల్లి వ్యాప్తంగా బీఆర్ఎస్ శ్రేణులు సంబరాలు

భీమదేవరపల్లి, ఆగస్టు 21, మనం న్యూస్ : భీమదేవరపల్లి మండలంలోని బీఆర్ఎస్ శ్రేణులు ఆనందంలో మునిగాయి ముచ్చటగా మూడోసారి వొడితల సతీష్ బాబు కు బీఆర్ఎస్ తరపున పోటీ చేసే అవకాశం రావడం పట్ల ఆనందాన్ని వ్యక్తం చేశారు హుస్నాబాద్ నియోజకవర్గ అభివద్ధిలో సతీష్‌బాబు దూసుకుపోతున్నాడని మూడోసారి విజయం సాధించి ఈ ప్రాంతాన్ని మరింత అభివద్ధి చేస్తారని జడ్పిటిసి వంగ రవీందర్, ఎంపీపీ జక్కుల అనిత రమేష్ తెలియజేశారు. బీఆర్ఎస్ మూడోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఖాయమని ఎలక్షన్‌కు మూడు నెలల ముందే అభ్యర్థులను కేటాయించి దూకుడుగా వ్యవహరిస్తుంది కనీసం ప్రత్యర్థులు డాంబికలు పలుకుతున్నాయని పోటీ చేసే నాయకులే కరువయ్యారని ముందుగా ప్రకటించే సత్తా ప్రత్యర్థి పార్టీలకు లేదని కెసిఆర్ మూడోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి విజయ డంకా మోగిస్తారని హర్షం వ్యక్తం చేశారు.

కార్యకర్తలే మూల స్తంభాలు

- కర్ణాటక బిజెపి ఎమ్మెల్యే సిద్ధ కల్లప్ప సవాడి

నర్మెట్ట, ఆగస్టు 21, మనం న్యూస్ : బిజెపి పార్టీకి కార్యకర్తలు, బూత్ అధ్యక్షులే మూల స్తంభాలు అని కర్ణాటక బిజెపి ఎమ్మెల్యే సిద్ధ సవాడి అన్నారు మండల కేంద్రంలో కేఎస్ఆర్ గార్డెన్‌లో సోమవారం ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే ప్రవాస్ యోజన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం అనంతరం సామూహిక వందేమాతరం ఆలపించారు. ఆయన నర్మెట్ట, తరిగొప్పుల మండలాల బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్రం ఇన్చార్జిలకు, శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. 2024 లో దేశంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడడంలో ఎలాంటి సందేహం లేదని, తెలంగాణ రాష్ట్రంలోకూడా డబులు ఇంజన్ సర్కార్ ను తేవడమే భారతీయ జనతా పార్టీ లక్ష్యం అని వారు అన్నారు. ప్రతి ఒక్క కార్యకర్త సైనికులుగా పనిచేసి తెలంగాణలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి తీసుకొచ్చే విధంగా కషి చేయాలని ఆయన అన్నారు. రాష్ట్రంలో బిజెపి సర్కారు వస్తే ఆవాస్ యోజన ద్వారా ఇతర రాష్ట్రాలలో లాగా ఇల్లు లేని ప్రతి పేద వారికి ఇల్లు కట్టిస్తుందని, రాష్ట్రంలో అయూశ్మాన్ భారత్ పథకం ద్వారా అర్హులైన అందరికీ రూ 5 లక్షలు వరకు వైద్య సదుపాయం కల్పిస్తుందని, ప్రకతి వైపరీత్యాలతో వంట నష్టపోయే రైతులకు పసల్ బీమా యోజన అమలు చేస్తుందని, ఇప్పటికే రైతులకు కిసాన్ సమ్మాన్ యోజన నిధితో పాటు అనేక సభ్యులు అందిస్తుందని, వైద్య రంగంలో సదుపాయాలను మెరుగుపరచడంలో పాటు ఉన్నత విద్యకు అవసరమయ్యే ఆర్థిక సహకారం అందిస్తుందని కేంద్ర ప్రభుత్వం సహకారంతో రాష్ట్రంలో అన్ని వర్గాలకు లబ్ధి చేకూరేలా సంక్షేమ పథకాలు తీసుకొస్తుందని తెలిపారు. ప్రతి కార్యకర్త ప్రధాన మోడీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల గురించి ప్రతి కడుపగడపకు వెళ్లి ప్రజలకు వివరించాలని అలాగే టిఆర్ఎస్ ప్రభుత్వం వైఫల్యం అసమర్థ అవినీతి పాలన గురించి కూడా ప్రజలకు వివరించాలని ఆయన అన్నారు. కార్యకర్తలు సమిష్టిగా శ్రమించి జనగామలో బిజెపి ఎమ్మెల్యేను గెలిపించుకోవాలని రాష్ట్రములో బిజెపి ప్రభుత్వ ఏర్పాటుకు కషి చేయాలని కోరారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు ఆరుట్ల దశమంతరెడ్డి, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు బేజాడి బీరప్ప, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి చౌడ రమేష్, అసెంబ్లీ కన్వీనర్ బల్ల శ్రీనివాస్, నర్మెట మండల అధ్యక్షుడు ధారావత్ రాజు, తరిగొప్పుల మండల అధ్యక్షులు ఆవుల శ్రీనివాస్, కన్వీనర్ లక్ష్మారెడ్డి, జిల్లా కార్యదర్శి అనిల్ కుమార్, సీనియర్ నాయకులు శశిధర్ రెడ్డి, దళిత మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బండ ప్రసాద్, మండల కార్యదర్శి ధారావత్ వినోద్, గంగం ప్రభాకర్ రెడ్డి, కిషన్ మోర్చా మండల అధ్యక్షులు జంగిటి నాగేశ్వర్, బీజేవై మండల అధ్యక్షుడు రాజు, బీజేవైఎం ఉపాధ్యక్షులు రాజు యాదవ్, అవినాష్, రంజిత్, శక్తి కేంద్ర ఇంచార్జిలు, మండల సోషల్ మీడియా కన్వీనర్లు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సత్వరంగా పరిష్కరించాలి

- జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్

వికారాబాద్, ఆగస్టు 21, మనం ప్రతినిధి: ప్రజావాణి కార్యక్రమం లో భాగంగా వచ్చిన దరఖాస్తులను సత్వరంగా పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అన్నారు.సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చేసిన ప్రజల నుండి వారి సమస్యలపై 116 ఫిర్యాదులను జీ. యం. ఇండస్ట్రీస్ వినయ్ కుమార్, తహసీల్దార్ కిరణ్ కుమార్ లతో కలసి అదనపు కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రజావాణి ద్వారా ప్రజల సమస్యల పరిష్కారం కొసం దూర ప్రాంతాల నుండి నమ్మకంతో వచ్చిన ఫిర్యాదులను అర్హతల మేరకు వెంటనే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మన పాలన మనమే చేసుకుందాం

- ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్

వికారాబాద్ ఆగస్టు 21 మనం న్యూస్:వికారాబాద్ జిల్లా భారత రాష్ట్ర సమితి పార్టీ అధ్యక్షులు, వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ గారి సమక్షంలో సోమవారం నాడు ధారూర్ మండల పరిధి లోని మున్నూరుసోమారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ వార్డు మెంబర్ బైండ్ల శ్రీశైలం విద్యా కమిటీ చైర్మన్ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుసంగమేశ్వర్, గోపాల్, అనంతయ్య, కిష్టయ్య, ఎల్లయ్య, వీరేశం, రమేష్, కాచారం నుండి వడ్ల శ్రీకాంత్, రాములు, అక్బర్, అల్లావుద్దిన్, మల్లేష్, శ్రీనివాస్,ధర్మాపూర్ నుండి నర్సిములు, గోవర్ధన్, శ్రీనివాస్,కొండారెడ్డి, అమరేందర్ రెడ్డి,యాదయ్య వారి అనుచరులు కాంగ్రెస్, బీజేపీ పార్టీల నుండి 60 మంది భారత రాష్ట్ర సమితి పార్టీలో చేరారు.ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ రాష్ట్ర సమితి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తూ...వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. వికారాబాద్ నుండి గతంలో స్థానికేతరులకు అవకాశం ఇచ్చి చాలా నష్టపోయామని, ప్రజా సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే అభివృద్ధిని చేసుకోలేకపోయమని, కాబట్టి మన వికారాబాద్ ప్రాంతంలో మనమే పాలన చేసుకుందామన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేగా పైలెట్ రోహిత్ రెడ్డిని తిరిగి గెలిపించుకుంటాం

- మండల పార్టీ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి

యాలాల్, ఆగస్టు21, మనం న్యూస్ : అభివృద్ధికి మరో పేరుగా నిలిచిన తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డిని మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామని మండల పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి అన్నారు. బిఆర్ఎస్ అధిష్టానం సోమవారం రాష్ట్రవ్యాప్తంగా వంద కు పైగా ఎమ్మెల్యే అభ్యర్థుల పేర్లు ప్రకటించింది. తాండూరు ఎమ్మెల్యేగా తిరిగి పైలెట్ రోహిత్ రెడ్డికి చాన్స్ ఇవ్వడంతో ణపార్టీ వర్గాల సంబరాలు ఆకాశాన్నంటాయి. మండల పరిధిలోని లక్ష్మీనారాయణ చౌరస్తాలో పార్టీ శ్రేణులతో కలిసి బానాసంచా కాల్చి తమ హర్షాన్ని వ్యక్తం చేశారు. అనంతరం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయ ఆవరణలో బాలసంచ కాల్చి కార్యకర్తల్లో జోష్ ని నింపారు. అనంతరం వారు మాట్లాడుతూ.... నియోజకవర్గ అభివృద్ధితో పాటు మండల అభివృద్ధికి నిరంతరం పాటుపడుతున్న ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి వెంట ఉంటూ వారి గెలుపుకు కృషి చేస్తామన్నారు. 50 వేల మెజార్టీ లక్ష్యంగా గెలుపుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకొని ముందుకు సాగుతామన్నారు. ప్రతి కార్యకర్త గెలుపునకు కృషి చేయాలన్నారు.

పైలెట్ రోహిత్ రెడ్డికి తిరుగులేదు

- తాండూరులో బంపర్ మెజార్టీ గెలుపు ఖాయం
- రోహిత్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన నేతలు

తాండూరు,ఆగస్టు 21, మనం న్యూస్: తాండూరు నియోజకవర్గ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డికి తిరుగులేదని, రెండోసారి ఎమ్మెల్యేగా బంపర్ మెజార్టీ గెలుపు ఖాయమని బీఆర్ఎస్ సీనీయర్ నేతలు అన్నారు. సోమవారం ప్రగతి భవన్లో సీఎం కేసీఆర్ ప్రకటించిన బీఆర్ఎస్ అభ్యర్థుల తొలి జాబితాలో ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి పేర రావడంతో హర్షం వ్యక్తం చేశారు. ప్రగతి భవన్నుంచి బయటకు వచ్చిన ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డికి మొదటిసారి బీఆర్ఎస్ సీనీయర్ నాయకులు పట్లోళ్ల నర్సింలు, శ్రీనివాస్ చారి, పెద్దేముల్ ఏఫ్పీఏస్ చైర్మన్ ద్యావరి విష్ణువర్ధన్ రెడ్డిలు శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యేను ఎత్తుకుని పైలెట్ రోహిత్ రెడ్డి జిందాబాద్ అంటూ నినాదా లు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాండూరు లో తిరుగు లేని ఎమ్మెల్యేగా రోహిత్ రెడ్డి గెలవడం ఖాయమన్నారు. ఎన్నిక ల్లో భారీ మెజార్టీతో గెలిపించుకుని మంత్రిగా చూసుకుంటామని దీమా వ్యక్తం చేశారు.తాండూరు పట్టణంలో 9వ వార్డ్ సాయిపూర్ లో వైస్-చైర్ పర్సన్ పట్లోళ్ల దీప నర్సింలు ఆధ్వర్యంలో మహిళలు కాలనీవాసులు బాణసంచా కలుస్తూ సంబరాలు జరుపుకున్నారు.

రోహిత్ రెడ్డికి టికెట్ కేటాయింపుతో కార్యకర్తల ఆనందోత్సాహం

కోట్ పల్లి ఆగస్టు 21(మనం న్యూస్): జరగబోయే అసెంబ్లీ ఎన్నికలకు సిట్టింగ్ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డికి బిఆర్ఎస్ పార్టీ అధినేత తిరిగి టికెట్ కేటాయించడంతో కోటపల్లి మండలంలో టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు సోమవారం నాడు అంబేద్కర్ చౌరస్తాలో బాణాసంచ పేల్చి సంబరాలు జరుపుకున్నారు. తిరిగి రోహిత్ రెడ్డికి టికెట్ కేటాయించడంతో పార్టీ అధినేత కేసీఆర్ కి నాయకులు, కార్యకర్తలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సంబరాలు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్, సీనియర్ నాయకులు పతంగిపండు, సదానందం, మండల ప్రధాన కార్యదర్శి లాలప్ప, రావిరాల ఆనంద్, గ్రామ కమిటీ అధ్యక్షులు శ్రీనివాస్ గుప్తా, యువ నాయకుడు దినేష్ తదితరులు పాల్గొన్నారు.

వికారాబాద్ జిల్లాలో సిట్టింగ్‌లకే మళ్లీ బీఆర్ఎస్ టికెట్లు

- వికారాబాద్-మెతుకు ఆనంద్
  తాండూర్- పైలట్ రోహిత్ రెడ్డి
- పరిగి -మహేశ్వర్ రెడ్డి, కొడంగల్- నరేందర్ రెడ్డి
- మాజీ మంత్రి మహేందర్ రెడ్డికి నిరాశే

వికారాబాద్, ఆగస్టు 21 , మనం ప్రతినిధి: వికారాబాద్ జిల్లాలోని నాలుగు అసెంబ్లీ స్థానాల్లో టిఆర్ఎస్ పార్టీ నుండి మళ్ళి సిట్టింగ్ ఎమ్మెల్యే లకే టికెట్లు లభించాయి. ముఖ్యమంత్రి కేసీఆర్ ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో సిట్టింగ్ ఎమ్మెల్యేలకు టికెట్లు కేటాయించేందుకు ఆసక్తి చూపారు. వికారాబాద్ తో పాటు రంగారెడ్డి జిల్లాలోని మహేశ్వరం నుండి సబితా ఇంద్రారెడ్డి, చేవెళ్ల నుండీ కాలే యాదయ్యకు, రాజేంద్రనగర్ నుండి ప్రకాష్ గౌడ్ లకు బి ఆర్ఎస్ టికెట్లు లభించాయి. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని వికారాబాద్, చేవెళ్ల రెండు స్థానాలు ఎస్సి రిజర్వుడు కాగా ఆయా స్థానాల్లో తిరిగి సిట్టింగ్ ఎమ్మెల్యేలకే అవకాశం కల్పించడం గమనార్హం. వికారాబాద్ జిల్లా తాండూరు అసెంబ్లీ స్థానం నుండి సిట్టింగ్ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి తో పాటు మాజీమంత్రి ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి సైతం టికెట్ ఆశించారు. అయితే టికెట్ విషయంలో వీరిద్దరి మధ్య తీవ్ర పోటీ ఉంటుందని మొదటి లిస్టులో తాండూరు టికెట్లు ప్రకటించకపోవచ్చని భిన్న వాదనలు వినిపించాయి. అయితే ముఖ్య మంత్రి కేసీఆర్ అయోమయానికి చెక్ పెడుతూ మొదటి లిస్టులోనే సోమవారం పైలెట్ రోహిత్ రెడ్డికి అవకాశం కల్పిస్తున్నట్లు ప్రకటించడం విశేషం. దీంతో ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి అనుచర వర్గంలో ఆనందోత్సవాలు వెల్లువత్తాయి పైలెట్ రోహిత్ రెడ్డి ముందు ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి సీనియారిటీ ఏమాత్రం పోటీ ఇవ్వలేకపోయింది. అయితే ముఖ్యమంత్రి కేసీఆర్ పైలట్ రోహిత్ రెడ్డికి టికెట్ ఇస్తున్నట్లు ఇందుకు మాజీ మంత్రి మహేందర్ రెడ్డి గెలుపుకు అండగా ఉండాలని మహేంద్ర రెడ్డి పైలట్ రోహిత్ రెడ్డి గెలుపులో ముఖ్యపాత్ర వహించాలని సీఎం కేసీఆర్ ఆదేశించినట్లు విశ్వసనీయంగా తెలిసింది. ఇందుకు ప్రతిఫలంగా ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి కి మంత్రిగా అవకాశం కల్పించడంతోపాటు ఆయన సతీమణి వికారాబాద్ జడ్పీ చైర్ పర్సన్ సునీత మహేందర్ రెడ్డికి రాజ్యసభ సీట్లు ఇస్తానని ముఖ్యమంత్రి హామీ ఇచ్చినట్లు ప్రచారం జరుగుతోంది. దీంతో ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి ముఖ్యమంత్రి కేసీఆర్ చెప్పినట్లు నడుచుకునేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. అయితే మాజీ మంత్రి మహేందర్ రెడ్డి అనుచర వర్గం మాత్రం నిరాశలు ఉండిపోయింది మాజీ మంత్రి మహేందర్ రెడ్డి మంత్రి కేటీఆర్ తో ఉన్న అనుబంధంతో కచ్చితంగా టికెట్టు తెచ్చుకుంటారని అనుచర వర్గం భావించారు. అయితే మహేందర్ రెడ్డి కి మాత్రం టిఆర్ఎస్ అధిష్టానం టికెట్ కేటాయించలేకపోయింది దీంతో పైలట్ రోహిత్ రెడ్డి గెలుపుకు మాజీ మంత్రి ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి ఏమాత్రం సహకరిస్తారన్నది సంశయాత్మకంగానే ఉంది. 30 ఏళ్ల తన తన రాజకీయ జీవితానికి పైలట్ రోహిత్ రెడ్డి హఠాత్తుగా చెక్ పెట్టారని మహేందర్ రెడ్డి వర్గీయులు ఆగ్రహంగా ఉన్నారు. అయితే ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి తాండూర్ నియోజకవర్గంలో తనదైన శైలిలో ముందుకు దూసుకు వెళుతున్నారు. ఆయన అనుచర వర్గంలో ఆనందోత్సాహాలతో ముంచెత్తింది, వికారాబాద్ సెట్టింగ్ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ ,పరిగి ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి కి ,కొడంగల్ ఎమ్మెల్యే నరేందర్ రెడ్డి కి టికెట్లు కేటాయింపు విషయంలో ఎలాంటి పోటీ ప్రత్యర్థుల నుంచి లేకపోవడంతో మొదటి లిస్టులోనే సునాయసయంగా టికెట్లు లభించడం గమనార్హం. అయితే ఈ ముగ్గురు ఎమ్మెల్యేలు ప్రత్యర్థులైన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల నుంచి ఈసారి గట్టి పోటీ ఎదుర్కోక తప్పదని పరిశీలకులు భావిస్తున్నారు.

పెద్దేముల్ బిఆర్ఎస్ నేతల సంబరాలు

పెద్దేముల్ ఆగస్టు 21(మనం న్యూస్) : పెద్దేముల్ లోని బిఆర్ఎస్ నేతల సంబరాలు హోరెత్తించాయి ముఖ్యమంత్రి కేసీఆర్ రానున్న అసెంబ్లీ ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థుల పేరు ప్రకటించడంతో అందులో వికారాబాద్ జిల్లా తాండూర్ నియోజకవర్గానికి చెందిన ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి సిట్టింగ్ ఎమ్మెల్యేకు మరోసారి అవకాశం దక్కినందుకు పెద్దేముల్ బీఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కోహిర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున నేతలు కార్యకర్తలు టపాసులు కాల్చి స్వీట్లు తినిపించుకొని సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కోహిర్ శ్రీనివాస్ మాట్లాడుతూ కెసిఆర్ మరోసారి సిట్టింగ్ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డికి అవకాశం ఇచ్చినందుకు కేసిఆర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మరోవైపు తాండూర్ ప్రాంతంలో ముఖ్య నేత మహేందర్ రెడ్డి సానుకూలంగా పైలట్ రోహిత్ రెడ్డికి టికెట్ ఇవ్వాలని సానుకూలంగ ముఖ్యమంత్రికి విన్నవించారనారు మళ్లీ ఐదు సంవత్సరాలు ఎమ్మెల్యేగా పనిచేయడానికి తాండూర్ ప్రజల శ్రేయస్సు కొరకు పని చేసే నాయకుడిగా ఉండడానికి ముఖ్యమంత్రి కేసీఆర్ టికెట్ ఇచ్చి గౌరవించి ప్రజా పాలన చేయడానికి ఆశీర్వదించి పంపారు అలాగే తాండూరు నియోజకవర్గం వెనుకబడినగా ఉండేది కానీ రోహిత్ రెడ్డి ఎమ్మెల్యే అయిన తర్వాత తాండూరు అభివృద్ధి బాటలో దూసుకుపోతుంది అందుకు నిదర్శనం ప్రతి గ్రామ పంచాయతీకి 50 లక్షలు నిధులతో గ్రామాల అభివృద్ధికి తోడ్పాటు నిచ్చినచారు ఈ ఐదు సంవత్సరాలలో తాండూర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందు ఉంచుతారు అందుకు ప్రతి కార్యకర్తలు సైనికుల పనిచేసే రోహిత్ రెడ్డి గెలుపుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు ఆడికేచర్ల జనార్దన్ రెడ్డి. మండల ప్రధాన కార్యదర్శి సిహెచ్ రంగయ్య. పెద్దేముల్ గ్రామ కమిటీ అధ్యక్షుడు డివై ప్రసాద్. పెద్దేముల్ గ్రామ ప్రధాన కార్యదర్శి మామిళ్ల వెంకట్.టిఆర్ఎస్ సీనియర్ నాయకులు. మన్సాన్పల్లి రవి.సర్పంచ్ గోవర్ధన్.నాగులపల్లి చంద్రశేఖర్ రెడ్డి.మట్ట శ్రీనివాస్.అంజయ్య.పెద్దేముల్ పర్యాద ఉపేందర్. పర్యాద రవికాంత్. బంగ్లా.రఘు. శ్రీనివాస్ గౌడ్.ఈశ్వర్ గౌడ్.తింసాన్ పల్లి మాధవరెడ్డి.వు లేందర్ రెడ్డి. సత్య వర్ధన్ రెడ్డి. పల్లె శ్రీనివాస్. బి రమేష్. గుడిసె నర్సిములు.అశోక్.సిహెచ్ రాములు.ఖానాపూర్ విష్ణు. గాజీపూర్ సంగమేశ్వర్.సురేష్ కోహిర్ శీనన్న యువసేన యువకులు. గేల్. రవి. వెంకటేష్. తదితరులు పాల్గొన్నారు.

వచ్చే ఎన్నికల్లో పైలెట్ జయకేతనం పక్కా..!

- తాండూరు ఎమ్మెల్యే టిక్కెట్టు హర్షణీయం
- రోహిత్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన ఏఎంసి చైర్మన్ విట్టల్ నాయక్

తాండూరు ఆగస్టు 21, మనం న్యూస్: వికారాబాద్ జిల్లా తాండూరు నియోజకవర్గ ఎమ్మెల్యేగా పైలెట్ రోహిత్ రెడ్డి జయకేతనం తప్పదని వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ విఠల్ నాయక్ అన్నారు. సోమవారం సీఎం కేసీఆర్ ప్రకటించిన తొలిజాబితాలో ఎమ్మెల్యే రోహిత్ రెడ్డికి తాండూరు టిక్కెట్ కేటాయించడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. టిక్కెట్ సొంతం చేసుకున్న ఎమ్మెల్యే రోహిత్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ మాట్లాడుతూ యువ నాయకుడిగా ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి తాండూర్ అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తూ గతంలో ఎప్పుడు లేని విధంగా అభివృద్ధికి కృషి చేస్తున్న రోహిత్ రెడ్డికి బిఆర్ఎస్ పార్టీ టికెట్ కేటాయించడం సంతోషకరమని అన్నారు. వచ్చే శాసనసభ ఎన్నికల్లో ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి ని తాండూరు ప్రజలు భారీ మెజారిటీ తో గెలిపించడం ఖాయమని దీమా వ్యక్తం చేశారు. వచ్చే ప్రభుత్వంలో రోహిత్ రెడ్డి మంత్రిగా అవ్వడం కూడా ఖాయమని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రోహిత్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు.

వికారాబాద్ జిల్లాలో లక్కీ డ్రా ద్వారా 59 వైన్ షాపుల కేటాయింపు

వికారాబాద్ ఆగస్టు 21,మనం ప్రతినిధి: వికారాబాద్ జిల్లాలో లక్కీ డ్రా ద్వారా 59 వైన్ షాపులను కేటాయించడం జరిగిందని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా ఎస్పీ కోటిరెడ్డి, ఎక్సైజ్ సూపరింటెండెంట్ నవీన్ చంద్ర, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి దరఖాస్తుదారుల సమక్షంలో వైన్ షాపుల కేటాయింపు కొరకు లక్కీ డ్రా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 59 వైన్ షాపుల కేటాయింపు ప్రక్రియ లక్కీ డ్రా పద్ధతిన పూర్తిగా పారదర్శకంగా, ప్రశాంతంగా నిర్వహించడం జరిగిందని తెలిపారు. మొత్తం 59 మద్యం దుకాణాలకు 2,637 దరఖాస్తులను స్వీకరించడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మ్యాక్సో ఫిషల్ సర్జరీలో వస్తున్న టెక్నాలజీని వినియోగించుకోవాలి

ఎల్బీనగర్, ఆగస్టు 21(మనం న్యూస్) : మ్యాక్సీలో ఫేషియల్ సర్జరీలో వస్తున్న అత్యధిక టెక్నాలజీని వినియోగించుకొని వైద్యులు మరింత నాణ్యమైన సేవలందించాలని ఏషియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ గ్యాస్ట్రోఎంటరాలజీ చైర్మన్ డాక్టర్ నాగేశ్వర్ రెడ్డి అన్నారు. గచ్చిబౌలిలోని ఏఐజీ హాస్పిటల్ లో అసోసియేషన్ ఆఫ్ ఓరల్ అండ్ మ్యాక్సీ లో ఫేషియల్ సర్జన్ ఆఫ్ ఇండియా తెలంగాణ చాప్టర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎనిమిదో వార్షిక సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. వైద్యరంగంలో వస్తున్న అత్యధిక టెక్నాలజీని సక్రమంగా వినియోగించుకుంటూ మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. మహబూబ్నగర్ కు చెందిన ఎస్వీఎస్ డెంటల్ కాలేజ్ ప్రిన్సిపల్ వివేకవర్ధన్ రెడ్డికి 2023 లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డును అందజేశారు. అనంతరం సదస్సు గౌరవ అధ్యక్షులు డాక్టర్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని ఓరల్, మ్యాక్సీలో ఫేషియల్ సర్జన్లు శస్త్ర చికిత్సలో ముందు వరుసలో నిలుస్తూ దేశానికి ఆదర్శంగా నిలుస్తున్న అన్నారు. ఈ సర్జన్లో సరికొత్త సాంకేతికత గొప్ప నైపుణ్యాలను కలిగి ఉన్నాయన్నారు. సదస్సులో ప్రముఖ వైద్యులు అప్నియా, ముఖ పునర్మాణంలో 3భీ సాంకేతికత చీలిక అంగిలి శస్త్ర చికిత్సలు, సర్జరీలు, నోటి క్యాన్సర్, ముఖ అసమానత, ముఖ సౌందర్య చికిత్సలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు నవీన్, తేనేటి హరీష్, రాజశేఖర్ రెడ్డి, శ్రీనివాస్ ,రమాకాంత్ తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్‌తోనే బడుగుల అభివృద్ధి : ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

ఎల్బీనగర్,ఆగస్టు 21(మనం న్యూస్): బీఆర్ఎస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపుతోందని ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. సోమవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బీసీ బంధు పథకం కోసం ఎంపిక చేసిన 300 మంది లబ్దిదారులకు 3 కోట్ల రూపాయల విలువ చేసే చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కులవృత్తులకు జీవం పోస్తూ ప్రతి కార్మికుడు కార్మికుడిగా మిగిలి పోకుండా యజమాని కావాలనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ నిరుపేద కుటుంబాలకు బీసీ బంధు పథకం ద్వారా లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందిస్తున్నారన్నారు. బీసీ బంధు పథకం ద్వారా బీసీలకు ఆర్థిక సహాయం అందించడమనేది ఇకపై నిరంతరం కొనసాగే ప్రక్రియని దరఖాస్తుదారులు తమకు రాలేదని ఎవ్వరు నిరాశా నిస్పృహలకు లోనుకాకూడదన్నారు. మిగిలిన వారికి కూడా బీసీ బంధు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు కొప్పుల విఠల్ రెడ్డి, భవాని ప్రవీణ్, సాగర్ రెడ్డి, సామ తిరుమల రెడ్డి, నాయకులు కుంట్లూరు వెంకటేష్ గౌడ్, డేరంగుల కృష్ణ, డివిజన్ల అధ్యక్షులు శ్రీధర్ గౌడ్, లింగాల రాహుల్ గౌడ్, శ్రీశైలం యాదవ్, చిరంజీవి, తోట మహేశ్ యాదవ్ అధికారులు, నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

గృహలక్ష్మి దరఖాస్తుల పరిశీలన

కోటపల్లి, ఆగస్టు 21(మనం న్యూస్): గృహలక్ష్మి పథకం కింద సొంతింటి నిర్మాణం కోసం వచ్చిన దరఖాస్తులను మండల కేంద్రంలో సోమవారం నాడు మండల స్థాయి అధికారుల బృందం క్షేత్రస్థాయిలో పరిశీలన చేయడం జరిగింది. ఖాళీ స్థలం ఉన్నవారికి ఇంటి నిర్మాణం కోసం ప్రభుత్వం గృహలక్ష్మి పథకం కింద 3 లక్షల రూపాయలను ఆర్థిక సహాయం చేయనున్నది. మండల కేంద్రంలో గృహలక్ష్మి పతకం క్షేత్రస్థాయి పరిశీలకులుగా ఏపీఎం శివయ్య తదితరులు దరఖాస్తులను పరిశీలించారు.

ప్రజావాణిలో బాధితుల నుండి దరఖాస్తుల స్వీకరణ

సూర్యాపేట, ఆగస్టు 21, మనం ప్రతినిధి : ప్రజవాణిలో ప్రజల నుండి వచ్చిన ధరఖాస్తులను వెంటనే పరిష్కరం చూపేవిధంగా అధికారులను కలెక్టర్ ఎస్ వెంకట్రావ్ ఆదేశించారు. సోమవారం నూతన కలెక్టరేట్ కార్యాలయంలో గ్రివేన్స్‌డే సందర్భంగా ప్రజల నుండి వివిధ సమస్యలపై ధరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... సిఎం కేసిఆర్ చే నూతన కలెక్టరేట్, మెడికల్ కళాశాల, డిపిఓ కార్యాలయం, ఇంటిగ్రేటేడ్ మార్కెట్‌లను ప్రారంభించడం జరిగిందని, పేట జిల్లా దినాదినాభివృద్ధి చెందుతున్న తరుణంలో ప్రజలకు మరిన్ని మెరుగైన సేవలను అందించనున్నట్లు తెలిపారు. నూతన భవనంలో ఆయా శాఖలకు కేటాయించిన ఛాంబర్‌లలో వీలైనంత త్వరగా కార్యాలయానికి తమ శాఖలను మార్చాలని అధికారులను ఆదేశించారు. ఆర్జీలు ఎక్కువగా భూ సమస్యల పై బాధితులు అందించారని, పేర్కొన్నారు. ప్రజావాణి కార్యక్రమానికి 32 భూసమస్యలపై, వివిధ శాఖలకు సంబంధించి 6 ధరఖాస్తులు మొత్తం 38 వినతులు అందాయని, వీటికి వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధనపు కలెక్టర్ లు సిహెచ్ ప్రియాంక, వెంకట్‌రెడ్డి, జడ్పీసిఈఓ సురేష్, పిడి కిరణ్, సిపిఓ వెంకటేశ్వర్లు, డిఎఈ రామారావు నాయక్, డిహెచ్‌ఓ శ్రీధర్‌గౌడ్, డీఈఓ ఆశోక్, డిడిఎంహెచ్‌ఓ హర్షవర్ధన్, సంక్షేమ అధికారులు అనసూర్య, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ గ్రివేన్స్‌డే

జిల్లా నూతన పోలీస్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో ఎస్పీ రాజేంద్ర ప్రసాద్ పిర్యాధు దారుల నుండి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... వచ్చిన పిర్యాదులను పరిశీలించి తక్షణమే చర్యలను తీసుకోవాలని అధికా రులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమం ద్వారా బాధితులకు భరోసా కల్పిస్తున్నామని, జిల్లా నలుమూలల నుండి ఎనిమిది పిర్యాధలు అందాయని తెలిపారు.

జిల్లా ఎస్పీకి శుభాకాంక్షలు తెలిపిన అదనపు ఎస్పీ, సిబ్బంది

ఆదివారం సిఎం కేసిఆర్ చేతుల మీదుగా నూతనంగా ప్రారంభించుకున్న జిల్లా పోలీస్ కార్యలయంలో జిల్లా ఎస్పీ రాజేంద్ర ప్రసాద్‌ను అధనపు ఎస్పీ నాగేశ్వర్రావు, సిబ్బంది కలిసి శుభకాంక్షలు తె పారు. దీంతో పాటుగా అధనపు ఎస్పీ చాంబర్‌లోకి ఎస్పీ స్వయంగా వెళ్లి ఎస్పీ నాగేశ్వర్రావుకు పుష్పగుచ్ఛం ఇచ్చి శుభకాంక్షలు తెలిపారు. దీనిలో భాగంగా డీఎస్పీలు నాగభూషణం, రవి, ఇన్స్‌పెక్టర్‌లు రాజేష్, మహేష్, సిఐలు రాజశేఖర్, అశోక్‌రెడ్డి, మురారి, లింగారెడ్డి, రాఘవులు, రామకృష్ణ, రాము, నాగార్జున సాయిరాం, ఆశోక్, సురేష్, అన్వర్, రాజశేఖర్, మహేష్, పలువురు సిబ్బంది ఎస్పీ, ఎస్పీకి శుభకాంక్షలు తెలిపారు.

యూటీఎఫ్ సభ్యత్వ నమోదు

గరిడేపల్లి,ఆగస్టు21,మనంన్యూస్ః యూటీఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం యూటీఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మండల అధ్యక్షలు యలక రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో విజయవంతంగా కొనసాగింది. ఈ కార్యక్రమాన్ని యూటిఎఫ్ జిల్లా కార్యదర్శి రవీందర్‌రెడ్డి ప్రారంభించి మాట్లాడుతూ... సభ్యత్వ నమోదును మండలంలోని అన్ని పాఠశాలలో విజయవంతంగా నిర్వహించామని, విద్యా, ఉపాధ్యాయ రంగ సమస్యలపై నిరంతరం యూటీఎఫ్ పోరాటం చేస్తుందన్నారు. అదేవిధంగా ఉపాద్యాయుల బదిలీలు, ప్రమోషన్లలో ప్రభుత్వం చొరవ తీసుకోని వెంటనే వాటిని చేపట్టాలని, సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని ప్రవేశపెట్టాలని, పీఆర్సీ కమిటీని వెంటనే నియమించి మత్యంతర బతిని ప్రకటించాలని, పాఠశాలలో పారిశుద్ధ్య కార్మికులను నియమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ సభ్యులు కోటేశ్వర్‌రావు, వెంకట్‌రెడ్డి, మనమధరెడ్డి, నర్సయ్య, లక్ష్మీనారాయణ, శ్రీనివాస్,శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలి

- సీనియర్ సివిల్ జడ్జి శ్యామ్‌కుమార్

హుజూర్‌నగర్, ఆగస్టు 21,మనం న్యూస్ ః సెప్టెంబర్ 9న జరగనున్న జాతీయ మెగా లోక్ ఆదాలత్‌లో ఎక్కువ కేసులు రాజీ అయ్యే విధంగా న్యాయవాదులు, పోలీసులు కృషి చేయాలని సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యామ్‌కుమార్ అన్నారు. సోమవారం పట్టణంలోని న్యాయస్థానంలో న్యాయవాదులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ..... కేసుల పెండింగ్‌ల భారాన్ని తగ్గించడానికి నిర్వహించనున్న జాతీయ మెగా లోక్ ఆదాలత్‌ను నిర్వహిస్తున్నట్లు ఈ లోక్ ఆదాలత్‌లలో ఎక్కువ కేసులు పరిష్కరించి రాజీ అయ్యేలా చూడాలన్నారు. ఇసుక, పీడీఎస్ బియ్యం రవాణ చేస్తున్న వాహానాలు, డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడ్డ వాహానాలను కూడా ఈ లోక్ ఆదాలత్‌ల ద్వారా పరిష్కరించుకోవడానికి ఆవకాశం కల్పించాలని న్యాయవాదులు కోరగా ఈ విషయమై జిల్లా ప్రధాన న్యాయమూర్తి దృష్టికి తీసుకెళ్ళి వారి సూచనల మేరకు పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు కాల్వ శ్రీనివాస్‌రావు, కుక్కడపు బాలకృష్ణ, చల్లా కృష్ణయ్య, రవీకుమార్, యాదగిరి, అంజయ్య, రమణారెడ్డి, సురేష్‌నాయక్, వెంకటేష్ నాయక్, జక్కుల వీరయ్య, నవీన్, సైదాహుస్సేన్, వీరయ్య, నర్సింహరావు, ప్రదీప్తి, విజికే మూర్తి, చంద్రయ్య, వెంకటేష్, నాగార్జున, సురేష్, నగేష్‌రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

యువత స్వయం ఉపాధి అవకాశాలు పెంపొందించుకోవాలి

- మున్సిపల్ వైస్ చైర్మన్ చల్లా శ్రీలతరెడ్డి

నేరేడుచర్ల, ఆగస్టు 21, మనం న్యూస్ః నేరేడుచర్ల పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన సితారా ఫ్రెండ్స్ కేఫ్ టీ సెంటర్‌ను సోమవారం నేరేడుచర్ల పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మున్సిపల్ వైస్ చైర్మన్ చల్లా శ్రీలతరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... యువత స్వయం ఉపాధి అవకాశాలు పెంపొందించుకుని ఒకరిపై ఆధారపడకుండా నలుగురికి ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా ఉండాలన్నారు. కేఫ్ సెంటర్ ద్వారా ప్రజల మన్ననలు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అభివృది కమిటీ చైర్మన్ గుర్రం మార్కండేయ, సితారా కేఫ్ టీ సెంటర్ యాజమాన్యం వన్నెం ఉపేందర్, నల్లంగి ఉదయ్, మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు పిల్లల మర్రి పుల్లారావు, రూపాని ఉదయ్, చిన్నపల్లి శ్రీను, రవి, అనిల్, యోగా గురుజి తమ్మర నర్సింహారెడ్డి, ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర నాయకులు ధరావత్ నవీన్‌నాయక్, అర్చకులు ముడుంబై దామోదర చార్యులు పాల్గొన్నారు.

టపాసులు పేల్చి సంబురాలు చేసుకున్న బిఆర్ఎస్ శ్రేణులు



తిరుమలగిరి ఆగ స్టు 21 మనం న్యూస్ః రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో తుం గతుర్తి నియోజకవర్గం నుండి ప్రస్తుత ఎమ్మెల్యే గాదరి కిషోర్ కూమార్ మూడవ సారి కూడా ఇక్కడినుండే పోటీ చేసేందుకు బిఆర్ఎస్ అధినేత పేరును సోమవారం ప్రకటించడంతో ఆ పార్టీ శ్రేణులు తెలంగాణ చౌరస్తాలో బాణాసంచ కాల్చి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు దూపాటి రవీందర్, కందూకూరి బాబు, సందీప్, గోపాల దాసు, రమేష్, వీరేష్, నరేష్, రాజు, నవీన్, పరుషురామ్, సోమశేఖర్, సోమయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా ఆశీర్వాదంతో మళ్ళీ గెలుస్తా

- ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి
- 2023 అభ్యర్థుల జాబితాలో శానంపూడి సైదిరెడ్డి పేరు ఖరారు
- ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే సైదిరెడ్డి

హుజూర్‌నగర్, ఆగస్టు 21,మనంన్యూస్ః తెలంగాణ రాష్ట్రంలో జరగనున్న 2023 అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ తొలి విడత ఎమ్మెల్యేల అభ్యర్థుల జాబితాను ముఖ్యమంత్రి కేసీఆర్ సోమవారం హైదరాబాద్ తెలంగాణ ప్రగతి భవన్‌లో ప్రకటించారు. హుజూర్‌నగర్ ఎమ్మెల్యేగా మళ్ళీ శానంపూడి సైదిరెడ్డి పేరు ఖరారు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శానంపూడ సైదిరెడ్డి మీడియా విడుదల చేసిన ప్రకటనలో మాట్లాడుతూ.... హుజూర్‌నగర్ నియోజక వర్గంలో గతంలో ఎన్నడు జరగని విధంగా నేను ఎమ్మెల్యేగా గెలిచిన 4సంవత్సరాల పాలన కాలంలో రూ. 3500కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేసి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందుంచానన్నారు. ప్రజల ఆశీర్వాధం అభివృద్ధి వలనే హుజూర్‌నగర్ ఎమ్మెల్యేగా నన్ను సీఎం కేసీఆర్ ప్రకటించారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మళ్ళీ బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని సీఎం కేసీఆర్ నేతృత్వంలో దేశంలో ఎక్కడ లేని విధంగా అద్భుతమైన ప్రగతి, అభివృద్ధి సంక్షేమ పథకాలు కొనసాగుతాయన్నారు. చరిత్రలో ఎన్నడు లేని విధంగా 119అభ్యర్థులకు గాను 115మంది అభ్యర్థుల పేర్లను మొదటి జాబితాలో ప్రకటించిన ఘనత బీఆర్ఎస్ పార్టీకే దక్కుతుందన్నారు. హుజూర్‌నగర్ నియోజక వర్గం అభివృద్ధికి ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తానని వచ్చే ఎన్నికలలో

బీఆర్ఎస్ పార్టీని గెలిపించేందుకు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు సైనికులా పనిచేయాలని, ప్రజలు మళ్ళీ ఆశీర్వధించి గెలిపించాలని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి కోరారు.

బీఆర్ఎస్ శ్రేణుల సంబరాలు..... హుజూర్‌నగర్ ఎమ్మెల్యే అభ్యర్థిగా 2వ విడత జాబితాలో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి పేరు ప్రకటించడం పట్ల పట్టణ బీఆర్ ఎస్ శ్రేణులు సోమవారం స్థానిక హుజూర్‌నగ ర్ అడ్డరోడ్డు సెంటర్‌లో బాణ సంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ అమర్, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, ముఖ్యనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అభివృద్ధిలో పాలుపంచుకుంటున్న ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటా

సూర్యాపేట ఆగస్టు 21 మనం ప్రతినిధిః నా రాజకీయ జీవితంలో నాకు సహకరించిన ప్రతి ఒక్కరికి, అభివృద్ధిలో పాలు పంచుకుంటున్న ప్రతినేత, కార్యకర్తలకు రుణపడి ఉంటానని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సుమంగళి ఫంక్షన్ హాలులో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. సూర్యాపేట ఆశీర్వాదం కొరకు ముడవ సారి అభ్యర్థిగా ప్రకటించిన సిఎం కేసిఆర్, కేటిఆర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో కొనసాగుతున్న బిఆర్ఎస్ పార్టీ స్ఫూర్తిని ముందుకు తీసుకెళామని, కేసిఆర్ నమ్మకాన్ని నిలబెడతామని, ఉమ్మడి నల్లగొండ జిల్లా 12 స్థానాలలో రానున్న ఎన్నికల్లో ఎగిరేది గులాబీ జెండానే అని, నాతోపాటు 11 మంది శాసనసభ్యులను తిరిగి తమనే ఎన్నుకోవడంపై ప్రజల తరుపున కృతజ్ఞతలను తెలిపారు. రానున్న ఎన్నికల్లో సూర్యాపేట ప్రజలు ఆశీర్వదిస్తే నియోజకవర్గాన్ని నందనవనంగాతీర్చిదిద్దడానికి కంకణ బద్ధుడనై పని చేస్తానన్నారు. రాజకీయాల్లో టికెట్లు ఆశించడం తప్పుకాదని, టికెట్ రానివారు నిరాశపడవద్దని, వచ్చిన వారు తమ సహచర నేతలతో కలిసి పని చేసి పార్టీకి, నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. మిషన్ కాకతీయ నుండి మొదలై నీటి పారుదల రంగంలో తీసుకున్న అనేక కార్యక్రమాలు, రైతుబంధు, రైతు బీమా, 24 గంటల కరెంట్, కృష్ణ, గోదావరి జూలాలను తెచ్చి నల్లగొండ జిల్లాను సస్యశామలం అయిందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని అత్యధికంగా రైతాంగం లాభపడిందని, ఉమ్మడి జిల్లా రైతులే అన్నారని, రైతులంతా కేసిఆర్‌పట్ల విశ్వాసంగా ఉన్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో కరిగే మంచుకొండని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, జిల్లా గ్రంథాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, జడ్పటీసిలు జీడి బిక్షం, సంజీవ్‌నాయక్, ఎంపిపి రవీందర్‌రెడ్డి, రాపర్తి శ్రీనివాస్ గౌడ్, మారిపెద్ది శ్రీను తదితరులు పాల్గొన్నారు.

సిఎం కేసిఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేసిన బిఆర్ఎస్ శ్రేణులు

సిఎం కేసిఆర్ సోమవారం తెలంగాణ రాష్ట్రంలో 115 నియోజకవర్గాలలో బిఆర్ఎస్ పార్టీ నుండి పోటీ చేసే అభ్యర్థుల జాబితాను ప్రకటించిన సందర్భంగా సూర్యాపేట అసెంబ్లీ సెగ్మెంట్‌కు మరోసారి మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డికి అవకాశం కల్పించిన సంద ర్భంగా గులాబీ పార్టీ నాయకులు కార్యకర్తలు పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద ముఖ్యమంత్రి చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం

- ఎఫ్సీఐ కార్మికులకు ఈఎస్ఐ,పీఎఫ్ సౌకర్యం కల్పించాలి
- డాక్టర్ అంజి యాదవ్

కోదాడ, ఆగష్టు 21 మనం న్యూస్: కోదాడ పట్టణ పరిధిలోని ప్రజా సమస్యలే ప్రధాన ఎజెండాగా నిరంతరం ఉద్యమిస్తాం.35 వార్డులలో సరైన డ్రైనేజీ వ్యవస్థ లేక సక్రమంగా రోడ్డు లేక ప్రజలు ఎంతో ఇబ్బంది పడుతున్నారు అని డాక్టర్ అంజి యాదవ్ అన్నారు.సోమవారం మన ఊరుకు మన గడపకు మన అంజన్న కార్యక్రమంలో భాగంగా పట్టణ పరిధిలోని భవాని నగర్, గాంధీనగర్, బంజర కాలనీ,బాలాజీ నగర్, టీచర్స్ కాలనీ, సాలార్జంగ్ పేట, కోమరబండ, మాతా నగర్,నయా నగర్ లో పర్యటించిన డాక్టర్ అంజి యాదవ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వార్డులో ప్రతి గడపకు వెళ్లి వారి సమస్యలను తెలుసుకుంటూ పట్టణంలో సరైన డ్రైనేజీ వ్యవస్థ లేక సరైన రోడ్డు లేక వర్షాల సమయంలో నానా ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు వాపోతున్నారని అన్నారు. బాలాజీ నగర్ లో గల ఎఫ్సీఐ గోడౌన్ లలో పనిచేస్తున్న కార్మికులకు ఈఎస్ఐ,పీఎఫ్ సౌకర్యం కల్పించాలని అన్నారు.ప్రజలు వార్డులలో తమ కష్టాలను చెప్పుకుంటూ కన్నీరు మున్నీరు అవుతున్నారని కేవలం రాజకీయ నాయకులు ఎలక్షన్ సమయంలో మాత్రమే తమను కలుస్తారని తరువాత తమకు ఏ సమస్య

వచ్చినా పట్టించుకోరని సమస్య గురించి అడిగితే బెదిరిస్తున్నారని అన్నారు.మాకు కష్టాల్లో అండగా నిలబడే వాళ్ళని పార్టీతో సంబంధం లేకుండా ఓట్లేసి గెలిపించుకుంటామని అంటున్నారని అన్నారు.ఈ నియోజకవర్గంలో పాతతరం నాయకులకు కాలం చెల్లిందని నూతన తరం యువకుల నాయకత్వం ఎంతైనా అవసరం ఉందని చెప్పుకుంటున్నారని అంజి యాదవ్ అన్నారు..ఈ కార్యక్రమంలో రాజశేఖర్ నాయుడు దేశినేని,తోట కమలాకర్,వెంకటేష్ బాబు,నవీన్, కతిమాల వెంకన్న, మాలోవత్ బాలు,బండి గోపి,జగ్య, బాణావత్ రాజా, సాయి, సంతోష్ ,గోపి,చిన్న బుజ్జి,ప్రవంతి,బాలి లక్ష్మి,సు నీత,రమ ణి, నవీన్, అభినవ్,పవన్,నందు,చంటి తదితరులు పాల్గొన్నారు.

స్వీపర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు శీలం శ్రీను

మఠంపల్లి, ఆగస్టు 21, మనం న్యూస్ః రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో 40సంవత్సరాలుగా నామమాత్రపు వేతనాలతో పనిచేస్తున్న స్వీపర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించానలి సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు శీలం శ్రీను అన్నారు. మండల కేంద్రంలో సీఐటీయూ అనుబంధ స్వీపర్ల యూనియన్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో శీలం శ్రీను పాల్గొని మాట్లాడుతూ.... స్వీపర్లకు ప్రభుత్వ గ్రాంట్ నుండి వేతనాలు ఇవ్వాలని, వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ సయ్యద్ రన్‌మీయా, స్వీపర్ల సంఘం అధ్యక్షురాలు కుమారి, లాల్‌సాహెబ్, కోటి, భవాని, సాలమ్మ, యశోధ, మీరాబీ, విజయలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

పేద ప్రజలకు సేవ చేయడమే ఆరాధ్య ఫౌండేషన్ ధ్యేయం

జాజిరెడ్డిగూడెం, ఆగస్టు21(మనం న్యూస్)ః పేద ప్రజలకు సేవ చేయడమే ఆరాధ్య ఫౌండేషన్ ధ్యేయమని తెలంగాణ ఉద్యమకారులు, ఆరాధ్య ఫౌండేషన్ ఛైర్మన్ తాడోజు వాణిశ్రీకాంత్‌రాజ్ అన్నారు. సోమవారం జాజిరెడ్డిగూడెం మండలం అర్వపల్లిలో ఆరాధ్య ఫౌండేషన్ మండల కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా బైరబోయిన సైదులు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నర్సింగ వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు వజ్జె వీరయ్య, అంకిరెడ్డి శ్రీను, ప్రధాన కార్యదర్శిగా ఇటికాల చిరంజీవి, కార్యదర్శిగా నాగాచారి, సహాయ కార్యదర్శులుగా బండారి గిరిబాబు, శిగ రవికుమార్, కోశాధికారిగా మల్లేష్, సహాయ కార్యదర్శులుగా ఆంగోతు నర్సింహానాయక్, కార్యవర్గ సభ్యులుగా దాసరి రాజు, సైదులు, కృష్ణమూర్తి, ఉదయ్, కాశీమ్, శ్రీను, నవీన్, లక్ష్మన్, కొమ్ము విజయ్, దాసరి రవీందర్, ఆకారపు శ్రీను, శిగ శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి బీఆర్ఎస్ అభ్యర్థిగా ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్‌ను ప్రకటించడం పట్ల హర్షం

జాజిరెడ్డిగూడెం, ఆగస్టు21(మనం న్యూస్)ః తుంగతుర్తి బీఆర్ఎస్ అభ్యర్థిగా ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్‌ను ప్రకటించడంతో మండల కేంద్రంలో జాజిరెడ్డిగూడెంలోని బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బాణాసంచా కాల్చుతున్న రంగులు పూసుకొని సంబురాలు చేసుకున్నారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గుండగాని సోమేష్ గౌడ్, జడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్, ఎంపీపీ మన్నె రేణుకల క్ష్మినర్సయ్యయాదవ్, సర్పంచ్ బైరబోయిన సునితరామలింగయ్య, ఎంపీటీసీ కనుకు పద్మశ్రీనివాస్, పి. యుగేందర్, ప్రభాకర్, వెంకటయ్య, సురేష్ , బీఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడి

సిరిసిల్ల అర్బన్, ఆగస్టు 21, (మనం న్యూస్): విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ భారత విద్యార్థి ఫెడరేషన్ రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థులతో జిల్లా కలెక్టరేట్ ముట్టడి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఉపాధ్యక్షుడు శనిగరపు రజనీకాంత్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు శనిగారపు రజనీకాంత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విద్యారంగాన్ని నిర్వీర్యం చేసే కుట్ర పన్నుతోందని రెండో సారి అధికారంలోకి వచ్చిన బిఆర్ఎస్ ప్రభుత్వం కనీసం విద్యాశాఖ మంత్రి ఏ ఒక్కరోజు కూడా రాష్ట్రంలో ఉన్న విద్యారంగ సమస్యలపై సమీక్ష చేయకపోవడం సిగ్గుచేటని మండిపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా సమస్యల వలయంలో విద్య రంగం ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మీద ఉన్న శ్రద్ధ విద్యా రంగం మీద లేదన్నారు. బంగారు తెలంగాణ అంటే మద్యం షాపులు పెంచడం కాదు అందరికీ సమానమైన విద్య ఉపాధి అవకాశాలు విజ్ఞాన తెలంగాణ కావాలన్నారు. పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ బకాయిలు 5177 కోట్ల రూపాయలను తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాలని, అదేవిధంగా ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాని, మన ఊరు మనబడి కార్యక్రమాన్ని ప్రతి ప్రభుత్వ పాఠశాలకు అమలు చేస్తూ అధిక బడ్జెట్ కేటాయించి ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించాలని డిమాండ్ చేశారు. జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్ మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ సమరభేరి జీపు జాతకు విద్యార్థుల అనేక సమస్యలు చెప్పుకున్నారన్నారు. ఏ మండలం,విద్యాసంస్థలకు వెళ్లిన సమస్యలే స్వాగతం పలుకుతున్నాయని అగ్రహారం డిగ్రీ కళాశాలను షిఫ్ట్ చేయెద్దు అంటూ పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ కేజీటు పీజీ ఉచిత విద్య అందించాలని సమస్యలు విన్నవించినట్లు తెలిపారు. సమస్యలన్నీ పరిష్కరించకపోతే తీవ్ర ఉద్యమాలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు మందా అనిల్ కుమార్, ఉపాధ్యక్షుడు కుర్ర రాకేష్, జాలపల్లి మనోజ్, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు వేణు, సాయి,ఆదిత్య, అభిషేక్, నవీన్, రాకేష్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

సతీష్ హత్య ఘటనలో నిందితులను త్వరలో పట్టుకుంటాం

- ఇంచార్జి డిఎస్పి వెంకటస్వామి

మెట్ పల్లి, ఆగస్టు 21, (మనం న్యూస్): ఆదివారం రాత్రి కన్నం సతీష్ అనే యువకున్ని దారుణంగా కొట్టి చంపిన నేరస్తులను త్వరలో అరెస్టు చేస్తామని ఇంచార్జి డిఎస్పి వెంకటస్వా మి తెలిపారు. సోమవారం పట్ట ణంలోని సీఐ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల స మావేశంలో ఆయన మాట్లాడుతూ గత ఆదివారం రాత్రి 11 గంటల 20 నిమిషాలకు కన్నం సతీష్ అతని ఫ్రెండ్ అయినా నిఖిల్ ఇద్దరు ఒ క షాపు వద్ద ఉండగా పట్టణానికి చెందిన జక్కం రాజేష్ అతని ఫ్రెం డు నవీన్ ఇద్దరు కలిసి కన్నం సతీష్ ను మాట్లాడేది ఉన్నది అంటూ పక్కనే ఉన్న నిర్మానుష్య ప్రదేశానికి తీసుకొని వెళ్లినట్లు ఆ యన తెలి పారు అనంతరం ఇద్దరూ కన్నం సతీష్ పై కర్రలతో దా డి చేసినట్లు తెలిపారు. అరుపులు విన్న సతీష్ స్నేహితుడు నిఖిల్ అక్కడికి చేరుకు నేసరికి అతనిపై కూడా దాడి చేసి నిందితులు మోటార్ సైకిల్ పై ప రారయ్యారన్నారు. వెంటనే నిఖిల్ సతీష్ ను ఆసుపత్రికి తీసుకెళ్లగా డాక్టర్లు అతను చనిపోయినట్లుగా నిర్ధారించి చెప్పడంతో సతీష్ చనిపో యాడని నిఖిల్ సతీష్ తండ్రి రాజయ్య కు ఫోన్ చేసి తెలపగా హుటా హుటిన రాజయ్య ఆసుపత్రికి చేరుకొని చనిపోయిన తన కుమారుని చూసి తన కుమారుని పై దాడి చేసిన వారిని అరెస్టు చేసి కఠినంగా అరెస్టు చేయాలని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు ఆయ న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

రామగుండం కాంగ్రెస్ టికెట్ నాకే ఇవ్వాలి

- న్యాయవాది ఎంచర్ల మహేష్ యాదవ్

గోదావరిఖని, ఆగస్టు 21, (మనం న్యూస్): కాంగ్రెస్ పార్టీ టికెట్ తనకే ఇవ్వాలని న్యాయవాది ఎంచర్ల మహేష్ యాదవ్ సోమవారం గాంధీ భవన్ లో దరఖాస్తు సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోదావరిఖనిలో పుట్టి,పెరిగి ఇక్కడే చదువుకున్నానని, ఇక్కడ ప్రజలతో తమకు మంచి అనుబంధం ఉందని అన్నారు. అలాగే ఎన్ఎస్ యుఐ కార్పొరేషన్ అధ్యక్షులు గా, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా కాంగ్రెస్ పార్టీలో సేవలు అందించానని తెలిపారు.ఒక ఉద్యమకారుడుగా తెలంగాణ ఉద్యమ సమయంలో తాను రాష్ట్ర సాధనకై పోరాటాలు చేసినానన్నా రు. రామగుండం నియోజకవర్గంలో యాదవుల ఓట్లు అధికంగా ఉన్నాయని, తమ సామాజిక వర్గానికి చెందిన ప్రజలు తమను ఆశీర్వదిస్తారనే నమ్మకం ఉన్నదని అన్నారు. అలాగే విద్యార్థి నాయకుడిగా ఉన్న సమయంలో విద్యార్థుల సమస్యలపై ఎన్నో పోరాటాలు చేసి వారి సమస్యలు పరిష్కరించానని తెలిపారు. రామగుండం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ టికెట్ తమకే కేటాయిస్తే తను గెలిచే అవకాశాలు ఎక్కువ ఉన్నాయని ధీమా వ్యక్తం చేశారు.

లక్కీ డ్రా ద్వారా 27 వైన్ షాపుల కేటాయింపు

- కలెక్టర్ హేమంత్ సహదేవరావు

కొమురంభీం ఆసిఫాబాద్, ఆగస్టు 21, (మనం న్యూస్): జిల్లాలో లక్కీ డ్రా ద్వారా 27 వైన్ షాపులను కేటాయించినట్లు కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో ఉమ్మడి జిల్లా డిప్యూటీ కమిషనర్ నరసింహారెడ్డితో కలిసి దరఖాస్తుదారుల సమక్షంలో వైన్ షాపుల కేటాయింపు కొరకు లక్కీ డ్రా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 32 వైన్ షాపులకు గాను 27 వైన్ షాపులను కేటాయించడం జరిగిందని, కేటాయింపు ప్రక్రియ లక్కీ డ్రా పద్ధతిన పూర్తి పారదర్శకంగా నిర్వహించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ డిఎస్పి శ్రీనివాస్, ఆబ్కారి శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

- అదనపు కలెక్టర్ శ్యాంప్రసాద్‌లాల్

పెద్దపల్లి, ఆగష్టు 21, (మనం ప్రతినిధి): ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ శ్యాంప్రసాద్‌లాల్ అన్నారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ ప్రజల నుండి ఆర్జీలను స్వీకరించారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తులకు అధిక ప్రాధాన్యతనిచ్చి ప్రజలు ఇచ్చిన ఆర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి సమస్యలను సకాలంలో పరిష్కరించాలని అదనపు కలెక్టర్ శ్యాంప్రసాద్‌లాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

పోగాకు నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు

- విద్యార్థులకు పోగాకు వలన కలిగే నష్టాలపై అవగాహన
- జిల్లాలో మైనర్లు పోగాకు వాడకం జరగకుండా చర్యలు
- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అరుణశ్రీ

పెద్దపల్లి,ఆగష్టు21(మనంప్రతినిధి)జిల్లాలో పోగాకు నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె. అరుణశ్రీ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో పోగాకు నియంత్రణ కోసం చేపట్టిన చర్యలపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. అనంతరం అదనపు కలెక్టర్ అరుణశ్రీ మాట్లాడుతూ పోగాకు నియంత్రణ కోసం తీసుకున్న చర్యలపై శాఖల వారిగా నివేదికలు తయారు చేసి సమర్పించాలని అదనపు కలెక్టర్ అన్నారు. మైనర్లు, పిల్లలు పోగాకు బారిన పడకుండా జాగ్రత వహించాలని, చట్ట ప్రకారం మైనర్లకు విక్రయించడం నేరమని, దానిని జిల్లాలో పకడ్బందీగా అమలు జరిగేలాగా చర్యలు తీసుకోవాలని, మన ఇంట్లో పిల్లలు సమీపంలో ఉన్నప్పుడు సిగరేట్, బీడీ పోగాకుకు సంబంధించినవి స్వీకరించకుండా పెద్దలకు సైతం అవగాహన కల్పించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అన్నారు. స్కూల్‌కు దగ్గర ఉన్న కిరాణ, ఫాన్ షాపులను తనిఖీ చేయాలని, అక్కడ సిగరేట్, పోగాకు విక్రయించకుండా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. జిల్లా వ్యాప్తంగా 18ఏళ్ల కంటే తక్కువ వయసు గలవారికి సిగరేట్లు విక్రయించడానికి వీలు లేదని, జిల్లాలో ఉన్న పాన్ డబ్బాలలో అకస్మిక తనిఖీలు నిర్వహించాలని అదనపు కలెక్టర్ సూచించారు. జిల్లాలో ఉన్న విద్యాసంస్థల్లో విద్యార్థుల అలవాట్లను పరిశీలించాలని, పోగాకు వాడకం వలన వచ్చే నష్టాలను వివరించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ప్రతి వారం రెండు విద్యాసంస్థల్లో పోగాకు వలన కలిగే నష్టాలపై ప్రచారం చేస్తూ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అదనపు కలెక్టర్ డిఈఓను ఆదేశించారు. పోగాకు ఉత్పత్తుల చట్టం 2003సెక్షన్ 4ప్రకారం బహిరంగ ప్రదేశాలలో, కార్యాలయాలలో పోగాకు త్రాగడం నేరమని, సెక్షన్ 5 ప్రకారం పోగాకు ఉత్పత్తుల ప్రకటనలు నిషేదించాలని, కిరాణ షాపుల వద్ద ఎక్కడా సిగరేట్ ప్యాకెట్ల ప్రచారం నిర్వహించరాదని, సెక్షన్ 6ప్రకారం 18ఏళ్లు కంటే చిన్న పిల్లలకు అమ్మడం నేరమని స్కూలు కాలేజీల ఆవరణ నుంచి 100గజాల వరకు ఉత్పత్తులను అమ్మరాదని, ఈ చట్టాలు పకడ్బందీగా అమల య్యే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈసమావేశంలో వైద్యారోగ్య అధికారి డా.ప్రమోద్‌కుమార్, జిల్లా విద్యాశాఖ అధికారి మాధవి, జిల్లా నోడల్ అధికారి, ఫుడ్ సేఫీ అధికారి డా.మధుకర్‌రెడ్డి, డిఈఎంఓ వెంకటేశ్వర్లు, డ్రగ్ ఇన్స్పెక్టర్ కార్తిక్‌రెడ్డి, ఎస్‌టిఓ గోవర్ధన్, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి రాజగోపాల్, మంథని ఎండిఓ రమేష్, సుల్తానాబాద్ ఎండిఓ శశికల, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పి.సుదర్శన్, కమ ర్షియల్ ట్యాక్స్, కార్మికశాఖ, సంబంధితశాఖ అధికారులు, పాల్గొన్నారు.

ఐదు కోట్ల రూపాయలతో మున్సిపల్ రహదారుల అభివృద్ధి

- సీఎం, కేటీఆర్, దాసరి చిత్రపటాలకు క్షీరాభిషేకం

సుల్తానాబాద్, ఆగస్టు 21, మనం న్యూస్ : అభివృద్ధి లక్ష్యంగా తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు పాలన కొనసాగుతోందని సుల్తానాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ ముత్యం సునీతరమేష్‌గౌడ్ అన్నారు. సోమవారం సుల్తానాబాద్ పట్టణ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం ఎదుట ముఖ్యమంత్రి కేసీఆర్ మంత్రి కేటీఆర్ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సుల్తానాబాద్ నూతన మున్సిపల్ గా ఏర్పడిన అనంతరం పెద్దపల్లి శాసనసభ్యులు దాసరి మనోహర్ రెడ్డి ప్రత్యేక చొరవతో గతంలో ఐదు కోట్ల రూపాయలు నిధులను మంజూరు చేసి పట్టణంలో అన్ని రహదారులను సిసి రోడ్డుగా మార్చారని రెండు కోట్ల రూపాయలతో కాల్వశ్రీరాంపూర్ రహదారి అభివృద్ధితో పాటు పూసల రోడ్డును అభివృద్ధి పరుస్తున్నామని అలాగే మరో ఐదు కోట్ల రూపాయలతో పట్టణంలో మిగిలి ఉన్న రోడ్లతో పాటు ముఖ్య కూడలిలు సైడ్ డ్రైనేజీ నిర్మాణాలు చేపట్టి మున్సిపల్‌ను అందంగా తీర్చి దిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. స్థానిక పాలకతో కలిసి అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తూ రానున్న రోజుల్లో మున్సిపల్‌ను పూర్తిస్థాయిలో అభివృద్ధి పరిచి ఆదర్శంగా నిలుస్తామని తెలిపారు. నిధులు మంజూరి కి కృషి చేసిన ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పారుపల్లి గుణపతి,బుర్ర శ్రీనివాస్‌గౌడ్,తిప్పారపు దయాకర్, సుర శ్యామ్,సాజిత్,పోచారం ఈలేరావు,ముత్యాలు,మియాపురం శ్రీనివాస్, రవి, ఓదేలు లతో పాటు పలువురు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో భారీగా చేరికలు

- కాంగ్రెస్‌లోకి రండీ.. ఆత్మాభిమానంతో బ్రతకండి
- మాజీ ఎమ్మెల్యే విజయరమణారావు

పెద్దపల్లి, ఆగష్టు 21, (మనం ప్రతినిధి): ఆత్మాభిమానం చంపుకొని బీఆర్ఎస్‌లో కొనసాగకండీ..కాంగ్రెస్‌పార్టీలోకి రండీ ఆత్మాభిమానంతో బతకండీ అని మాజీ ఎమ్మెల్యే, టీపీసీసీ ఉపాధ్యక్షులు చింతకుంట విజయరమణారావు పిలుపు నిచ్చారు. సోమవారం ఆయన నివాసంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు కాంగ్రెస్‌పార్టీలో చేరారు. వారిని పార్టీ కుండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పెద్దపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్‌పార్టీ జెండా ఎగరేయడం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. రాగినేడు, వడ్కాపూర్ గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ నాగపూరి తిరుపతి, లీలావతి, మాజీ వార్డు సభ్యులు బత్తిని తిరుపతి, మామిడిపెల్లి పోచం, విశ్వబ్రాహ్మణ పెద్దపల్లి మండలాధ్యక్షుడు వేల్పూరి సత్యనారాయణ, బత్తిని రాజు, బీజేపీ గ్రామ యూత్ అధ్యక్షుల రంగు సంపత్, వడ్కాపూర్ గ్రామానికి చెందిన వార్డు సభ్యులు కాల్వల ఆంజనేయులు, కన్నం మదునయ్య, మంకాళి నర్సయ్య, ఇంజపూరి అంజయ్య, వివిధ పార్టీలకు చెందిన నాయకులు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగాని సారయ్యగౌడ్, ఎంపీటీసీ పుప్పాల నిర్మల శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ తోడెటి స్వప్న తిరుపతి, గుమ్మడి విజయ్, బలమూరి దేవేందర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్

పెద్దపల్లి, ఆగష్టు 21. (మనం ప్రతినిధి): స్థానిక బందంపల్లిలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు అందించిన పాఠ్య పుస్తకాలు, వర్క్ పుస్తకాలలోని పాఠ్య అంశాలను, విషయ పరిజ్ఞానంను విద్యార్థులతో చర్చించి, వారికున్న విషయ పరిజ్ఞానం పరిశీలించి సంతోషం వ్యక్తం చేశారు. ప్రాథమిక పాఠశాల వివరాలను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలును జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల హాజరు శాతం పరిశీలిస్తూ, తల్లిదండ్రులతో తరుచూ సమావేశమవుతూ విద్యార్థుల విద్యా ప్రమాణాలపై వివరించాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం అదే ప్రాంగణంలో ఉన్న అంగన్వాడీ సెంటర్‌ను పరిశీలించారు. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రాంగణంను పరిశీలించిన జిల్లా కలెక్టర్ కంపౌండ్ వాల్, కిచెన్ షెడ్, పోరింగ్ మరమ్మత్తులు, టాయిలెట్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్దం చేయాలని పంచాయతీరాజ్ శాఖ ఈఈను కలెక్టర్ సూచించారు. ఈకార్యక్రమంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సరళ, తదితరులు పాల్గొన్నారు.

మంథని ఎమ్మెల్యేగా పుట్ట మధును అధిక మెజార్టీతో గెలిపిస్తాం

- పుట్ట మధుకు ఎమ్మెల్యే టికెట్ ప్రకటించిన సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు
- ముత్తారంలో సంబురాల్లో ఎంపిపి జక్కుల ముత్తయ్య

ముత్తారం, ఆగస్టు 21, మనం న్యూస్ : మంథని అసెంబ్లీ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పుట్ట మధుకర్ పేరు అధికారికంగా సీఎం కేసీఆర్ ప్రకటన చేయడంతో మండల కేంద్రంలోని అడవి కాల్వశ్రీరాంపూర్ చౌరస్తాలో సోమవారం పార్టీ శ్రేణులు టాపకాయలు కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపిపి జక్కుల ముత్తయ్య మాట్లాడుతూ పుట్ట మధు మీద నమ్మకంతో సీఎం కేసీఆర్ టికెట్ ప్రకటించారని ముత్తారం మండల ప్రజలతో పాటు మంథని నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదంతో ఈ ఎన్నికల్లో పుట్ట మధును అధిక మెజార్జీతో గెలిపించి సీఎంకు బహుమతిగా అందిస్తామని ఎంపీపీ అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి చెలకల స్వర్ణలత అశోక్‌యాదవ్,సింగిల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి,బిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు రాగుల సతీష్, ఎంపిటిసి ఫక్షరం మండల అధ్యక్షుడు అల్లం తిరుపతి, ఎంపిటిసి బియ్యాని శ్యామల సదానందం,సర్పంచులు పులిపాక నాగేష్, నెత్తిట్ల మహేందర్,యాదవ్,గాదం స్రవంతి శ్రీనివాస్, ఏఎంసీ డైరెక్టర్లు పప్పు చంద్రమౌళి,పిఎసిఎస్ డైరెక్టర్లు కొంకటి మల్లయ్య, బిఆర్ఎస్ నాయకులు చల్ల సమ్మయ్య, రవీందర్‌చారి, పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసిన నల్ల మనోహర్‌రెడ్డి

పెద్దపల్లి, ఆగష్టు 21, (మనం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సోమవారం ప్రవేశపెట్టిన టికెట్ల జాబితా వ్యవహారంలో భాగంగా గత 15ఏళ్లుగా బీఆర్ఎస్ పార్టీలో ఉంటూ ప్రజా సేవా చేస్తూ పార్టీకి చెప్పిన కార్యక్రమాలు చేస్తూ నిత్యం ప్రజల లో మమేకంగా ఉంటూ ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా పనిచేస్తున్న యువ న్యాయకత్వానికి అవకాశం ఇవ్వకుండా 70ఏళ్ల వ్యక్తికి అ వకాశం ఇచ్చి గత 3పర్యాయాలుగా ఓపికతో పార్టీ గెలుపు కోర కు ఆకర్నిషలు కృషి చేసిన నాకు రాజకీయాలలో ఉత్సహం ఉన్న అవకాశం ఇవ్వకుండా యువకులకు అనగదొక్కుతున్న ప్రయ త్నానికి చింతించి సోమవారం బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చే స్తున్నానని తెలిపారు. పెద్దపల్లి నియోజకవర్గ ప్రజలకు నేను ఈ ఎన్నికలలో నూటికి నూరు శాతం బరిలో ఉంటున్నానని అభి మానులు, కర్యాకర్తలు ఎవరూ అధైర్యపడవద్దని నల్ల మనోహ ర్‌రెడ్డి తెలిపారు.

బిఆర్ఎస్‌లో చేరిన యువకులు

శంకరపట్నం, ఆగస్టు 21, (మనం న్యూస్): శంకరపట్నం మండలంలోని కేశవపట్నం ,ముత్తారం,ధర్మారం గ్రామాలకు చెందిన యువకులు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ సమక్షంలో సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బాలకిషన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రామకృష్ణా రావు వారికి గులాబి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు లింగంపల్లి శ్రీనివాస్ రెడ్డి, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గంట మహిపాల్, హుజురాబాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చౌడమల్ల వీరస్వామి, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు ఉమ్మెత్తల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

గ్రీవెన్స్ దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్

మహబూబాబాద్, ఆగష్టు.21(మనం ప్రతినిధి): జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ లో జిల్లా అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్ ప్రజల నుండి ధరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ గ్రీవెన్స్ లో వచ్చిన దరఖాస్తులను త్వరగా పరిష్కారం చేసి ప్రజల సమస్యలను పరిష్కరించాలని అధికారులతో అన్నారు. బయ్యారం మండలంలోని మిర్యాలపెంట బోటితండా కు చెందిన బానోత్ రాందాస్ తన కుమారునికి 5వ తరగతి గురుకుల సొసైటీ నందు బ్యాక్ లాగ్ సీటు ఇప్పించాలని కోరారు. డోర్నకల్ మండలం మండలం గొల్ల చర్ల గ్రామ శివారు సర్వేనెంబర్ 352/బి కబరస్తాన్ కు చెందిన ఒక ఎకరం భూమిని భూమిని గుర్తు తెలియని వ్యక్తులు ఆక్రమించుకుంటున్నారని విచారించి తగు న్యాయం చేయగలరని కోరారు.పట్టణానికి చెందిన సర్వేనెంబర్ 253 లో గల 6.29 గుంటల భూమి తమ తాత ముత్తాతల, తల్లితండ్రులకు ఇనాం క్రింద ఇచ్చిన భూమి అని మేమె ఖాస్తు చేసున్నందున వారసులుగా తమ పేరుపై పట్టా చేసి ఇవ్వగలరని కోరారు.కేసముద్రం మండలం అర్పణ పల్లి నుండి రాజంపల్లి గల మెటల్ రోడ్డు పై గల భూమిని ఆక్రమించి బిల్డింగ్ లు నిర్మించుకునున్నారని ప్రభుత్వ భూమిని కాపాడి పర్మిషన్ లేకుండా బిల్డింగ్ లు కట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని మహబూబాబాద్ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జి. శ్రావణ్ కోరారు.కేసముద్రం మండలం గాంధీ నగర్ కు చెందిన బానోత్ మోహన్ తన భూమిని సర్వే చేసి పోడు హక్కు పత్రం ఇప్పించగలరని కోరారు.అధికారులు, మండలాలలో తహసీల్దార్ లు రూల్ ప్రకారం పరిష్కారం చేసే దరఖాస్తులను పెండింగ్ లో లేకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.సోమవారంనాడు నిర్వహించిన గ్రీవెన్స్ లో 88 దరఖాస్తులను వివిధ శాఖల అధికారులకు సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.ఈ గ్రీవెన్స్ లో జెడ్పీ సీ.ఈ.ఓ రమాదేవి, డిఆర్డీఏ పి.డి సన్యాసయ్య జిల్లా అధికారులు,

మండల అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

మరోసారి ఆశీర్వదించండి

- వరసగా 8వ సారి బరిలోకి మంత్రి ఎర్రబెల్లి
- పాలకుర్తి నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేశా...!
- ప్రజల రుణం తీర్చుకుంటానని వెల్లడి

తొర్రూర్, ఆగస్టు 21 (మనం న్యూస్): తనకు ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం కల్పించిన సీఎం కెసిఆర్ కి, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కి కృతజ్ఞతలు...! ధన్యవాదాలు అని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పేర్కొన్నారు. ఆయన మరోసారి పోటీ చేస్తుండడంతో నియోజకవర్గంలో సంబరాలు అంబరాన్నంటాయి. వరసగా 8వ సారి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు బరిలోకి దిగనున్నారు. ఓటమి ఎరుగని నేతగా ఉన్న ఆయన ఎమ్మెల్యేగా ఏడు సార్లు గెలుపొందారు. గతంలో ఒకసారి వరంగల్ ఎంపీ గా గెలిచారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పాలకుర్తి నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేశానని, రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలిపానని, ఇంకో అవకాశం ఇస్తే, మీ సేవకుడి లా పని చేసి ప్రజల రుణం తీర్చుకుంటానని అన్నారు. పాలకుర్తి ప్రజలు మంచివారిని, తమకు మంచి చేసే వారిని ఎల్లప్పుడూ గుర్తు పెట్టుకుని గుండెల్లో నిలుపుకుంటారని అన్నారు. తనకు ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం కల్పించిన సీఎం కెసిఆర్ కి, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కి కృతజ్ఞతలు...! ధన్యవాదాలు!! తెలిపారు. ఇదిలా ఉండగా పాలకుర్తి నియోజకవర్గంలో సంబురాలు అంబరాన్ని అంటాయి. హైదరాబాద్‌లో నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, పార్టీ నేతలు పలువురు మంత్రిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

గ్రామ కమిటీలతోనే పార్టీ బలోపేతం

- కాంగ్రెస్ మండలాధ్యక్షుడు జక్కుల రామిరెడ్డి

తొర్రూర్, ఆగస్టు 21 (మనం న్యూస్): గ్రామ కమిటీల తోనే పార్టీ బలోపేతం అవుతుందని తొర్రూరు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జక్కుల రామిరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని చింతల పెళ్లి, వెంకటాపురం గోపాలగిరి మాటేడు గ్రామంలో మండల అధ్యక్షుడు జక్కుల రామిరెడ్డి ఆధ్వర్యంలో గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వెంకటాపురం గ్రామ పార్టీ అధ్యక్షుడిగా మొగుళ్ళ లింగన్న గౌడ్, కార్యదర్శి గుండాల వెంకన, గోపాల గిరి గ్రామ పార్టీ అధ్యక్షుడిగా చింత కుంట్ల లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి ధర్మారపు యాకయ్య, మాటేడు గ్రామ పార్టీ అధ్యక్షుడిగా నల్ల మాస మహేష్, ప్రధాన కార్యదర్శి పళ్ళ నరసింహారెడ్డి ఈ సందర్భంగా జక్కుల రామిరెడ్డి మాట్లాడుతూ గ్రామంలో నూతన కమిటీలు పార్టీని బలోపేతం చేస్తూ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. కార్యకర్తలు రాబోయే ఎన్నికల్లో సైనికుల్లా పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ కోఆర్డినేటర్లు చిత్తలూరు శ్రీనివాస్ గౌడ్, మేకల కుమార్ చెవిటి సధాకర్ ,కాందాడి అచ్చిరెడ్డి,సుంచు సంతోష్,మహేందర్,జాటోత్ రవి నాయ దేవరకొండ శ్రీనివాస రాయి పెళ్లి రాజు బొలగాని స్వర్ణ తదితరులు పాల్గొన్నారు

ఇల్లందు బిఆర్ఎస్ అభ్యర్థి హరిప్రియ నాయక్‌ను ప్రకటించడం పట్ల సంబరాలు

గార్ల, ఆగష్టు 21(మనం న్యూస్): ఇల్లందు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా బానోత్ హరిప్రియా హరిసింగ్ నాయక్ పేరు ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రకటించడంతో గార్ల మండల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గంగావత్ లక్ష్మణ్ నాయక్ ఆధ్వర్యంలో సోమవారంనాడు స్థానిక నెహ్రూ సెంటర్ లో బిఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున బాణా సంచా పేల్చి హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ రెండవసారి ఇల్లందు నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ప్రస్తుత ఎమ్మెల్యే హరిప్రియా హరిసింగ్ నాయక్ ను రాష్ట్రంలోనే అత్యధిక మెజారిటీతో గెలిపించి ముఖ్యమంత్రి కెసిఆర్ నమ్మకాన్ని నిలబెడతామని అన్నారు. ప్రతి కార్యకర్త హరిప్రియ గెలుపుకు అహర్నిశలు శ్రమించాలని గ్రామ గ్రామ నా ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెల్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి లింగాల ఉమేష్, మండల కోఆప్షన్ సభ్యులు ఎండి ఖదీర్ బాబా, గార్ల సర్పంచ్ అజ్మీర బన్సీలాల్, రైతుబంధు సమితి మండల అధ్యక్షులు పానుగంటి రాధాకృష్ణ,సర్పంచుల సంఘం అధ్యక్షులు భూక్య మోతిలాల్ శేరిపురం సర్పంచ్ ధరావత్ సక్రు నాయక్, మండల కమిటీ సభ్యులు ప్రజాప్రతినిధులు, మండల నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్ పాఠశాలలో అధిక ఫీజులను నియంత్రించాలి

తొర్రూరు, ఆగస్టు 21(మనం న్యూస్): పట్టణంలోని ప్రైవేట్ పాఠశాలలలో అధిక ఫీజులను నియంత్రించాలని తెలంగాణ దళిత నిరుపేద అభివృద్ధి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు బంధు వెంకన్న డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ పట్టణంలోని ప్రైవేట్ పాఠశాలలలో నిరు పేద విద్యార్థుల నుండి అధిక ఫీజులు వసూలు చేస్తూ... తల్లి తండ్రులను భయ భ్రాంతులకు గురి చేస్తూ.. విద్యార్థులకు చదువును దూరం చేస్తున్నారని, ప్రభుత్వ నియమ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ, విద్యార్థుల భవిష్యత్ తో చెలగాటమాడుతున్నారని ఆరోపించా రు. దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని, తక్షణమే ఫీజులు తగ్గిం చి విద్యార్థు లకు మేలు చేయాలనీ డిమాండ్ చేశారు. తగ్గిం చకపోతే భవిష్యత్‌లో ఉద్యమం తప్పదని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో వెలికట్ట గ్రామ ఉప సర్పంచ్ దీకొండ యాక న్న,యాదవ సంఘం నాయకులు ఎద్దు మల్లేశం, ఎమ్మార్పీఎస్ వెలికట్టగ్రామ అధ్యక్షులు బందు శ్రీనివాస్, సంఘం నాయకులు యాసారపు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

రెడ్యానాయక్ అభ్యర్థిత్వం పట్ల సంబరాలు

- పలు ప్రచారాలకు తెర
- జోష్‌లో బిఆర్ఎస్ శ్రేణులు

కురవి, ఆగస్టు 21 (మనం న్యూస్) : డోర్నకల్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా సిట్టింగ్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ కే మరోసారి టికెట్ ఛాన్స్ వరించింది. డోర్నకల్ నియోజకవర్గంలో ఐదు పర్యాయాలు ఎమ్మెల్యేగా, ఒక పర్యాయం మంత్రిగా పనిచేశారు. డోర్నకల్ నియోజకవర్గం కాంగ్రెస్ కంచుకోటగా పేరున్న క్రమంలో రెడ్యా నాయక్ కాంగ్రెస్ పార్టీలో గెలిచి అభివృద్ధి పేరుతో బి అర్ ఎస్ గూటికి చేరారు. నాటి నుండి రెడ్యా నాయక్ పై ఎమ్మెల్యే అభ్యర్థిగా ఓటమి చెందిన తాజా మంత్రి సత్యవతి రాథోడ్ మధ్య గ్రూపు విబేధాలు పొడచూపుతూనే ఉన్నాయి. సత్యవతి రాథోడ్‌కు మంత్రి పదవి దక్కడం ,నియోజక వర్గం లో పాటు జిల్లాలో పార్టీ ముఖ్య నాయకులతో బలమైన క్యాడర్ ఏర్పాటు చేసుకోవడంతో పాటు రాష్ట్ర గులాబి బాసులకు అత్యంత నమ్మకస్తురాలుగా ఉంటూ కేసిఆర్ మాటే వేద వాక్కుగా పనిచేస్తూ వస్తున్నారు. సత్యవతి రాథోడ్ గతంలో ఎమ్మెల్యేగా నిలబడే టికెట్ అవకాశం తనకు నాయకత్వం కల్పిస్తే తాను డోర్నకల్ నుండే పోటీ చేస్తానని పత్రికా సుముఖంగా ప్రకటించారు. నాటి నుండి నిన్నటి వరకు డోర్నకల్ బిఆర్ఎస్ టికెట్ సత్యవాతి రాథోడ్ కు వచ్చే ఛాన్స్ ఉండొచ్చని ప్రచారం జరుగుతోంది. గత కొంతకాలంగా కొంతమంది ముఖ్య అనుచరుల తో పాటు ముఖ్యనేతల్లో కూడా ఈ మాట చాటుగా గుప్పు మని నియోజకవర్గంలో చక్కర్లు కొట్టింది .అంతేకాకుండా మరీ కొంతమంది పార్టీ శ్రేణులైతే మహబూబాబాద్ ఎంపీ మాలోత్ కవితకే డోర్నకల్ టికెట్ దక్కే అవకాశాలు మెండుగా ఉన్నాయని బాహాటంగానే ప్రచారం చేశారు. దీంతో పార్టీ క్యాడర్లో కొంత నిరాశ నిస్పృహ ఏర్పడినప్పటికీ నాయకత్వం ఏ నిర్ణయం తీసుకున్న పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి నియోజకవర్గ గెలుపుకై కృషి చేస్తామని నాయకులు చెప్పుకొచ్చారు. దీంతో నియోజక వర్గంలో వస్తున్న వదంతులతో అధిష్టానం ఏ నిర్ణయం తీసుకుంటుందో అనే అంశం నివురు గప్పిన నిప్పులా మారింది. ఈ పరిణామాల తరుణంలో సిట్టింగ్ ఎమ్మెల్యే రెడ్యా నాయక్ మాత్రం ఎలాంటి అనుమానాలకు తావు లేకుండా నియోజకవర్గ ప్రజల ను అన్ని అన్నివేళలా కంటికి రెప్పలా కాపాడు కుంది తానేనని, నీయోజకవర్గాన్ని అభివృద్ధి చేసింది ,నీయోజకవర్గ ప్రజల దీవెనలు తనకే మెండుగా ఉన్నాయని ,డోర్నకల్ టికెట్ తనకే వస్తుందని నమ్మకంతో గత కొన్ని రోజులుగా నియోజకవర్గం లోని ప్రజల మన్నన ల కోసం క్యాంపెనింగ్ చేపట్టిన సంగతి తెలిసిందే.

ఈ క్రమంలో నీయోజకవర్గంలోని పలు గ్రామాల్లోని ప్రజలు అభివృద్ధి జరగలేదని, ఎలాంటి సంక్షేమ పథకాలు అందలేదని రెడ్యా పర్యటనలో నిరసనలు వ్యక్తం చేసినప్పటికీ ఎమ్మెల్యే రెడ్యా నాయక్ మాత్రం తాను పని తాను చేసుకుంటూ పోయారు. నియోజకవర్గంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపనలు చేపట్టారు. యోజకవర్గంలో రెడ్యానాయక్ నిరసన సెగలు ఎదురవడం, గతంలో సత్యవతి రాథోడ్ డోర్నకల్ టికెట్ కోసం పరోక్షంగా మాట్లాడటం, మహబూబాబాద్ ఎంపీ మాలోత్ కవిత పేరును కొంతమంది అనుచరులు ఎమ్మెల్యే టికెట్ ఆమెకే వస్తుందని తెరమీదకి తీసుకురావడంతో నియోజకవర్గంలో పార్టీ ముఖ్య నాయకుల సైతం అంతర్మదంలో పడినట్లు చర్చ జోరుగా సాగుతూ వచ్చింది. జరుగుతున్న అనునుమాన పరిణామాల,నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసిఆర్ 2023 ఎన్నికల బరిలో రాష్ట్రంలో 115 మంది ఎమ్మెల్యేల అభ్యర్థుల తోలి జాబితా ప్రకటించడం అందులో నియోజకవర్గ సిట్టింగ్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ కు టికెట్ కన్ఫామ్ కావడంతో నియోజకవర్గంలో టికెట్‌పై వస్తున్న వదంతులు, పలు అనుమానాలకు తెరపడినట్లయింది. దీంతో పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్తేజం నింపినెట్లైంది.

సంబరాలు జరుపుకున్న బిఆర్ఎస్ నేతలు

డోర్నకల్ టికెట్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ కే కన్ఫామ్ కావడంతో ఆయా పార్టీ శ్రేణులు, నాయకులు మండల కేంద్రంలోని ఆలయ సెంటర్లో టపాసులు కాలుస్తూ సంబరాలు జరుపుకున్నారు. జై కేసీఆర్, జై రెడ్యా నాయక్ ..అంటూ నినాదాలు చేశారు.. ఈ కార్యక్రమంలో మండల నాయకులు తోటలాలయ్య, బజ్జూరి పిచ్చిరెడ్డి, ముండ్ల రమేష్, రవి నాయక్, రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు..

మల్లీ శంకర్ నాయక్‌కే టికెట్

- బిఆర్ఎస్ శ్రేణుల్లో ఉత్సాహం
- నెహ్రూ సెంటర్లో స్వీట్లు తినిపించుకున్న నాయకులు

మహబూబాబాద్, ఆగస్టు 21(మనం న్యూస్) : మహబూబాబాద్ అసెంబ్లీ టికెట్ బిఆర్ఎస్ పార్టీ ప్రస్తుత ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ కే టికెట్ కెటాయించడం తో మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో బిఆర్ఎస్ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. సోమవారం నెహ్రూ సెంటర్లో టపాకులు కాల్చి మిఠాయిలు తినిపించుకున్నారు. మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే శంకర్ నాయక్ సతీమణి డాక్టర్ సీతామహాలక్ష్మి బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మారినేని వెంకన్న పార్టీ శ్రేణులతో కలిసి సంబరాలు జరిపారు సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. బిఆర్ఎస్ శ్రేణులు పట్టణంలోని మదర్ తెరిసా సెంటర్ చేరుకొని అక్కడ కూడా బాణాసంచాల పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ఎమ్మెల్యే శంకర్ నాయక్ మూడోసారి అవకాశం రావడం బిఆర్ఎస్ లో సంతోషం వెల్లువిరిసింది. అదే జోష్ లో టిఆర్ఎస్ నాయకులు మహిళలలు నాయకులు కార్యకర్తలు అధికంగా పాల్గొని సంబరాలు జరుపుకున్నారు. మహబూబాబాద్ నియోజకవర్గంలో మళ్లీ టిఆర్ఎస్కే గెలుస్తుందని నినాదాలు చేశారు.

మహిళలకు, విద్యార్థినిలకు అండగా జిల్లా షీ టీమ్ : ఎస్ఐ వెంకన్న

గార్ల, ఆగస్టు 21(మనం న్యూస్): మహిళలకు విద్యార్థినిలకు అండగా జిల్లా షీ టీమ్ నిలుస్తుందని గార్ల ఎస్ఐ బానోత్ వెంకన్న అన్నారు.గార్ల ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో మహబూబాబాద్ షీ టీమ్ ఆధ్వర్యంలో సోమవారంనాడు అవగాహన సదస్సు.జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ ఐపీఎస్ ఆదేశాల మేరకు జిల్లా షీ టీమ్ ఆధ్వర్యంలో గార్ల మండలం బాలికల గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల నందు ఏర్పాటుచేసిన ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో 450 మంది విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు మహిళల చట్టాల గురించి షీ టీమ్ ఉపయోగాలు డయల్ 100 ర్యాగింగ్/ ఈవ్ టీజింగ్ సైబర్ క్రైమ్ లపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎస్ఐ వెంకన్న మాట్లాడుతూ విద్యార్తినిలు క్రమశిక్షణ సామర్థ్యం పాజిటివ్ ఆలోచనలతో జీవితంలో ముందుకు సాగాలన్నారు.సమయాన్ని వృధా చేయకుండా ఏర్పరుచుకున్న లక్ష్యాలను చేరుకునే వరకు నిరంతరం శ్రమించాలని పోలీసులు మహిళల, పిల్లల భద్రత కోసం నిరంతరం పని చేస్తున్నాయని అన్నారు. మహిళలు విద్యార్థినులు ఆపద సమయంలో డయల్100 జిల్లా షీ టీమ్ నెంబర్ 8712656935 లేదా క్యూఆర్ కోడ్ చేయవచ్చు అని ఎలాంటి వేధింపులకు గురైన పిర్యాదు చేయవచ్చని, వేధింపులకి గురైనా అమ్మాయిలు మౌనంగా భరించవద్దని ధైర్యంగా ముందుకి వచ్చి షీ టీంని సంప్రదించాలని కోరారు.నేటి కాలంలో బాల బాలికలపై మహిళలాలపై జరుగుతున్న అఘాయిత్యాల పట్ల అవగాహన కలిగి ఉండాలని ఒంటరిగా ప్రయాణిస్తున్న సమయంలో ఏదైనా సమస్యను మౌనంగా భరించ కుండా ముందుకు వచ్చి షీటీమ్‌ని సంప్రదించి వారి సమస్యలను పరిష్కరించుకొవాలని కోరారు. విద్యార్థులు యువతి యువకులు సైబర్ క్రైమ్ బారిన పడకుండా అందరు సైబర్ క్రైమ్ పై అవగాహన కలిగి ఉండాలని సూచించారు.మిత్రులకు కుటుంబ సభ్యులకు సైబర్ క్రైమ్ బారిన పడకుండా అవగాహన కల్పించాలని ఎస్ఐ తెలియజేశారు.ఎవరైనా సైబర్ నేరగాళ్ళ చేతుల్లో మోసపోయినట్లుగా గుర్తిస్తే తక్షణమే 1930 టోల్ ఫ్రీ నంబర్ కు లేదా డయల్ 100 కి సమాచారం అందిస్తే వీలైనంత వరకు వారి డబ్బులు రికవరీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం నందు స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు డి కోటేశ్వరి, అధ్యాపక సిబ్బంది, బ్లూకోట్ పిసి శ్రీనివాస్, షి టీం సిబ్బంది ఏఎస్ఐ ఆనందం, అరుణ,రమేష్ ,ఏహెచ్డీయు సిబ్బంది భరోసా లాయర్ సాహిత్య , షేర్ ఎన్జీవో, సఖి సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధి బిజెపితో మాత్రమే సాధ్యం

యాలాల, ఆగస్టు 21, మనం న్యూస్:రానున్న ఎన్నికల్లో బిజెపి విజయం సాధిస్తే తెలంగాణ మరింత అభివృద్ధి పథంలో ముందుకు దూసుకుపోతుందని బళ్లారి ఎమ్మెల్సీ సతీష్ అన్నారు. సోమవారం వికారాబాద్ జిల్లా యాలాల మండల ముఖ్య కార్యవర్గ సమావేశాన్ని మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బళ్లారి ఎమ్మెల్సీ సతీష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో బిజెపి అధిష్టానం ఏ ఏ అభ్యర్థులను ఖరారు చేస్తుందో ఆ అభ్యర్థుల విజయానికి ప్రతి కార్యకర్త పాటుపడాలని సూచించారు. అభివృద్ధి అంటేనే బిజెపి అనే విషయాన్ని ప్రతీ కార్యకర్త బూత్ స్థాయి ప్రజల వద్దకి తీసుకు వెళ్లాలన్నారు. ప్రతి ఓటరుకు బిజెపి చేస్తున్న అభివృద్ధి పలాలను ప్రతి కార్యకర్త విస్తృత స్థాయిలో పార్టీ కార్యక్రమాల వివరాలను తెలుపాలన్నారు. రానున్న ఎన్నికల్లో విభేదాలను పక్కనపెట్టి అభ్యర్థి గెలుపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమ అధ్యక్షులు మహిపాల్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మురళి గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు హనుమంతు, జిల్లా కార్యవర్గ సభ్యులు రామ్య నాయక్, జిల్లా స్పోర్ట్స్ ఇంచార్జ్ యాదగిరి, ముఖ్య నాయకులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

బిజెపి గెలుపునకు ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలి

గార్ల, ఆగస్టు 21(మనం న్యూస్): ఇల్లందు నియోజకవర్గంలో బిజెపి పార్టీ అభ్యర్థి గెలుపుకు ప్రతి ఒక్క కార్యకర్త ఓ సైన్యంలా కృషి చేయాలని మహారాష్ట్ర సెషన్ స్పీకర్ కంగన్ ఘాట్ ఎమ్మెల్యే సమీర్ కునావర్ కోరారు. సోమవారంనాడు గార్ల మండల కేంద్రంలోని ఏవిఆర్ ఫంక్షన్ హాల్లో బిజెపి పార్టీ మండల అధ్యక్షులు యశ్వంత్ ఠాకూర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే ప్రవాస్ యోజన కార్యక్రమానికి మహారాష్ట్ర కంగన్ ఘాట్ నియోజకవర్గ ఎమ్మెల్యే సమీర్ కునావర్ పాల్గొని మాట్లాడారు. తెలంగాణలో కుటుంబ పాలన పై కల్లిబల్లి మాటలు చెప్పి ప్రజలను మోసం చేసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ ప్రభుత్వంపై భారతీయ జనతా పార్టీ చేస్తున్న యుద్ధానికి ప్రజలు సహకరించాలని కోరారు. ప్రజలు నరేంద్ర మోడీ యొక్క పథకాలపై నమ్మకంతో రాష్ట్రంలో రాబోయే ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ కాషాయ జెండా ఎగరవేస్తుందని అన్నారు.వివిధ గ్రామాలకు చెందిన దాదాపు 20 మంది యువకులను బిజెపి కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం పార్టీ సంస్థాగత విషయాలపై పార్టీ కార్యకర్తలతో చర్చించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బాలగని గోపికృష్ణ ,సురేందర్ నాయక్ ,రామచంద్రనాయక్ , జంపాల శ్రీను ,బుచ్చిబాబు , దేవావ,వీరస్వామి, నేలం నాగేంద్రబాబు కత్తి రాజేష్, నరేష్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదరాలికి రవీందర్ చేయూత

గార్ల, ఆగస్టు 21(మనం న్యూస్): భారీ వర్షాలకు ఇంటి ప్రహరీ గోడ కూలిపోయి నిరాశ్రయురాలైన నిరుపేదరాలు అన్నపూర్ణమ్మకు గణేష్ యువసేన పిలుపు మేరకు బిల్డింగ్ వర్కర్ మేస్త్రీ రవీందర్ సోమవారంనాడు 2500 రూపాయల విలువగల కిరాణా సరుకులు ఇప్పించారు. ఈ కార్యక్రమంలో గణేష్ యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు రమేష్, సభ్యులు కోటి, శ్రీకాంత్, మల్లేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

గ్రీవెన్స్‌డే దరఖాస్తులను పరిష్కరించాలి

- జెడ్పీ సిఇఓ వివి అప్పారావు

ఖమ్మం, ఆగష్టు 21, (మనం బ్యూరో) : గ్రీవెన్స్ డేలో సమర్పించిన దరఖాస్తులను పరిశీలించి త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రత్యేక చొరవ చూపాలని జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి వి.వి.అప్పారావు అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అర్జీదారుల నుండి వినతులను స్వీకరించి సంబంధిత శాఖల అధికారులకు తగు చర్య నిమిత్తం ఎండార్స్ చేశారు. మధిర మండలం మాటూరు గ్రామంకు చెందిన వేల్పుల రాహేలు తనకు కాలు విరిగి ఏమి పని చేయలేని పరిస్థితిలో ఉన్నానని, ప్రయివేటు ఆసుపత్రలకు వెలితే శస్త్ర చికిత్స చేయాలని లక్షలు ఖర్చు అవుతుందని అన్నారు. శస్త్ర చికిత్స చేయించి ఆదుకోగలరని సమర్పించిన దరఖాస్తును జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్కు తగు చర్య నిమిత్తం సూచించారు. ఖమ్మం నగరం రమణ గుట్ట ప్రాంతంకు చెందిన పి.మంగమ్మ తాను గత 30 సంవత్సరాలుగా ఫైలేరియా (బోధకాలు) వ్యాధితో బాదపడుతున్నాని తనకు గత మూడు సంవత్సరాలుగా వచ్చే బోధకాలు వ్యాధిగ్రస్తులకు ఇచ్చే పింఛను వచ్చేదని అట్టి పింఛను నిలుపుదల చేసినారని, పింఛను పునరుద్ధరించి తనకు న్యాయం చేయగలరని సమర్పించిన దరఖాస్తును తగు చర్యకై జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారికి సూచించారు. ఎర్రుపాలెం మండలం ఎర్రుపాలెంకు చెందిన కలకంటి వీరవసంతరావు ఎర్రుపాలెం ప్రాథమిక పాఠశాలలో ''మన ఊరు మన బడి'' కార్యక్రమంలో అభివృద్ధి పనులు చేపట్టినారు. పాఠశాలలో నూతనంగా మరుగుదొడ్లు నిర్మించడం జరిగినది. పురాతన మరుగుదొడ్లను తొలగించలేదు వాటి వల్లన ప్రక్కనే ఉన్న నివాసముల వారికి తీవ్ర దుర్వాసనతో అనారోగ్యంకు గురవడం జరుగుతున్నదని, అట్టి మరుగుదొడ్లను తొలగింప చేయించగలరని సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్తం ఇ.ఇ పంచాయితీరాజ్ అధికారికి సూచించారు. ముదిగొండ మండలం బాణాపురం గ్రామంకు చెందిన దీకొండ రామారావు తాను 2017 సంవత్సరంలో వ్యవసాయం నిమిత్తం ముదిగొండ మండలం మేడేపల్లి గ్రామంలో యూనియన్ బ్యాంకులో రూ.80 వేలు అప్పుగా తీసుకోవడం జరిగిందని, కుటుం వివాదం కారణంగా అట్టి లోను అసలు, వడ్డీ కలిపి మొత్తం 90 వేలు చెల్లించడం జరిగిందని అట్టి పంట రుణమాపీని తనకు వర్తింప చేయగలరని సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్తం లీడ్బ్యాంక్ మేనేజర్కు సూచించారు. ఖమ్మం నగరం కొత్తగూడెం 14 వ డివిజన్కు చెందిన కటికర్ల ఉపేంద్ర తన భర్త మరణించడం జరిగినదని, తాను ఒంటిరి మహిళలనని, తనకు పెన్షన్ మంజూరు చేయగలరని సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్తం జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారికి సూచించారు. కొణిజర్ల మండలం అనంతారం గ్రామంకు చెందిన నిడికొండ వెంకటరామయ్య తానకు షెడ్యూల్ కులముల సేవా సహకార అభివృద్ధి సంఘం ఖమ్మం వారు లోన్ మంజూరు అయినదని, అట్టి లోన్ కు సంబంధించిన నగదు జమ చేయలేదని సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమత్తం ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ ఎస్సీ కార్పొరేషన్ అధికారికి సూచించారు. కలెక్టరేట్ కార్యాలయపు పరిపాలన అధికారి అరుణ, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు ''గ్రీవెన్స్ డే''లో పాల్గొన్నారు.

సిఎం కేసీఆర్‌ను కలిసిన బూర్గంపహాడ్ జడ్పీటీసీ శ్రీలత దంపతులు

బూర్గంపహాడ్, ఆగష్టు 21, (మనం న్యూస్): ప్రగతి భవన్‌లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుని బూర్గంపహాడ్ జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత-రామ కొండారెడ్డి దంపతుల సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కేసీఆర్ తమను అభినందించినట్లు జెడ్పీటిసి తెలిపారు. సేవా కార్యక్రమాలు, పార్టీ కోసం పనిచేసే విధానం తనకు తెలుసునని పేర్కొనట్లు తెలిపారు. గోదావరి వరదలు గురించి చర్చించారు. వరదల సమయంలో ఆస్తి, పంట నష్టం జరుగుతోందని సిఎం దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. వరదనష్ట నివారణ చర్యలు కోసం కొన్ని ప్రతి పాదనలు పరిశీలనలో ఉన్నాయని, త్వరలో పూర్తిచేసి అ ప్రాంత అభివృద్ధికి కట్టుబడి ఉంటామని సిఎం పేర్కొన్నట్లు జెడ్పీటిసి తెలిపారు.

మెచ్చా నాగేశ్వరరావుకి టికెట్ కేటాయించడంతో సంబరాలు

అన్నపురెడ్డిపల్లి, ఆగస్టు 21, (మనం న్యూస్): అశ్వరావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా మెచ్చా నాగేశ్వరరావుని ప్రకటించడం పట్ల మండల శ్రేణులు, నాయకులు, బాణాసంచా కాల్చి, మిఠాయిలు పంచి, సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బోయినపల్లి సుధాకర్ రావు, ఎంపీపీ సున్నం లలిత, కొత్తూరు వెంకటేశ్వరరావు, చల్లా రాంబాబు, ముద్రగడ శ్రీనివాసరావు పుల్లారావు ,పుచ్చకాయల నర్సిరెడ్డి,చెన్నారెడ్డి, వడ్డే సత్యం,కొండేటి రంగారావు, నరసింహారావు,చల్లా నాగేశ్వరరావు, పానుగంటి రాఘవులు, బాణావత్ వెంకన్న, షేక్ షరాబుద్దిన్, షేక్ పాషా, యాదల జమలయ్య,తదితరులు పాల్గొన్నారు.

రేగా కాంతారావుకి అభినందనలు తెలిపిన నేతలు

బూర్గంపహాడ్, ఆగస్టు 21 (మనం న్యూస్): పినపాక నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థిగా రేగా కాంతారావుకి ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు టికెట్ కేటాయించడంతో పలువురు నేతలు అభినందనలు తెలిపారు. ఆనందంతో చిందులు వేసి డప్పుల చప్పుల్లుతో బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మండల నాయకులు మాట్లాడుతూ నియోజకవర్గానికి కాంతారావు చేసిన అభివృద్ధి, వరద బాధితులకు సహాయక చర్యలు, ప్రజలందరినీ సమాన దృష్టితో చూసి ప్రభుత్వం ఇస్తున్న పదకాలను అందరికీ అందేలా చేసిన విషయాల వల్ల టికెట్ దక్కిందని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో మరోసారి ఎంఎల్ఏగా గెలిపించుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బూర్గంపహాడ్ మండల జడ్పీటీసీ శ్రీలత, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీష్ పిఎసిఎస్ చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు మండల నాయకులు కామిరెడ్డి రామకొండారెడ్డి, మేకల సతీష్, చుక్కపల్లి బాలాజీ సారాపాక టౌన్ వైస్ ప్రెసిడెంట్ చట్టు ఆంజనేయులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

పినపాక కాంగ్రెస్ అభ్యర్థిగా దరఖాస్తు చేసుకున్న కాటిబోయిన

మణుగూరు, ఆగస్టు 21, (మనం న్యూస్) : కాంగ్రెస్ పినపాక నియోజక వర్గం అభ్యర్థిగా నియోజకవర్గ నాయకులు కాటిబోయిన నాగేశ్వరరావు గాంధీభవన్లో దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ అధిష్టానం ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం ఇస్తే ఎమ్మెల్యేగా గెలిచి ఏజెన్సీ ప్రాంతమైన పినపాక నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలోనియోజక వర్గం వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం సుధాకర్ రెడ్డి, మణుగూరు మండల అధ్యక్షులు పీరినాకి నవీన్, మహిళా కాంగ్రెస్ బీ బ్లాక్ అధ్యక్షులు బర్ల నాగమణి, మహిళా నాయకురాలు సుగుణ, మండల ఉపాధ్యక్షులు కలబోయిన మధవరావు,కలబోయిన నర్సింహారావు, కలబోయిన నాగరాజు, కాలబోయిన వంశీ, కలబోయిన నాగరాజు తదితరుల పాల్గొన్నారు.

రెండవ ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలి

- రాష్ట్ర ప్రభుత్వ మొండి వైఖరికి నిరసనగా వంటావార్పు
- ఆరవ రోజు రెండవ ఏఎన్ఎంల సమ్మె

భద్రాచలం, ఆగస్టు 21, (మనం న్యూస్): రెండో ఏఎన్ఎంల సమస్యలను పరిష్కరించాలని రాష్ట్రవ్యాప్తంగా సమ్మె పిలుపులో భాగంగా స్థానిక భద్రాచలం అంబేద్కర్ సెంటర్లో సోమవారం వంటావార్పు నిర్వహించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి ఆకోజు సునీల్ కుమార్, ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి బల్లా సాయి కుమార్ పాల్గొని మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా గ్రామాల్లో వైద్య సేవలు అందిస్తున్న రెండవ ఏఎన్ఎంల సమ్మెను వారి న్యాయమైన డిమాండ్లైన, ఎటువంటి షరతులు లేకుండా ప్రస్తుతం ఉన్న రెండవ ఏఎన్ఎంలను బేషరతుగా రెగ్యులర్ చేయాలని జీవో నెంబర్ 2/2023 ను రద్దు చేయాలని చేస్తున్న సమ్మెకు రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వారి సమస్యలను పరిష్కరించాలని అన్నారు.అదేవిధంగా రెండవ ఏఎన్ఎంల సమ్మె ద్వారా గ్రామాలలో అంటువ్యాధులు లతో పేద ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వెంటనే చర్చలకు పిలిచి వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని అన్నారు. ఆరవ రోజు సమ్మె శిబిరం కి ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు మధుసూదనారెడ్డి, పి.డి.ఎస్.యు. డివిజన్ నాయకులు శివ సంఘీభావం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు మారెడ్డి శివాజీ .లంకపల్లి విశ్వనాథ్. నరసింహులు. శోభన్ బాబు నాయకులు కొలిపాక శివకుమార్ .ప్రభు. సీపీఐ నాయకులు.అయినాల రామకృష్ణ. జక్కం గోపి రెండవ ఏఎన్ఎంలు,బాలనాగమ్మ సారికభూలక్ష్మి సమ్మక్క వీరభద్రమ్మ విజయలక్ష్మి సరస్వతి పూర్ణ విజయలక్ష్మి స్వరాజ్యం సౌజన్య భద్రమ్మ సుజాత రాజ్యలక్ష్మి గోపమ్మ పాల్గొన్నారు.

అశ్వారావుపేట కాంగ్రెస్ అభ్యర్థిగా దరఖాస్తు చేసిన మాజీ ఎంఎల్ఏ

దమ్మపేట, ఆగష్టు 21, (మనం న్యూస్): అశ్వారావుపేట అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థిత్వం కోసం మాజీ ఎమ్మెల్యే, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తాటి వెంకటేశ్వర్లు సోమవారం గాంధీ భవన్‌లో తన ధరకాస్తు ను అందజేశారు. రాష్ట్ర వ్యాప్తంగా నియోజక వర్గాలలో పోటీకి సిద్దంగా ఉన్నా వారి నుంచి కాంగ్రెస్ అధిష్టానం దరఖాస్తులు తీసుకుంటున్న విషయం విదితమే. అందులో భాగంగానే తాటి వెంకటేశ్వర్లు దరఖాస్తు చేసుకున్నారు.

ఎంతో అనుభవం తాటి సొంతం..

1980 దశకం నుంచి రాజకీయాల్లో ఉన్న తాటి వెంకటేశ్వర్లు అనేక మార్లు ప్రజాప్రతినిధిగా గెలిచారు. సర్పంచ్ మొదలుకొని రెండుసార్లు ఎమ్మెల్యేగా ఆయన గెలిచి ప్రజలకు ఎంతో సేవ చేశారు. రాష్ట్ర ట్రై కార్ చైర్మన్‌గా సైతం సేవలందించారు. నియోజవర్గంలో ఎంతో అనుభవం ఉన్న నేతగా, నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు కష్టపడి పని చేసే మనిషిగా పేరొందారు. కాంగ్రెస్ అధిష్టానం తిరిగి టికెట్ ఇస్తే గెలుపు తాటిదే అని ఆయన అభిమానులు పేర్కొంటున్నారు. ఈ కార్యక్రమంలో చంద్రుగొండ జడ్పిటిసి కొనకల్ల వెంకటరెడ్డి, జేష్ఠ సత్యనారాయణ చౌదరి, చెరుకూరి రవి, కోదుమూరి దయాకర్, దోసపాటి రామారావు, తిప్పనపల్లి ఉపసర్పంచ్ రామారావు, చల్లా రమేష్, ఇనుపనూరి రాంబాబు యాకుబ్ , దారం గోవింద రెడ్డి, పాల్గొన్నారు.

అవుట్ సోర్సింగ్ సిబ్బందికి నేరుగా జీతాలు ఇవ్వాలి

భద్రాచలం, ఆగస్టు 21, (మనం న్యూస్) : ఫారెస్ట్ డివిజ నల్ ఆఫీసులో భద్రాచలం నందు పనిచేస్తున్న అవుట్ సోర్సింగ్ సిబ్బంది డేటా ఎంట్రీ ఆపరేటర్స్, డ్రైవర్స్, టేస్ క్యాంప్ వాచ్చ ర్స్ జీతాలు ఏజెన్సీ పద్ధతిలో కాకుండా నేరుగా ప్రభుత్వం ద్వార జీతాలు ఇప్పించుట ఉద్యోగ భద్రత, క్రమబద్ధీకరించుట ఆరోగ్య భద్రత కల్పించాలని అవుట్ సోర్సింగ్ సిబ్బంది ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్ వినతి పత్రం అందజేశారు. భద్రాచలంలో పని చేస్తున్న అవుట్ సోర్సింగ్ సిబ్బంది డేటా ఎంట్రీ ఆపరేటర్స్, డ్రైవర్స్, టేస్ క్యాంప్ వాచ్చర్స్ సిబ్బంది, మేము గత 15 సంవత్సరాల నుండి అటవీ శాఖలో పని చేస్తున్నాము, అప్పటి నుండి కూడాను ఏజెన్సీ పద్ధతిలో జీతాలు ఇస్తున్నారు. ఇందు వలన మాకు మా కుటుంబంలో ఆర్థిక పరమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నాము. ఇక నుండి అలాకాకుండా నేరుగా ప్రభు త్వం నుండి జీతాలు మా బ్యాంకు ఖాతాలలోనే జమ అయ్యే విధముగా, జీతాలు సకాలములో ప్రతీ నెలా ఇప్పించే విధము గాను, మా ఉద్యోగాలు క్రమబద్ధీకరించుట, ఆరోగ్య భద్రత కల్పించే విధముగాపై అధికారులతో మా యొక్క విన్న పాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని వారు కోరారు. ఈ కార్యక్ర మంలో బాలమురళీకృష్ణ, ఎన్ కృష్ణయ్య, యాదమరాజు, రాములు పాల్గొన్నారు.

బిసి కుల వృత్తిదారులకు పూర్వ వైభవం

- బీసీ బంధు దేశానికే ఆదర్శం

మణుగూరు, ఆగస్టు 21, (మనం న్యూస్) : బిసి కుల వృత్తిదారులకు పూర్వ వైభవం తెచ్చేందుకు కేసీఆర్ తపన పడుతున్నారని, బిసి బంధు దేశానికే ఆదర్శమని ప్రభుత్వ విప్ , పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు పేర్కొన్నారు. మణుగూరు మండలం లోని వాసవి నగర్ గిరిజన భవన్ నందు బీసీ కుల వృత్తుల ఆర్థిక సహాయం పథకంలో భాగంగా పినపాక నియోజకవర్గం చెందిన 300 మంది లబ్ధిదారులకు లక్ష రూపాయలు చొప్పున 3 కోట్ల రూపాయల చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంతారావు మాట్లాడుతూ కుల వృత్తులకు ప్రాణం పోయేడానికే సీఎం కేసీఆర్ ఆర్థిక భరోసా ఇస్తున్నారని బీసీలకు లక్ష రూపాయల సాయం అనేది నిరంతరంగ కొనసాగుతున్నదని పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ ప్రత్యేకంగా బీసీలకు లక్ష సాయం పథకాన్ని అమలు చేస్తున్నారని తెలిపారు. బీసీ బంధు పథకం దేశానికే ఆదర్శమని అన్నారు. అన్ని వర్గాల వారి అభ్యున్నతికి సీఎం కేసీఆర్ పాటుపడుతున్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు అందించినందుకు సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని చెప్పారు. దళిత బంధు గృహలక్ష్మి పథకాలకు దరఖాస్తులు నిరంతరం ప్రక్రియ అని ప్రజలు ఆందోళన చెందవద్దని తెలిపారు.

ఎమ్మెల్యే... అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు హామీ ఏమైంది?

భద్రాచలం, ఆగస్టు 21(మనం న్యూస్) : గత రెండు సంవత్సరాల క్రితం భద్రాచలం పట్టణంలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేస్తానని భద్రాచలం ఎమ్మెల్యే పాదేం వీరయ్య ఇచ్చిన హామీ ఏమైంది అని అంబేద్కర్ విగ్రహ సాధన కమిటీ కన్వీనర్ పూనేం వీరభద్రం ప్రశ్నించారు. స్థానిక పాత మార్కెట్ సెంటర్లో అంబేద్కర్ విగ్రహ సాధన కమిటీ సమావేశంలో పూనేం వీరభద్రం మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల క్రితం ఆనాటి ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ ప్రభుత్వం ద్వారా భద్రాచలం పట్టణంలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయుటకు సన్నాహాలు చేస్తున్న సందర్భంలో కొంతమంది ఎమ్మెల్యే అనుచరులు భద్రాచలం పట్టణంలో అంబేద్కర్ విగ్రహం నేనే ఏర్పాటు చేస్తానని ఎమ్మెల్యే ద్వారా హామీ తీసుకోవడం జరిగింది. రెండు సంవత్సరాలు పూర్తయిన ఇంతవరకు అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు విషయంలో ఎటువంటి ముందడుగు పడలేదు అన్నారు. ఈ సమావేశంలో భద్రాచలం ఆదివాసి సమితి అధ్యక్షులు పూనేం కృష్ణదోర, పూనేం నాగేశ్వరరావు, దళిత సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ముద్దా పిచ్చయ్య పాల్గొన్నారు.

మిషన్ భగీరథ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

- గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు భూక్యా వీరభద్రం

తిరుమలాయపాలెం, ఆగస్టు 21, (మనం న్యూస్): ఖమ్మం జిల్లాలో మిషన్ భగీరథ కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించి వారిని వారి కుటుంబాలను ఆదుకోవాలని గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు భూక్యా వీరభద్రం తెలిపారు. మిషన్ భగీరథ కార్మికులకు రాష్ట్రవ్యాప్తంగా జిఓ 60 అమలు చేయాలని, థర్డ్ పార్టీ విధానాన్ని రద్దుచేసి ప్రభుత్వమే నేరుగా వేతనాలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, పెండింగ్లో ఉన్న నాలుగు సంవత్సరాల బోనస్ ను వెంటనే ఇవ్వాలని, వారాంతపు సెలవులు, పండుగ సెలవులు ఇవ్వాలని, ప్రతినెల 5వ తేదీలోపు వేతనాలు చెల్లించాలని, ఈపీఎఫ్ ఈఎస్ఐ సక్రమంగా చెల్లించాలని తదితర డిమాండ్లతో రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు భూక్య వీరభద్రం ప్రసంగించారు. ఈ దీక్షలో మిషన్ భగీరథ ఖమ్మం జిల్లా అధ్యక్షులు అన్నం వెంకయ్య, ప్రధాన కార్యదర్శి పాపగంటి రాంబాబు, పల్ల మధుసూదన్ రెడ్డి, జక్కుల యాదగిరి, అబ్బురి రవి, నాగేశ్వరరావు, ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ జాబితా..

	నియోజకవర్గం	అభ్యర్థి పేరు
1	సిర్పూర్	కోనేరు కోనప్ప
2	చెన్నూరు (ఎస్సీ)	బాల్క సుమన్
3	బెల్లంపల్లి (ఎస్సీ)	దుర్గం చిన్నయ్య
4	మంచిర్యాల	నడిపెల్లి దివాకర్ రావు
5	అసిఫాబాద్ (ఎస్టీ)	కోవా లక్ష్మీ
6	ఖానాపూర్ (ఎస్టీ)	భూక్యా జాన్సన్ రాథోడ్‌నాయక్
7	ఆదిలాబాద్	జోగు రామన్న
8	బోథ్ (ఎస్టీ)	అనిల్ జాదవ్
9	నిర్మల్	అల్లోల ఇంద్రకరణ్రెడ్డి
10	ముథోల్	విఠల్ రెడ్డి
11	ఆర్మూర్	ఆశన్నగారి జీవన్ రెడ్డి
12	బోధన్	మహమ్మద్ షకీల్ ఆమిర్
13	జుక్కల్ (ఎస్సీ)	హన్మంత్ శిందే
14	బాన్సువాడ	పోచారం శ్రీనివాస్ రెడ్డి
15	ఎల్లారెడ్డి	జాజుల సురేందర్
16	కామారెడ్డి	కేసీఆర్
17	నిజామాబాద్ అర్బన్	బిగాల గణేశ్ గుప్తా
18	నిజామాబాద్ రూరల్	గోవర్ధన్ బాజిరెడ్డి
19	బాల్కొండ	వేముల ప్రశాంత్ రెడ్డి
20	కోరుట్ల	డా. సంజయ్ కల్వకుంట్ల
21	జగిత్యాల	డా సంజయ్ కుమార్
22	దర్మపురి (ఎస్సీ)	కొప్పుల ఈశ్వర్
23	రామగుండం	కోరుకంటి చందర్
24	మంథని	పుట్టా మధు
25	పెద్దపల్లి	దాసరి మనోహర్‌రెడ్డి
26	కరీంనగర్	గంగుల కమలాకర్
27	చొప్పదండి (ఎస్సీ)	సుంకె రవిశంకర్
28	వేములవాడ	చల్మెడ లక్ష్మీనరసింహారావు
29	సిరిసిల్ల	కేటీఆర్
30	మానకొండూరు (ఎస్సీ)	రసమయి బాలకిషన్
31	హుజూరాబాద్	పాడి కౌశిక్ రెడ్డి
32	హుస్నాబాద్	సతీశ్ కుమార్
33	సిద్దిపేట	హరీశ్‌రావు
34	మెదక్	పద్మా దేవేందర్‌రెడ్డి
35	నారాయణఖేడ్	భూపాల్ రెడ్డి
36	అందోల్ (ఎస్సీ)	చంటి క్రాంతి కిరణ్
37	నర్సాపూర్	పెండింగ్
38	జహీరాబాద్ (ఎస్సీ)	మాణిక్ రావు
39	సంగారెడ్డి	చింతా ప్రభాకర్
40	పటాన్‌చెరు	గూడెం మహిపాల్‌రెడ్డి
41	దుబ్బాక	కొత్త ప్రభాకర్ రెడ్డి
42	గజ్వేల్	కేసీఆర్
43	మేడ్చల్	చామకూర మల్లారెడ్డి
44	మల్కాజ్‌గిరి	మైనంపల్లి హనుమంతరావు
45	కుత్బుల్లాపూర్	వివేకానంద
46	కూకట్‌పల్లి	మాధవరం కృష్ణారావు
47	ఉప్పల్	బండారు లక్ష్మారెడ్డి
48	ఇబ్రహీంపట్నం	మంచిరెడ్డి కిషన్ రెడ్డి
49	ఎల్బీనగర్	దేవిరెడ్డి సుధీర్ రెడ్డి
50	మహేశ్వరం	సబితా ఇంద్రారెడ్డి
51	రాజేంద్రనగర్	ప్రకాశ్ గౌడ్
52	శేరిలింగంపల్లి	అరికెపూడి గాంధీ
53	చేవెళ్ల (ఎస్సీ)	కాలే యాదయ్య
54	పరిగి	కొప్పుల మహేశ్ రెడ్డి
55	వికారాబాద్ (ఎస్సీ)	డా. మెతుకు ఆనంద్
56	తాండూరు	పైలట్ రోహిత్ రెడ్డి
57	ముషీరాబాద్	ముఠా గోపాల్
58	మలక్‌పేట	తీగల అజిత్ రెడ్డి
59	అంబర్‌పేట్	కాలేరు వెంకటేశ్
60	ఖైరతాబాద్	దానం నాగేందర్
61	జూబ్లీహిల్స్	మాగంటి గోపీనాథ్
62	సనత్‌నగర్	తలసాని శ్రీనివాస్ యాదవ్
63	నాంపల్లి	పెండింగ్
64	కార్వాన్	ఐందల కృష్ణయ్య
65	గోషామహల్	పెండింగ్
66	చార్మినార్	ఇబ్రహీం లోడీ
67	చాంద్రాయణ గుట్ట	ఎం సీతారామ్ రెడ్డి
68	యాకుత్ పుర	సామ సుందర్ రెడ్డి
69	బహదూర్‌పుర	అలీ బక్రీ
70	సికింద్రాబాద్	పద్మారావు
71	సికింద్రాబాద్ కంటోన్మెంట్ (ఎస్సీ)	లాస్య నందిత
72	కొడంగల్	పట్నం నరేందర్ రెడ్డి
73	నారాయణపేట్	రాజేందర్ రెడ్డి
74	మహబూబ్నగర్	శ్రీనివాస గౌడ్ విరుసనోళ్ల
75	జడ్చర్ల	చర్లకోల లక్ష్మారెడ్డి
76	దేవరకద్ర	ఆల్ల వెంకటేశ్వరరెడ్డి
77	మక్తల్	చిట్టెం రామ్ మోహన్ రెడ్డి
78	వనపర్తి	సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి
79	గద్వాల్	బండ్ల కృష్ణమోహన్ రెడ్డి
80	అలంపూర్ (ఎస్సీ)	వీఎం అబ్రహం
81	నాగర్కర్నూల్	మర్రి జనార్దన్ రెడ్డి
82	అచ్చంపేట (ఎస్సీ)	గువ్వల బాలరాజు
83	కల్వకుర్తి	జైపాల్ యాదవ్
84	షాద్‌నగర్	అంజయ్య
85	కొల్లాపూర్	బీరం హర్షవర్ధన్ రెడ్డి
86	దేవరకొండ (ఎస్టీ)	రవీంద్ర కుమార్ రమావత్
87	నాగార్జున సాగర్	నోముల భగత్
88	మిర్యాలగూడ	నల్లమోతు భాస్కర రావు
89	హుజూర్ నగర్	శానంపూడి సైదిరెడ్డి
90	కోదాడ	బొల్లం మల్లయ్య యాదవ్
91	సూర్యపేట	జగదీశ్ రెడ్డి
92	నల్గొండ	కంచర్ల భూపాల్ రెడ్డి
93	మునుగోడు	కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి
94	భువనగిరి	పైళ్ల శేఖర్రెడ్డి
95	నకిరేకల్ (ఎస్సీ)	చిరుమర్తి లింగయ్య
96	తుంగతుర్తి (ఎస్సీ)	గ్యాదరి కిషోర్
97	ఆలేరు	గొంగిడి సునీత
98	జనగామ	పెండింగ్
99	స్టేషన్ ఘన్పూర్ (ఎస్సీ)	కడియం శ్రీహరి
100	పాలకుర్తి	ఎర్రబెల్లి దయాకర్ రావు
101	డోర్నకల్	డీఎస్ రెడ్యా నాయక్
102	మహబూబాబాద్ (ఎస్టీ)	బానోతు శంకర్ నాయక్
103	నర్సంపేట	పెద్ది సుదర్శన్ రెడ్డి
104	పరకాల	చల్లా ధర్మా రెడ్డి
105	వరంగల్ వెస్ట్	దాస్యం వినయ్ భాస్కర్
106	వరంగల్ ఈస్ట్	నన్నపునేని నరేందర్
107	వర్ధన్నపేట (ఎస్సీ)	ఆరూరి రమేశ్
108	భూపాలపల్లి	గండ్ర వెంకటరమణారెడ్డి
109	ములుగు (ఎస్టీ)	బడే నాగజ్యోతి
110	పినపాక (ఎస్టీ)	రేగా కాంతారావు
111	ఇల్లందు (ఎస్టీ)	బానోతు హరిప్రియ నాయక్
112	ఖమ్మం	పువ్వాడ అజయ్ కుమార్
113	పాలేరు	కందాల ఉపేందర్ రెడ్డి
114	మధిర (ఎస్సీ)	లింగాల కమల్ రాజు
115	వైరా (ఎస్టీ)	బానోతు మదన్లాల్
116	సత్తుపల్లి (ఎస్సీ)	సండ్ర వెంకట వీరయ్య
117	కొత్తగూడెం	వనమా వెంకటేశ్వర రావు
118	అశ్వారావుపేట (ఎస్టీ)	మెచ్చా నాగేశ్వరరావు
119	భద్రాచలం (ఎస్టీ)	తెల్లం వెంకటరావు

బీఆర్ఎస్ అభ్యర్థుల జాబితా విడుదల

హైదరాబాద్, ఆగస్టు 21 (మనం న్యూస్) : 2023 అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి బీఆర్ఎస్ అభ్యర్థుల జాబితాను ఆ పార్టీ అధ్యక్షుడు, సీఎం కేసీఆర్ ప్రకటించారు. ఏడు చోట్ల తప్ప మిగతా నియోజకవర్గాల్లో సిట్టింగ్ అభ్యర్థులకే ఛాన్స్ ఇచ్చినట్లు కేసీఆర్ ప్రకటించారు. గజ్వేల్, కామారెడ్డి స్థానాల్లో తాను పోటీ చేయనున్నట్లు సీఎం చెప్పారు. మంచి ముహూర్తం ఉండటంతో జాబితా ప్రకటించినట్లు తెలిపారు. కంటోన్మెంట్ సీటు సాయన్న కూతురు లాస్య నందితకు కేటాయించినట్లు వెల్లడించారు.

బిఆర్ఎస్ దళాన్ని ప్రకటించిన గులాబీ బాస్

- ఉమ్మడి జిల్లా బరిలో ముగ్గురు కొత్త ముఖాలు
- పదిమంది పాతవారికే ప్రాధాన్యత

కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 21 (మనం న్యూస్) ః రాబోయే ఎన్నికల బరిలో నిలిచే అధికార బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను ఆ పార్టీ అధ్యక్షులు, సిఎం కెసిఆర్ సోమవారం ప్రకటించారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని మొత్తం 13 అసెంబ్లీ స్థానాల్లో పది మంది పాతకాపులకే తిరిగి అవకాశమిస్తూ, కొత్తగా ముగ్గురికి చోటు కల్పించారు. వేములవాడ అసెంబ్లీ స్థానం నుంచి ఇప్పటి వరకు చెన్నమనేని రమేష్‌బాబు ప్రాతినిధ్యం వహిస్తుండగా, ఈ సారి ఈ స్థానంలో పోటీ చేసే అవకాశం చలిమెడ లక్ష్మీనరసింహారావుకు కల్పించారు. అదే విధంగా హుజురాబాద్ శాసనసభ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్సీ పాడి కౌషిక్ రెడ్డిని బరిలోకి దింపనున్నట్లు ప్రకటించారు. కోరుట్ల నియోజకవర్గం నుంచి ప్రస్తుత ఎమ్మెల్యే తనయుడు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ కుమార్ అభ్యర్థిత్వాన్ని ఖరారు చేశారు. పెద్దపల్లి, చొప్పదండి,

మానకొండూరు, రామగుండం నియోజకవర్గాల అభ్యర్థిత్వాల విషయంలో వెలువడ్డ ఊహాగానాలకు తెరదించిన కెసిఆర్ ఆయా స్థానాల్లో సిట్టింగ్ ఎమ్మెల్యేలకే ప్రాధాన్యతనిచ్చారు. పెద్దపల్లి నుంచి దాసరి మనోహర్‌రెడ్డి, చొప్పదండి నుంచి సుంకె రవిశంకర్, మాన కొండూరు నుంచి రసమయి బాలకిషన్, రామగుండం నుంచి కోరుకంటి చందర్‌లకే ఈ సారి కూడా అవకాశమిచ్చారు. కాగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహిస్తోన్న మంత్రులు కెటిఆర్, గంగుల కమలాకర్, కొప్పుల ఈశ్వర్‌లు మరోసారి బరిలో దిగనున్నారు. అదే విధంగా హుస్నాబాద్ నుంచి ఒడితెల సతీష్‌కుమార్, జగిత్యాల స్థానం నుంచి డాక్టర్ సంజయ్, మంథని నుంచి పుట్ట మధులకు అవకాశం కల్పిస్తూ కెసిఆర్ జాబితాను విడుదల చేశారు.

కామారెడ్డి బరిలో గులాబీ బాస్

- గంప సీటు గల్లంతు
- హ్యాట్రిక్‌పై సిట్టింగ్‌ల గురి

నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 21 (మనం న్యూస్)ః నిజామాబాద్ ఉమ్మడి జిల్లా లోని కామారెడ్డి అసెంబ్లీ స్థానం నుంచి బిఆర్ఎస్ అధినేత, సీఎం కె.చంద్రశేఖర్‌రావు బరిలో దిగనున్నారు. గులాబీ బాస్ ఇక్కడ నుంచి బరిలో దిగనుండడంతో ప్రస్తుత ఎమ్మెల్యే గంప గోవర్ధన్ సీటు గల్లంతైనట్లయింది. నిజామాబాద్ ఉమ్మడి జిల్లాలోని తొమ్మిది అసెంబ్లీ స్థానాల్లో కామారెడ్డి స్థానం మినహా మిగతా ఎనిమిది స్థానాల్లో సిట్టింగ్‌లకే కెసిఆర్ మరోసారి అవకాశమిచ్చారు. ఎలాగైనా వచ్చే ఎన్నికల్లో నిజామాబాద్ కామారెడ్డి ఉమ్మడి జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో సిట్టింగ్ ఎమ్మెల్యేల విజయాలు పరంపర సాగించి క్లీన్ స్వీప్ చేస్తారన్న ధీమాతో తిరిగి వారికే అవకాశమిచ్చినట్లు తెలిసింది. కామారెడ్డి నుంచి కెసిఆర్ పోటీ చేయనుండడంతో ప్రతిపక్ష పార్టీలైన కాంగ్రెస్, బిజెపి వంటి పార్టీ నాయకులకు అంతు చిక్కని విధంగా తయారైంది. నిజామాబాద్ జిల్లాలలోని ఐదు, కామారెడ్డి జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల్లో ఇప్పటికే ఉన్న సిట్టింగులకు ముచ్చటగా మూడోసారి బాల్కొండ నుంచి ప్రశాంత్‌రెడ్డి, ఆర్మూర్ నుంచి ఆశన్నగారి జీవన్‌రెడ్డి, నిజామాబాద్ అర్బన్ నుంచి బిగాల గణేశ్ గుప్తా, బోధన్ నుంచి షకీల్, నిజామాబాద్ రూరల్ నుంచి బాజిరెడ్డి గోవర్ధన్లకు అవకాశం దక్కింది. కామారెడ్డి జిల్లా నుంచి కామారెడ్డి నియోజ వకర్గం నుంచి గంప గోవర్ధన్‌కు టికెట్ ఖాయమనే సంకేతాలు అందాయి. తొలుత ఇక్కడ నుంచి కేసీఆర్ పోటీ చేస్తారని అంతా ప్రచారం జరిగిన విషయం తెలిసిందే. కానీ చివరి నిమిషంలో సమీకరణలు మారాయి. ఇక్కడ నుంచి మూడోసారి బీసీ అభ్యర్థిగా గంప గోవర్ధన్‌కు బరిలోకి దించుతారని కొందరు కార్యకర్తలు ఆశభావం వ్యక్తం చేశారు. కానీ ఇక్కడ నుంచి కెసిఆర్ బరిలోకి దిగనుండడం చర్చనీయాంశమైంది. ఎల్లారెడ్డి నుంచి నల్లమడుగు సురేందర్, బాన్సువాడ నుంచి పోచారం శ్రీనివాస్‌రెడ్డి, జుక్కల్ నుంచి హన్మంత్ షిండేలకు మళ్లీ చాన్స్ ఇచ్చారు కెసిఆర్. నిజామాబాద్ రూరల్, బాన్సువాడ నియోజకవర్గాల నుంచి ఈసారి తమ వారసులను బరిలోకి దింపాలని భావించినా బాజిరెడ్డి గోవర్ధన్, పోచారం శ్రీనివాస్ రెడ్డిలు కానీ అధినేత సిట్టింగులకే అవకాశం యిచ్చారు. వారసులకు నిరాశే మిగిలింది.

దళితులకు న్యాయం చేయండి

- కెవిపిఎస్ మండల కమిటీ

బుచ్చినాయుడు కండ్రిక, ఆగస్టు 21, మనం న్యూస్: తిరుపతి జిల్లా పుత్తూరు డివిజన్లోని గొల్లపల్లి గ్రామంలో పోలాక్షమ్మ గుడిలోకి దళితులను వెళ్ళనీయకుండా తాళం వేసిన దానికి జిల్లా వ్యాప్తంగా నిరసనలో భాగంగా బుచ్చినాయుడు కండ్రిగ మండలంలోని కెవిపిఎస్ మండల కమిటీ నాయకులు మండలంలోని సిపిఎం మరియు కెవిపిఎస్ ఏఐయు డబ్ల్యూ సంఘ నాయకులు సోమవారం ఉదయం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో నిరసన కార్యక్రమం తెలియజేసి తాసిల్దార్ భార్గవికి వినతి పత్రం సమర్పించడం జరిగినది ఈ కార్యక్రమంలో మండల నాయకులు మాట్లాడుతూ గొల్లపల్లి గ్రామంలో జాతర సందర్భంగా అగ్రకులస్తులు పెత్తందారులు దళితులను గుడిలోకి రానీకుండా గుడికి తాళాలు వేసిన సంఘటన పుత్తూరు డివిజన్ మండలం గొల్లపల్లి గ్రామంలో చోటుచేసుకుంది ఈ విషయం మూడు సంవత్సరముల నుండి ఇదే తంతుగా కొనసాగుతుంది ఈ విషయాన్ని ఎన్నోమార్లు అధికారులకు కలెక్టర్ కార్యాలయంలో ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసినాపై విషయాన్ని ఖండించే నాధుడే లేదని నాయకులు పోయారు తాసిల్దారు గారు కూడా ఈ విషయంపై స్పందించకుండా ఉన్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ఈ విషయాన్ని వెంటనే పరిశీలించి కుల వివక్షక చూపిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని దళిత హక్కులను కాపాడాలని సిపిఎం మండల కార్యదర్శి ఎన్ రమణయ్య తెలియజేశారు ఈ కార్యక్రమంలో నాయకులు సుబ్బయ్య అంకయ్య బాల గురవయ్య ఏసు పాదం తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో నాగపంచమి పూజలు

గుర్రంకొండ, ఆగస్టు 21, మనం న్యూస్: అన్నమయ్య జిల్లా గుర్రంకొండలో నాగపంచమి సందర్భంగా గుర్రంకొండ కోటలో ఉన్న వినాయక ఆంజనేయ స్వామి ఆలయ వద్ద భక్తులు పూజలు నిర్వహించారు.దేవాలయ సమీపమున ఉన్న పుట్టకు పూజలు చేసి పసుపు కుంకుమ తో బొట్లు పెట్టి నూతన వస్త్రాలు సమర్పించారు.ఈ పుట్టలో నాగ సర్పము ఉన్నదని భక్తుల నమ్మకం.పుట్టలో పాలు,గ్రుడ్లు సమర్పించారు.పూజలు ముగిసిన తరువాత పుట్ట మన్ను,తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని డిమాండ్

చిన్నగొట్టిగల్లు, ఆగస్టు 21, మనం న్యూస్: సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని ఎంఐఎస్ కోఆర్డినేటర్ హేమంత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం చిన్నగొట్టిగల్లు మండల విద్యాశాఖ కార్యాలయంలో పనిచేస్తున్న సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు తమ నిరసనలను ప్రభుత్వానికి తెలియజేశారు. ఈ సందర్భంగా హేమంత్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా సమగ్ర శిక్ష అభియాన్లో పనిచేస్తున్నప్పటికీ ఇప్పటివరకు ఉద్యోగులను రెగ్యులర్ చేయడం లేదని ఆయన తన ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగ భద్రతను కల్పించే లాగా రెగ్యులర్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ఆరోగ్య భీమా వంటి సౌకర్యాలను కల్పించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఆర్పిలు శ్రీరాములు మధు ప్రవీణ్, కంప్యూటర్ ఆపరేటర్ రాధ, ఐ ఈ ఆర్ పిలు వెంకటరమణ,రమణయ్య, స్టేట్ మెసెంజర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి పాటూరి రవి తదితరులు పాల్గొన్నారు.

జాతి మనుగడకు భాషే జీవనాధారం

చిన్నగొట్టిగల్లు, ఆగస్టు 21, మనం న్యూస్ : ఏ భాషకు లేని అవధాన ప్రక్రియ తెలుగు భాష స్వంతమని జాతి మనుగడకు భాషే జీవనాధారమని మండల విద్యాశాఖ అధికారి బాలసుబ్రమణ్యం అన్నారు. సోమవారం మండలంలోని స్థానిక యర్రావారిపాళెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు శ్రీహరి అధ్యక్షతన, తెలుగు పండితులు గండుపల్లి గోవిందయ్య నిర్వహణలో శతావధాని ఆముదాల మురళి అష్టావధానం జరిగింది.ఈ సందర్భంగా పృచ్ఛకులు తెలుగు భాషకు సంబంధించిన ప్రశ్నలు, స్థానికత అంశాలపై వర్ణనాత్మక ప్రశ్నలకు అవధాని ఆసక్తికర సమాధానాలిచ్చారు.ఈ కార్యక్రమంలో సంధానకర్తగా మన్నవ గంగాధర ప్రసాద్ వ్యవహరించగా మండల విద్యాశాఖ అధికారి 2 సతీష్ బాబు, పృచ్ఛకులుగా గోవిందయ్య, దేవానంద రెడ్డి, యువశ్రీ మురళి, డాక్టర్ నెమిలేటి కిట్టన్న,గురుదేవ్, జగదీష్ ప్రసాద్, చిన్న ఎర్రయ్య, రంగయ్య పాఠశాల పుస్తకాన్ని ఆవిష్కరణ చేశారు.

పచ్చని పంట పొలాలపై దూసుకొస్తున్న ఇసుక ట్రాక్టర్లు

తొట్టంబేడు, ఆగస్టు 21, మనం న్యూస్: మండలంలోని గుండేలగుంట పంచాయతీ విరుపాక్షిపురం గ్రామ సమీపంలో ఉన్న స్వర్ణముఖి నదిలో ఇసుక రిచ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ ఇసుకరీ నుండి అధిక రోడ్లతో ఇసుక ట్రిప్పర్లు, ఇసుక ట్రాక్టర్లు 24 గంటలు ఇసుకను నిరంతరం సరఫరా చేస్తున్నాయి.ఏ ఒక్క అధికారి కానీ ఈ ఇసుక రీచ్ ను పట్టించుకున్న దాఖలాలు లేవు.అత్యధిక లోడ్లతో, వేగంతో ఇసుక ట్రాక్టర్లు, టిప్పర్లు పంట పొలాల్లోకి దూసుకొస్తున్నాయి. ఏ ఒక్క అధికారి కానీ పట్టించుకోవడంలేదని చుట్టుపక్కల గ్రామస్తులు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అయితే విరుపాక్షిపురం ఇసుక రీచ్ నుండి ఇసుక రవాణా చేయాల్సి ఉండగా పెన్నలపాడు, పూడి గ్రామాల మీదుగా ఆర్ అండ్ బి రహదారిలో వేగంగా దూసుకొస్తూ పంట పొలాల్లో బోల్తా ఇసుక ట్రాక్టర్ బోల్తా కొట్టింది. అయితే ట్రాక్టర్ డ్రైవర్కి ఏమైంది అన్న విషయాన్ని ట్రాక్టర్ యజమానులు,అధికారులు గోప్యంగా ఉంచుతూ ఇసుక రీచ్ ను నడుపుతున్నారు. ఇసుక రీచ్ నుండి వెళ్లాల్సిన రహదారి ఓవైపు ఉండగా మరోవైపు నుండి అక్రమంగా ఇసుక ట్రిప్పర్లు, ట్రాక్టర్లు చొరబడుతున్నాయి.ఈ విషయమై ఏ ఒక్క అధికారి గాని మైనింగ్ శాఖ అధికారులు కానీ,జిల్లా స్థాయి అధికారులు కానీ పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తూ ఉన్నారు. ఈ రహదారి పూర్తిగా ధ్వంసం చేసి ఇసుక అక్రమాన్ని నడుపుతున్నారు. దీనిపై ఉన్నత స్థాయి అధికారులు పట్టించుకోని రహదారులను పంట పొలాలను రైతులను కాపాడాల్సిందిగా పలువురు కోరుతున్నారు.

పాత ప్రశాంత్ నగర్లో ఘనంగా నాగల అమ్మవారి జాతర

చిత్తూరు, ఆగస్టు 21, మనం న్యూస్: చిత్తూరు నగరం 15 వ డివిజన్ పాత ప్రశాంత నగర్ కాలనీలో వెలసియుండు శ్రీ నాగాలమ్మ వారి జాతర గత మూడు రోజులుగా నాగాలమ్మ గుడి కమిటీ నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు. మొదటి రోజు నాగలమ్మ అమ్మవారికి అమ్మిలి, రెండవ రోజు నాగాలమ్మ పొంగళ్ళు, మూడో రోజు నాగాల అమ్మవారి ఊరేగింపు ఘనంగా జరిగింది ఈ కార్యక్రమం లో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు శ్రీ నాగాలమ్మ గుడి జాతర కమిటీ నిర్వాహకులు ఎస్. విజయలక్ష్మి ,జమున, నాగరత్నమ్మ, దేవి, శారద, వసంత, ప్రేమ, లక్ష్మితదితరులు పాల్గొన్నారు.

స్పందన అర్జీలను ప్రాధాన్యతగా నాణ్యతగా సకాలంలో పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్

తిరుపతిటౌన్, ఆగస్టు 21, మనం న్యూస్: స్పందన కార్యక్రమంలో వచ్చిన అర్జీలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణీత కాల వ్యవధిలో పల ప్రజలు అందజేసిన సమస్యల అర్జీలకు అర్థవంతశీగా పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ కె. వెంకటరమణా రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం కలెక్టరేట్ లో నిర్వహించిన స్పందన కార్యక్రమశీలో జాయింట్ కలెక్టర్ డి.కె. బాలాజీ తో కలిసి స్పందన గ్రీవెన్స్ అర్జీలను స్వీకరించారు. వీరితో పాటు ఎస్డిసిలు శ్రీనివాసులు, భాస్కర్ నాయుడు,ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ శ్రీలేఖ జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులను స్వీకరించారు. స్పంద న ఆన్లైన్ నమోదుతో రసీదులు అందించారు.

శాఖల వారీగా అర్జీల వివరాలు ....

రెవెన్యూ శాఖకు- 98,గనులు మరియు భూగర్భ శాఖ-1, ఇరిగేషన్ -1, ఏ.డి సర్వే -2, పోలీస్ శాఖ -7, ఆర్. ఐ. ఓ -2, ఆర్.టి.సి -1, జిల్లా పంచాయతీ శాఖ -4, హౌసింగ్ -3, డి.ఆర్.డి.ఏ -3 , విద్యుత్ శాఖ -1, డి.సి.హెచ్.ఎస్ -1, గురుకుల పాఠశాల - 2, మునిసిపల్ కమిషనర్ -2 , సాంఘిక సంక్షేమ శాఖ -2, రిజిస్ట్రేషన్ శాఖ -1, జిల్లా విద్యా శాఖ -1, కలిపి మొత్తం 132 వినతులు రావడం జరిగిందని, సదరు అర్జీలను సకాలంలో పరిష్కరించాల్సిందిగా స్పందనకు హాజరయిన వివిధ శాఖలకు సంబందించిన జిల్లా అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

శ్రీవారికి రెండు బ్రహ్మోత్సవాలు

- సెప్టెంబరు 18 నుండి 26వ తేదీ వరకు సాలకట్ల బ్రహ్మోత్సవాలు
- అక్టోబరు 15 నుండి 23వ తేదీ వరకు నవరాత్రి బ్రహ్మోత్సవాలు

తిరుమల, ఆగస్టు 21, మనం న్యూస్: పురాణాల ప్రకారం శ్రీనివాసుడు వేంకటాద్రిపై వెలిసిన తొలినాళ్లలోనే బ్రహ్మదేవున్ని పిలిచి లోకకల్యాణం కోసం తనకు ఉత్సవాలు నిర్వహించాలని ఆజ్ఞాపించారట. స్వామివారి ఆజ్ఞ ప్రకారమే శ్రీవేంకటేశ్వరుడు ఆనందనిలయం మధ్యలో ఆవిర్భవించిన కన్యామాసం(ఆశ్వయుజం)లోని శ్రవణా నక్షత్రం నాటికి పూర్తయ్యేలా బ్రహ్మదేవుడు తొమ్మిదిరోజుల పాటు బ్రహ్మోత్సవాలను నిర్వహించారట. అందువల్లే ఇవి 'బ్రహ్మోత్సవాలు'గా ప్రసిద్ధిచెంది అప్పటినుండి నిరాటంకంగా కొనసాగుతున్నాయి. చాంద్రమానం ప్రకారం ప్రతి మూడో ఏటా అధికమాసం వస్తూ ఉంటుంది. ఇలా వచ్చిన సందర్భాల్లో కన్యామాసం(భాద్రపదం)లో వార్షిక బ్రహ్మోత్సవాలు, దసరా నవరాత్రుల్లో (ఆశ్వయుజం) నవరాత్రి బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తారు. ఈ రెండు బ్రహ్మోత్సవాలకు పెద్ద తేడా లేదుగానీ, నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో ధ్వజారోహణం, ధ్వజావరోహణం ఉండవు. ఈ ఏడాది అధికమాసం ఉన్న కారణంగా సెప్టెంబరు 18 నుండి 26వ తేదీ వరకు శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు, అక్టోబరు 15 నుండి 23వ తేదీ వరకు నవరాత్రి బ్రహ్మోత్సవాలు జరుగనున్నాయి. సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో ప్రధానంగా సెప్టెంబరు 18న ధ్వజారోహణం, సెప్టెంబరు 22న గరుడ వాహనం, సెప్టెంబరు 23న స్వర్ణరథం, సెప్టెంబరు 25న రథోత్సవం(మహారథం), సెప్టెంబరు 26న చక్రస్నానం, ధ్వజావరోహణం జరుగనున్నాయి. నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో ప్రధానంగా అక్టోబరు 19న గరుడవాహనం, అక్టోబరు 22న స్వర్ణరథం, అక్టోబరు 23న చక్రస్నానం జరుగనున్నాయి.

ఆర్జిత సేవలు రద్దు ...

బ్రహ్మోత్సవాల కారణంగా సెప్టెంబరు 18 నుండి 26వ తేదీ వరకు, అక్టోబరు 15 నుండి 23వ తేదీ వరకు అష్టదళపాదపద్మారాధన, తిరుప్పావడ, కల్యాణోత్సవం, ఊంజల్సేవ, సహస్రదీపాలంకార సేవలను టీటీడీ రద్దు చేసింది. ముందస్తుగా ఆర్జిత బ్రహ్మోత్సవం సేవా టికెట్లు బుక్ చేసుకున్న భక్తులను నిర్దేశిత వాహనసేవకు మాత్రమే అనుమతిస్తారు. నవరాత్రి బ్రహ్మోత్సవాల అంకురార్పణ కారణంగా అక్టోబరు 14న సహస్రదీపాలంకార సేవను టీటీడీ రద్దు చేసింది.

ఆశా వర్కర్లకు ఆన్లైన్ పని భారం తగ్గించాలి

పలమనేరు, ఆగస్టు 21, మనం న్యూస్ : రాష్ట్రంలో ఆన్లైన్ వర్క్ పని చేస్తున్న ఆశా వర్కర్లకు పని భారం తగ్గించాలని, సిఐటియు జిల్లా అధ్యక్షులు పి చైతన్య డిమాండ్ చేశారు. ఇందులో భాగంగా, సోమవారం పట్టణంలోని, రెవెన్యూ డివిజన్ కార్యాలయం ముందు, సిఐటియు పట్టణ అధ్యక్షుడు గిరిధర్ గుప్త ఆధ్వర్యంలో... ఆశాల తో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ. ఆశా వర్కర్స్ తో సంబందంలేని పనులు వాక్సిన్ బాక్స్లు తీసుకు రావటం, ఆన్లైన్ వర్క్లు చేయించరాదనన్నారు.నాణ్యమైన సెల్ఫోన్ 4 జి సిమ్స్ ఇవ్వాలని, ఆన్లైన్ వర్క్ శిక్షణ ఇవ్వాలని, ప్రభుత్వ సెలవులు, మెడికల్ లీవ్ ఇవ్వాలని, గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.. పనిచేయని సెల్ఫోన్లతో ఆశా వర్కర్లు తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నారు. ప్రభుత్వం ఇచ్చిన ఫోన్లు సక్రమంగా పనిచేయటంలేదు. 2జి సిమ్ ఇవ్వటం వలన నెట్వర్క్ ప్రాబ్లమ్ కూడా చాలా ఎక్కువుగా ఉన్నది. నాణ్యమైన సెల్ఫోన్ 4జి సిమ్ ఇవ్వాలని కోరారు. 14 రకాల యాప్లను డౌన్లోడ్ చేసుకోవాలని వాటి నుంచే పనిచెయ్యాలని, 26 రకాల రికార్డులు వ్రాయాలని ప్రభుత్వం హుకుం జారీచేసిందన్నారు.సెల్ఫోన్స్ పనిచేయకపోతే చేతి నుండి డబ్బుపెట్టి ఫోన్ కొనుగోలుచేసి పనిచేయాలని వేదిస్తున్నారని వాపోయారు.రికార్డులు కూడా సొంత డబ్బులతో కొనుగోలు చేయాలని, లేకుంటే వేతనాలు కట్ చేస్తామని, ఉద్యోగం నుండి తొలగిస్తామని, అధికారుల బెదిరింపులు, వేదింపులు ఇటీవల కాలంలో పెరిగాయన్నారు. జిల్లా ఆశా వర్కర్ యూనియన్ అధ్యక్షురాలు గంగ మాట్లాడుతూ.ఆన్లైన్ వర్కులపై శిక్షణ లేకపోవడంతో ఆశా వర్కర్స్ తీవ్ర ఆందోళనకు, మానసిక వేదనకు గురౌతున్నారన్నారు.ఆశావర్కర్స్ ని రోజు విలేజ్ క్లినిక్ సచివాలయాలలో ఉదయం 9 నుండి సాయంత్రం 5గంటల వరకు ఉండాలని, క్లినిక్లు క్లీన్ చేయటం, ఓపీ వర్క్, అటెండర్ పనులు చేయించడంతో పాటు ఉదయం సాయంత్రం రెండు సార్లు రిజిస్టర్ లో సంతకాలు చేయాలని అధికారులు వేదిస్తున్నారు. రికారడ్స్ సొంత డబ్బులు పెట్టి కొనాలని, సంబంధంలేని ఆన్లైన్ వర్క్ లన్ని సొంత ఫోన్ ద్వారా చేయాలని వేధిస్తున్నారన్నారు. శెలవులు లేకపోవడంతో అనారోగ్యాల పాలౌతున్నారని వాపోయారు.పిహెచ్కి పిలిపించిన ప్రతి సందర్భంలోనూ టిఎ, డిఎలు ఇవ్వాలి. లేదా నెలకు 4,5 సార్లు పిహెచ్సిలకు ఆశా వర్కర్లు పిలిపించడం ఆపాలన్నారు10 లక్షల గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు . అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఓబుల రాజు, ఐద్వా జిల్లా కన్వీనర్ భువనేశ్వరి, కెవిపిఎస్ పలమనేరు గంగవరం మండల అధ్యక్షులు పాకాల సుబ్రహ్మణ్యం, గుర్రు సుబ్రహ్మణ్యం,ఆశ వర్కర్స్ యూనియన్ డివిజన్ నాయకులు సావిత్రి ,మంగమ్మ, గీత, గుణవతి, రాజేశ్వరి, మంజు పాల్గొన్నారు.

స్మశానవాటికలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

- కమిషనర్ హరిత

తిరుపతి కార్పొరేషన్, ఆగస్టు 21, మనం న్యూస్ : తిరుపతి నగరంలోని శ్మశానవాటికలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అధికారులను ఉదేశించి తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత అన్నారు. తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో సోమవారం డయల్ యువర్ కమిషనర్, అర్జీలు స్వీకరించే స్పందన కార్యక్రమంలో కమిషనర్ హరిత అర్జీలను స్వీకరించగా, డిప్యూటీ మేయర్ ముద్రనారాయణ పాల్గొనగా, ప్రజల నుండి వచ్చిన పిర్యాధులను సంబంధిత అధికారులకు అందిస్తూ ఆ సమస్యలను పరిష్కరించాలని కమిషనర్ ఆదేశాలు జారీ చేసారు. సంతోషమ్మ నగర్లో వున్న శ్మశానంలో అక్రమ నిర్మాణాలను తొలగించాలని రెండు పిర్యాధులు రావడంతో, ఈ సందర్భంగా కమిషనర్ హరిత అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ సంతోషమ్మ నగర్లో వున్న శ్మశానంలో ఎలాంటి అక్రమ నిర్మాణాలు వుండకూడదని, వెంటనే తొలగించాలని ఆదేశాలు జారీ చేసారు. అదేవిధంగా తిరుపతి నగరంలో వున్నటువంటి శ్మశానవాటికల్లో శుభ్రత పాటించాలని, వ్యర్ధ పధార్థాలను, ముళ్ళ చెట్లను తొలగించాలని, నగరంలో వున్న శ్మశానవాటికలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోని పరిరక్షించాలని కమిషనర్ హరిత తెలిపారు. సోమవారం డయల్ యువర్ కమిషనర్ కు 20 పిర్యాధులు, స్పందన కార్యక్రమానికి 17 పిర్యాధులు రావడం జరిగింది. వచ్చిన ముఖ్యమైన పిర్యాధుల్లో పాత మునిసిపల్ ఆఫిస్ ప్రక్కన అక్రమంగా నిర్మించిన షాపులను తొలగించి, రహదారిని వెడల్పు చేయాలని, టీ నగర్ నుండి జగనన్న పట్టా ఇచ్చినా, ఇంతవరకు స్థలం చూపలేదని, పద్మావతి పార్కులో వాచెమెన్ లేక పోవడంతో, వున్న ఒకె ఒక్క స్వీపర్ సాయంత్రం 5 గంటలకే లాక్ చేసుకొని వెళ్లి పోతున్నారని, నాగమ్మ హాస్పిటల్ రోడ్డు నందు గల ప్రతీభా ప్లే హోమ్ స్కూల్ వారు తమ వాహనాలను నిలుపుకొనుటకు బారి కేడ్లు ఏర్పాటు చేసుకోవడంతో ఆ రహదారిలో వెల్లేందుకు ఇబ్బందులు పడుతున్నామని, ప్రగతి నగర్లో తెలుగు గంగ పైపు లైన్ వేయాలని, కొన్ని పాంత్రాల్లో డ్రైనేజి సమస్యలు, కొన్ని ప్రాంతాల్లో గుంతల రోడ్లు పూడ్పించాలని వచ్చిన పిర్యాధులపై తగు చర్యలు చేపడుతామని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత ఐఏఎస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ సునీత, డిప్యూటీ కమిషనర్ మునిసిపల్ ఇంజనీర్లు చంద్రశేఖర్, వెంకట్రామిరెడ్డి, రెవెన్యూ అధికారులు కె.ఎల్.వర్మ, సెక్రటరీ రాధిక, హెల్త్ ఆఫిసర్ డాక్టర్ అన్వేష్ రెడ్డి, సిటీ ప్లానింగ్ అధికారులు శ్రీనివాసులు, బాలసుబ్రమణ్యం, మేనేజర్ చిట్టిబాబు, సర్వేయర్ దేవానంద్, డిఈలు, ఆర్. ఐలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

సామాను శ్రీధర్ రెడ్డి దాతృత్వం

- కనికలమ్మ ఆలయ అభివృద్ధికి రూ.1.30లక్షలు విరాళం

శ్రీకాళహస్తి, ఆగస్టు 21, మనం న్యూస్: ప్రముఖ సంఘ సేవకులు, పేదల పెన్నిధి సామాను శ్రీధర్ రెడ్డి (ఎస్ఎస్ఆర్) మరోసారి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. శ్రీకాళహస్తి పట్టణ శివారులో అరవకొత్తూరు సమీపంలో వెలసిన కనికలమ్మ ఆలయం వద్ద తాగునీటిల బోరు నిర్వహణకు సామాను శ్రీధర్ రెడ్డి సోమవారం రూ.1.30లక్షలు విరాళంగా అందజేశారు. ఆలయ కమిటీ సభ్యులు ఈ విరాళం స్వీకరించారు. వీరు దాత సామాను శ్రీధర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియచేశారు. అదేవిధంగా అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ... సామాను శ్రీధర్ రెడ్డి గతంలో కూడా కనికలమ్మ ఆలయ అభివృద్ధికి 50 బస్తాలు సిమెంటు వితరణగా ఇచ్చినట్లు గుర్తు చేసుకున్నారు. కనికలమ్మ ఆలయ అభివృద్ధి తనవంతు చేయూత నిస్తున్న ఎస్ఎస్ఆర్ కు అమ్మ ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని వారు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్ఆర్ యువవత నేత హరీష్ రెడ్డి, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే దంపతుల చేతుల మీదుగా మాజీ ఆర్మీ ఉద్యోగుల కమిటీ హాల్కు భూమి పూజ

పాకాల, ఆగస్ట్ 21,మనం న్యూస్: ఇరంగారి పల్లి పంచాయతీ చేనులోఇండ్లు సమీపంలో ఐటిఐ వద్ద మాజీ ఆర్మీ ఉద్యోగులకు తన సొంత నిధులతోఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కమిటీ హాల్ను నిర్మించనున్నారు. ఇందులో భాగంగా భవన నిర్మాణానికి ఎమ్మెల్యే సతీమణి చెవిరెడ్డి లక్ష్మీ, తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డిలు భూమి పూజ కార్యక్రమం లో పాల్గొని భూమి పూజ చేసారు. ఈ కార్యక్రమంలో పాకాల మండల జడ్పిటిసి సభ్యులు నంగా పద్మజా రెడ్డి, వైఎస్ఆర్ సిపి నాయకులు నంగా నరేష్ రెడ్డి, నంగా బాబు రెడ్డి,మున్నీర్ సాహెబ్, మద్దినాయినిపల్లి హరీష్ రెడ్డి, మునిరత్నం రెడ్డి, శ్రీరాములు, బాబు రెడ్డి,నంగా కపిల్ రెడ్డి, సురేష్, మాజీ ఆర్మీ ఉద్యోగుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మొబైల్ ఆధార్ క్యాంపులను సద్వినియోగం చేసుకోండి

- కమిషనర్ హరిత ఐఏఎస్

తిరుపతి, ఆగస్టు 21, మనం న్యూస్: తిరుపతి నగరంతిరుపతి నగరంలో మంగళవారం నుంచి 25వ తేదీ వరకు మొబైల్ ఆధార్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు తిరుపతినగరపాలక సంస్థ కమిషనర్ హరిత ఐఏఎస్ సోమవారం ఓక ఒక ప్రకటనలో తెలిపారు. కొత్తగా ఆధార్ కార్డు నమోదు, 5, 15 సంవత్సరాలు దాటిన బాల, బాలికలకు బయోమెట్రిక్ అప్డేట్ సేవలు పూర్తిగా ఉచితంగా పొందవచ్చునని కమిషనర్ పేర్కొన్నారు. ఆధార్ కార్డ్ ప్రింట్ కోసం రూ.30, ఇంటి చిరునామా మార్పు కోసం రూ.50, ఇంటి చిరునామాతో పాటు బయోమెట్రిక్ అప్డేడేట్ కోసం రూ.100 చెల్లించాల్సి ఉంటుందన్నారు. 2010 నుంచి 2016 సంవత్సరాల మధ్య ఆధార్ నమోదు చేసుకుని ఒకసారి కూడా అప్డేట్ చేసుకోని వారు ఏదైనా రుజువు సమర్పించి, ఆధార్ కార్డును అప్డేట్ చేసుకోవాలన్నారు. తిరుపతి ప్రజలు నూతన తిరుపతి జిల్లాగా తమ ఆధార్ కార్డ్ చిరునామాలో మార్చుకునేందుకు అవకాశం కల్పించినట్లు తెలిపారు. ఆధార్ క్యాంపు వివరాల కోసం వార్డు సచివాలయాన్ని లేదా వలంటీర్ ను సంప్రదించాలని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత ఐఏఎస్ సూచించారు.

కేఎస్ ప్రత్యూషను అభినందించిన ఎమ్మెల్సీ కెఆర్ జె.భరత్

శాంతిపురం, ఆగస్టు 21, మనం న్యూస్: మండల పరిధిలోని కెనమాకులపల్లి గ్రామ పంచాయతీ లో గ్రేడ్ 5 పంచాయతీ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తూ ఇటీవల వెలువడిన సివిల్స్ ఫలితాలలో డిప్యూటీ కలెక్టర్ గా ఎంపికైన కే ఎస్ ప్రత్యూష ను ఎమ్మెల్సీ కెఆర్జె భరత్ సోమవారం ఆమె స్వగృహానికి వెళ్లి అభినందనలు తెలియజేశారు.ఈ నేపథ్యంలో ప్రత్యూష ను సివిల్స్లో ర్యాంక్ సాధించడంలో ఎదురైన ఇబ్బందుల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రత్యూషను, ఆమె తల్లి పుష్పావతిని, చెల్లెలు ప్రణతిని దుశ్శాలువ కప్పి సన్మానించారు.ఈ కార్యక్రమంలో జడ్పీటిసి ఎస్. శ్రీనివాసులు, మండల కన్వీనర్ బుల్లెట్ దండపాణి, వైఎస్ ఎంపీపీ టీవీ పట్టాభి, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ నాగభూషణమ్మ సుబ్బరాజు, ఇతరులు పాల్గొన్నారు.

హైదరాబాద్ క్రికెట్ సంఘానికి షాక్..

ఆ రెండు మ్యాచ్‌ల రీ-షెడ్యూల్‌కు నో చెప్పిన బీసీసీఐ

భారత క్రికెట్ బోర్డు తాజాగా హైదరాబాద్ క్రికెట్ సంఘానికి షాకిచ్చింది. ఎట్టి పరిస్థితుల్లోనూ వన్డే వరల్ కప్ షెడ్యూల్ మార్చే ప్రసక్తే లేదని స్పష్టం చేసింది. మెగా టోర్నీ ఆరంభానికి సమయం దగ్గర పడిందని, ఈ పరిస్థితుల్లో షెడ్యూల్ మార్చడం కుదరని తేల్చి చెప్పింది. దాంతో, ప్రపంచ కప్ మ్యాచ్ల తేదీ మార్పులపై కొండంత ఆశ పెట్టుకున్న హెచ్సీఏ పెద్దలకు నిరాశే మిగిలింది. హైదరాబాద్లోని ఉప్పల్ స్టేడియం ఈసారి పలు మ్యాచ్లకు ఆతిథ్యం ఇస్తోంది. అయితే.. అక్టోబర్ 9న, అక్టోబర్ 10న వరుస తేదీల్లో రెండు మ్యాచ్లు ఉండడంపై హెచ్సీఏ అభ్యంతరం వ్యక్తం చేసింది. ఆటగాళ్లు మ్యాచ్ ప్రాక్టీస్ చేసేందుకు అవకాశం ఉండదని, ఒక మ్యాచ్ తేదీని మార్చాలని బీసీసీఐని కోరింది. కానీ, రోజర్ బిన్ని నాయకత్వంలోని భారత క్రికెట్ బోర్డు ససేమిరా అంది. 'వరుస తేదీల్లో రెండు మ్యాచ్ల విషయమై బీసీసీఐ పెద్దలతో చర్చించాం. కానీ, టోర్నీకి సమయం దగ్గరపడినందున ఇప్పుడు మార్పులు సాధ్యం కాదని తేల్చి చెప్పారు. అందుకని మేము వాళ్లకు సహకరించాలని నిర్ణయించుకున్నాం' అని సుప్రీం కోర్టు నియమించిన సభ్యుడు దుర్గా ప్రసాద్ వెల్లడించాడు. బీసీసీఐ ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా కూడా ఇదే అభిప్రాయం వెలిబుచ్చాడని హెచ్సీఏ వర్గాలు తెలిపాడు. వరల్ కప్ షెడ్యూ బీసీసీఐ ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా ఇప్పటికే ఓ ప్రకటన విడుదల చేశాడు. చివరి నిమిషంలో తేదీలు, వేదిక మార్పులు చేయబోమని అందులో స్పష్టంగా చెప్పాడు. కాబట్టి అక్టోబర్ 9, 10వ తేదీన ఉప్పల్లో జరగాల్సిన మ్యాచ్లకు ఏర్పాట్లపై దృష్టి పెడుతున్నాం. పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్‌తో కూడా మాట్లాడాం. ఆయన అన్ని విధాలా సహకారం అందిస్తామని మాటిచ్చాడు అని హెచ్సీఏ అధికారులు వెల్లడించారు. అక్టోబర్ 9న న్యూజిలాండ్, నెదర్లాండ్స్ జట్లు ఉప్పల్లో తలపడనున్నాయి. ఆ మరుసటి రోజే పాకిస్థాన్, శ్రీలంక మ్యాచ్ ఉంది. ఈ రెండూ డే అండ్ నైట్ మ్యాచ్లే. అక్టోబర్ 5న షురూ కానున్న వరల్ కప్ పోటీలకు 12 స్టేడియాలు అతిథ్యం ఇస్తున్నాయి. అహ్మదాబాద్ స్టేడియంలో ఆరంభ, ముగింపు మ్యాచ్లు జరుగనున్నాయి. ఈసారి సెమీఫైనల్స్కు కూడా రిజర్వ్ డేను కేటాయించడం విశేషం.

పొమ్మనలేక పొగ పెడుతున్న సెలెక్టర్లు..

ధవన్ కెరీర్ ముగిసినట్టేనా..?

టీమ్ఇండియా సీనియర్ ఓపెనర్ శిఖర్ ధవన్‌కు భారత సెలెక్షన్ కమిటీ పొమ్మన లేక పొగబెట్టింది. ఇటీవల వెస్టిండీస్ పర్యటనతో పాటు, త్వరలో జరగనున్న ఆసియా గేమ్స్ జట్లలో ధవన్కు చోటు దక్కలేదు. దాంతో, ఐసీసీ టోర్నీల్లో మంచి రికార్డు ఉన్న ధవన్కు మరో అవకాశం కల్పిస్తారేమోనని ఎదురు చూసిన అభిమానులకు నిరాశే ఎదురైంది. ఇక్కడితో గబ్బర్ కెరీర్ ముగిసినట్లేనని అంతా భావిస్తున్నారు. అయితే ఆసియా కప్ పోటీలకు జట్టు ఎంపిక అనంతరం చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ మాట్లాడుతూ.. ధవన్ భారత జట్టుకు ఎంతో చేశాడని.. ఐసీసీ టోర్నీల్లో అతడి గణాంకాలు అద్భుతమని కొనియాడాడు. అయితే, ప్రస్తుత పరిస్థితుల్లో ధవన్ను జట్టుకు ఎంపిక చేసే ఆలోచనలేదని అగార్కర్ స్పష్టం చేశాడు. రోహిత్ శర్మ, శుభ్మన్ గిల్, ఇషాన్ కిషన్లను ఓపెనర్లుగా పరిగణిస్తున్నామని అతను పేర్కొన్నాడు. దీంతో ధవన్ కెరీర్కు ఫుల్ స్టాప్ పడ్డట్లు అయింది. అభిమానులతో ముద్దుగా గబ్బర్ అని పిలిపించుకునే ధవన్ వన్డే ఫార్మాట్లో జరిగిన 2018 ఆసియా కప్లో అద్భుతంగా రాణించాడు.

మరో అంతర్జాతీయ లీగ్‌లో రాయుడు..

పరుగుల వరద పారించేనా..?

టీమిండియా మాజీ బ్యాటర్ అంబటి రాయుడు మరో అంతర్జాతీయ లీగ్లో సత్తా చాటేందుకు సిద్ధమవుతున్నాడు. ఇంటర్నేషనల్ లీగ్ టీ20 లో తన అదృష్టం పరీక్షించుకోనున్నాడు. ఐఎల్ టీ20 రెండో ఎడిషన్లో ఎంఐ ఎమిరేట్స్ జట్టుకు రాయుడు ప్రాతినిధ్యం వహించనున్నాడు. ఈ స్టార్ క్రికెటర్ తమతో ఒప్పందం కుదుర్చుకున్నాడని ఎంఐ ఎమిరేట్స్ ఫ్రాంచైజీ అధికారికంగా ధ్రువీకరించింది. బ్లూ అండ్ గోల్ (జట్టు జెర్సీ కలర్) తరపున అంబటి రాయుడు కొత్త అధ్యయాన్ని లిఖించబోతున్నాడని పేర్కొంది. ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2023 ముగిసిన తర్వాత రాయుడు అన్ని ఫార్మాట్లకు రిటైర్మెంట్ ప్రకటించాడు. ప్రస్తుతం అతడు కరీబియన్ లీగ్లో సెయింట్స్ కిట్స్ అండ్ నెవిస్ పాట్రియోట్స్కు ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. వచ్చే ఏడాది జనవరి 13న ఇంటర్నేషనల్ లీగ్ టీ20 రెండో సీజన్ మొదల్వనుంది.8 మందితో ఒప్పందంరెండో సీజన్ కోసం ఎమిరేట్స్ ఫ్రాంచైజీ ఎనిమిది మంది స్టార్ ఆటగాళ్లతో ఒప్పందం కుదుర్చుకుంది. వాళ్లు ఎవరంటే..? కుశాల్ పెరీరా, అకీల్ హొసైన్, విజయకాంత్ వియస్కాంత్, కోరే అండర్సన్, వకార్ సలామ్ఖీల్, ఒడియన్ స్మిత్, నోస్తుష్ కెంజిగె. వీళ్లలో నలుగురు గతంలో ముంబై ఇండియన్స్కు ప్రాతినిధ్యం వహించారు. 2010-2017 మధ్య రాయుడు ముంబై ఇండియన్స్కు ప్రాతినిధ్యం వహించగా, కోరే అండర్సన్ 2014 నుంచి 2016 వరకు ఎంఐకి ఆడాడు. వకార్ సలామ్ఖీల్, ఒడియన్ స్మిత్ కూడా ఎస్ఏ 2023లో ఎంఐ కెప్టెన్ టీమ్కు ప్రాతినిధ్యం వహించారు. నోస్తుష్ కెంజిగె ఎంఎల్సీ 2023లో ఎంఐ న్యూయార్క్ జట్టుకు ఆడాడు.

12 మంది మాత్రమే ఎంఐ ఎమిరేట్స్ ఫ్రాంచైజీ 20 మంది ఆటగాళ్లలో 12 మందిని మాత్రమే రిటైన్ చేసుకుంది. రిటైన్ చేసుకున్న ఆటగాళ్లలో కీరన్ పొలార్డ్, డ్వేన్ బ్రావో, నికోలస్ పూరన్, ట్రెంట్ బౌల్ట్, ఫజల్లా క్ ఫరూకీ, అండ్రె ఫ్లెచర్, ముహమ్మద్ వాసిమ్, జహూర్ ఖాన్, జోర్డాన్ థాంప్సన్, విలియమ్ స్మీద్, మెక్కెన్నీ క్లార్క్, డేనియల్ మాస్సే ఉన్నారు.

వరల్డ్ కప్‌లో కోహ్లీకి కొత్త బాధ్యతలు..

ఈసారి బౌలర్‌గా అవతారం

పుష్కర కాలం తర్వాత స్వదేశంలో జరుగనున్న వన్డే ప్రపంచ కప్ కోసం భారత జట్టు భారీగా కసరత్తులు చేస్తోంది. మెగాటోర్నీకి ముందు ఆసియా కప్‌లో టీమ్ఇండియా తమ బలగాన్ని పరీక్షించనుంది. ఈ నెల చివర్లో జరగనున్న ఆసియా కప్ కోసం సెలెక్షన్ కమిటీ సోమవారం జట్టును ప్రకటించింది. అనంతరం కెప్టెన్ రోహిత్ శర్మ, చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రోహిత్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు.ప్రపంచ కప్లో విరాట్ కోహ్లీతో పాటు తాను కొన్ని ఓవర్లు బౌలింగ్ చేసే అవకాశాలు ఉన్నాయని హింట్ఇచ్చి వెల్లడించాడు. దీంతో ఒక్కసారిగా నవ్వులు పూశాయి. చీఫ్ సెలెక్టర్ అగార్కర్ కూడా అతడికి వంత పాడాడు. 'కోహ్లీ, రోహిత్లను బౌలింగ్ చేసేందుకు ఒప్పిస్తామ'ని అన్నాడు. గతంలో అడపాదడపా బౌలింగ్ చేసిన ఈ ఇద్దరూ కొంతకాలంగా బ్యాటింగ్పై దృష్టి పెట్టారు. ఈ నేపథ్యంలో బౌలింగ్ చేయగల బ్యాటర్లు రాత్రికి రాత్రే పుట్టుకురారని, వాళ్లను మెల్లిగా తీర్చిదిద్దుకోవాల్సి ఉంటుందని రోహిత్ అన్నాడు.

రష్మికతో మూవీ.. నేనూ ఎదురుచూస్తున్నా

విజయ్ దేవరకొండ

'గీత గోవిందం', 'డియర్ కామ్రేడ్' కోస్టార్ రష్మికను ఉద్దేశిస్తూ 'ఖుషి' ప్రమోషన్లో నటుడు విజయ్ దేవరకొండ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆమెతో కలిసి మరోసారి స్క్రీన్ షేర్ చేసుకునేందుకు ఆశగా ఎదురుచూస్తున్నానని అన్నారు. మంచి కథ ఉంటే తప్పకుండా కలిసి నటిస్తామని చెప్పారు. 'ఖుషి' ప్రమోషన్లో ఈ మేరకు ఆయన స్పందించారు. ప్రస్తుతం ఇవి సినీ ప్రియుల దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ''విజయ్ సర్ నటించిన 'ఖుషి'ని ఎస్.జె.సూర్య.. పవన్కల్యాణ్ సర్తో తెలుగులోనూ రీమేక్ చేశారు. తెలుగు, తమిళంలో అది బ్లాక్బస్టర్ విజయాన్ని అందుకుంది. నేను స్కూల్లో చదువుతున్న రోజుల్లో 'ఖుషి' విడుదలైంది. అందులోని కొన్ని పాటలంటే నాకెంతో ఇష్టం. కథాపరంగా ఆ సినిమాతో మా చిత్రానికి ఎలాంటి సంబంధం లేదు. మా చిత్రానికి 'ఖుషి' అనే టైటిల్ నప్పుతుందని భావించి.. ఆ పేరు పెట్టాం. 'ఖుషి' ఫ్యాన్స్ ఈ చిత్రాన్ని చూసి ఆనందిస్తారని ఆశిస్తున్నా. నాకు ఇష్టమైన హీరో సినిమా టైటిల్ని నేను కూడా షేర్ చేసుకున్నందుకు సంతోషిస్తున్నా'' అని చెప్పారు. అనంతరం సమంత గురించి మాట్లాడుతూ..''సమంత అద్భుతమైన నటి. మన దేశంలో ఉన్న గొప్ప నటీమణుల్లో ఆమె కూడా ఒకరు. నేను యాక్టర్ కాకముందు నుంచే ఆమెకు అభిమానిని. కాలేజీలో ఉన్నప్పుడు ఆమె నటించిన 'ఏం మాయ చేసావె' చూసి ఫ్యాన్ అయ్యా'' అని విజయ్ దేవరకొండ తెలిపారు.

ఈ క్షణాలు జీవితాంతం

గుర్తుంటాయి..

ఇండియా డే పరేడ్‌లో సమంత..

టాలీవుడ్ అగ్రకథా నాయిక సమంత అమెరికా వీధుల్లో సందడి చేసింది. న్యూయార్క్లో జరిగిన వరల్ లార్జెస్ట్ ఇండియా డే పరేడ్లో పాల్గొంది. ఏటా భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను న్యూయార్క్లో ఘనంగా నిర్వహిస్తుంటారు. ఇందులో భాగంగా ఈ ఏడాది కూడా వేడుకలను నిర్వహించారు. ఆదివారం మధ్యాహ్నం జరిగిన ఈ ఇండియా పరేడ్లో సామ్ పాల్గొని సందడి చేసింది. సమంతతో పాటు ఆధ్యాత్మిక గురువు శ్రీ రవిశంకర్, బాలీవుడ్ నటి జాక్వెలిన్ ఫెర్నాండేజ్ కూడా ఈ వేడుకల్లో పాల్గొన్నారు. స్థానికులతో సెల్ఫీలు, ఫొటోలు తీసుకుంటూ సందడి చేశారు. పరేడ్లో భాగంగా సమంత మాట్లాడుతూ.. 'ఈ రోజు ఇక్కడ ఉండటం నిజంగా గౌరవం. భారత సంస్కృతి, వారసత్వం ఎంత గొప్పదో మీరు నాకు అర్థమయ్యేలా చేశారు. ఈ రోజు నేను చూసిన క్షణాలు నా మదిలో జీవితాంతం గుర్తుంటాయి. ఈ అరుదైన గౌరవం నాకు దక్కేలా చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు. ముఖ్యంగా కెరీర్ లో నాకు మద్దతుగా నిలిచినందుకు ప్రత్యేక ధన్యవాదాలు. నా ప్రతి చిత్రాన్ని ఎంతో ఆదరిస్తున్నందుకు అమెరికా ప్రజలకు కృతజ్ఞతలు' అని సమంత తెలిపారు.

నవ్వు ఆపుకోలేకపోయా..

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ - అనుష్కా శెట్టి గురించి ఏదైనా వార్త వచ్చిందంటే చాలు క్రేజ్ అమాంతం పెరిగిపోతుంది. బిల్లా, మిర్చి, బాహుబలి.. సినిమాల్లో సిల్వర్ స్క్రీన్పై మెరిశారు. ఈ ఇద్దరు మంచి స్నేహితులని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. లాంగ్ గ్యాప్ తర్వాత తన కోస్టార్ అనుష్క నటిస్తున్న చిత్రం మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి ట్రైలర్ను మేకర్స్ లాంఛ్ చేసిన విషయం తెలిసిందే. సోలో లైఫ్ లీడ్ చేస్తున్న మధ్య సాగిన ఫన్నీ ట్రాక్తో వినోదాత్మకంగా సాగుతున్న ట్రైలర్ అందరినీ ఆకట్టుకుంటోంది. ఇక ఈ ట్రైలర్పై ప్రభాస్ తన స్పందన తెలియజేశాడు. సినిమా చూస్తున్నంతసేపు నవ్వు ఆపుకోలేకపోయా. స్వీటీ, నవీన్ అద్భుతంగా నటించారు. సెప్టెంబర్ 7న సినిమా విడుదలవుతున్న సందర్భంగా నవీన్ పొలిశెట్టి అండ్ టీం మెంబర్స్కు ఆల్ ది బెస్ట్ అని చెప్పాడు ప్రభాస్. సింగిల్స్గా ఉన్న నవీన్ పొలిశెట్టి, అనుష్క మధ్య ఎలాంటి ట్రాక్ నడవనుందనేది చాలా ఫన్నీగా చూపిస్తూ కట్ చేసిన ట్రైలర్ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతోంది. డిఫరెంట్ బ్యాక్గ్రౌండ్ నుంచి వచ్చి ఉండనున్నట్టు టీజర్, ట్రైలర్తో క్లారిటీ ఇచ్చేశాడు డైరెక్టర్ మహేశ్. సెప్టెంబర్ 7న ప్రపంచవ్యాప్తంగా తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ భాషల్లో గ్రాండ్గా విడుదల కానుంది. మేకర్స్ రివీల్ చేసిన ఫస్ట్ లుక్లో అనుష్క హ్యాపీ సింగిల్ పుస్తకాన్ని చేతిలో పట్టుకొని ఊహల్లో విహరిస్తున్నట్టు కనిపిస్తుండగా.. మరోవైపు నవీన్ పొలిశెట్టి గోడపై కూర్చొని హ్యాపీ మూడ్లో ఛిల్ అవుట్ అవుతూ కనిపిస్తున్నాడు.

మనం సినిమా
manamcinema

అవి నన్నెంతో బాధించాయి

అనన్యాపాండే

'డ్రీమ్గర్ల్ 2'తో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమయ్యారు బాలీవుడ్ భామ అనన్యాపాండే . ఆయుష్మాన్ ఖురానా - అనన్య జంటగా నటించిన ఈ సినిమా మరికొన్ని రోజుల్లో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలోనే అనన్య ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. ఆన్లైన్ ట్రోలింగ్పై మాట్లాడారు. ''నువ్వు ఇది చేయగలవు', 'దీన్ని మరొక విధంగా చేసి ఉంటే బాగుండేది' అని ఎవరైనా సద్విమర్శలు చేస్తే.. వాటిని నేను స్వాగతిస్తా. కొత్త విషయాలు నేర్చుకుని, జీవితంలో వృద్ధి చెందడానికి నేను ఎప్పుడూ ఆసక్తి కనబరుస్తుంటా. కానీ.. ఆన్లైన్ వేదికగా కొంతమంది తరచూ ట్రోలింగ్ చేస్తుంటారు. వాటిపై ఎక్కువ దృష్టి పెట్టను. ఆన్లైన్ నెగెటివిటీ వల్ల నేను మాత్రమే కాదు.. ఎంతో మంది బాధపడుతున్నారు. నటీనటులు కూడా మనుషులే.. వాళ్లకూ భావోద్వేగాలు ఉంటాయనే విషయాన్ని ట్రోల్స్ చేసేవారు మర్చిపోతున్నారు'' అని ఆమె అన్నారు. అయితే.. ట్రోల్స్ వల్ల బాధపడినప్పటికీ.. కన్నీళ్లు పెట్టుకుంటూ అక్కడే కూర్చొనని.. జీవితంలో ముందుకు వెళ్తుంటానని చెప్పారు. 2019లో విడుదలైన 'డ్రీమ్గర్ల్కు సీక్వెల్గా 'డ్రీమ్గర్ల్ 2' తెరకెక్కింది. రాజ్ శాండిల్యా దర్శకుడు. 25న ఇది విడుదల కానుంది.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises Plot No: 98/1, CIE Phase II, Gandhinagar, Quthabullapur Mandal, Medchal-Malkajgiri, Hyderabad-500 037.Telangana state and Published From H.No:6-3-864/4/B, SBN Arcade, 2nd Floor, Green lands, Opp: Green Park Hotel, Hyderabad - 500016 Telangana State, CHIEF EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2016/72952. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.